కామధేను సారీస్ ఫస్ట్‌ఫ్లోర్ కామధేను టెక్స్‌టైల్ కాంప్లెక్స్ బీసెంట్‌రోడ్, విజయవాడ-2
పెళ్ళిళ్ళ శుభవేడుకలకు పలురకాల ప్రఖ్యాత చీరల ప్రత్యేక షోరూమ్!
మగువలు మెచ్చే మనోహరమైన డిజైన్లు ఎన్నో మరెన్నో!
అందానికి హుందాదనిచ్చే ప్రముఖ మిల్లుల మాస్టర్‌పీసులు మరియు పట్టుంగులకు ప్రఖ్యాతి గాంచిన షోరూమ్
కామధేను టెక్స్‌టైల్ కాంప్లెక్స్ బీసెంట్‌రోడ్ విజయవాడ 2

ఆంధ్ర పత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From VIJAYAWADA & HYDERABAD — Regd. H/VJ No. 49

సంపుటం: 77 సంచిక: 48 ఉదయం * * * — విజయవాడ ఆదివారం 20-5-90 — పుటలు:8+ఆహ్లాదవేదిక 16 పుటలు: వెల :రు. 1-75పైసలు

ఒక్కపలుకుచాలు పరిమళాలూరుచిలుకు
త్రివేణి
TRIVENI
ప్రేమ పక్కపొడి
కోటాదిప్పలు
మక్కువతో కోరుకొనేది
శ్రీవారి సర్వోదయ మిల్లు ఫుడ్ ప్రాడక్ట్స్ లిమిటెడ్

ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌కు బాపట్ల ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఎన్నో కన్నీటి గాథలు వినిపించారు.

బాధితులకు 50వేల టన్నుల బియ్యం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

బాపట్ల, మే 19 : రాష్ట్రంలో తుఫాను పీడితులను దృష్టిలో పెట్టుకొని అదనంగా మరో 50 వేల టన్నుల బియ్యం పంపగలమని దెబ్బతిన్న ప్రాంతాల్లో పాడ్కో ద్వారా పక్కా యిళ్లు నిర్మాణానికి కృషిచేస్తామని భారత ప్రధాని శ్రీ వి.పి.సింగ్ అన్నారు.

రాష్ట్రంలో తుఫాను తీవ్రంగా వచ్చిందని తనవెంటో కలవరపరిచిందని టెలికమ్యూనికేషన్ వ్యవస్థ చిన్నాభిన్నమయినదని, వృక్ష సంపద పూర్తిగా కోల్పోయామని, గడిపేలు పూర్తిగా నేలమట్టమయ్యాయని శ్రీ సింగ్ అన్నారు.

నేటి మధ్యాహ్నం 12 గంటలకు బాపట్ల వచ్చిన ప్రధాని 10కి.మీ. దూరంలోని కర్లపాలెం వరకు కారులో ప్రయాణించి 1-30 ప్రాంతంలో మచిలీపట్నం బయలుదేరి వెళ్ళారు. అనేక ప్రాంతాలలో బాధితులను ప్రధాని పరామర్శించారు. మచిలీపట్నం బయలుదేరి వెళుతూ పత్రికల వారితో మాట్లాడుతూ ప్రధాని నహాయ నిధి నుండి యిప్పటికే 2 కోట్లు విడుదల చేసామని అవసరాన్ని బట్టి యింకా పరిశీలించగలమన్నారు. జాతి వివక్షతగానే పరిగణించి నిధులు విడుదల చేస్తామని అన్నారు.

నహాయ కార్యక్రమాలు ఎలా వున్నాయని అడిగ్గా, మౌక్కు దృష్టితో పరిశీలించవద్దని ముందు పని చేయాలని అన్నారు. శ్రీ వి.పి.సింగ్ కారులో ముందు సీట్లో కూర్చోగా వెనుక సీట్లో శ్రీ చెన్నారెడ్డి, ఎన్.టి. రామారావు కూర్చున్నారు.

కేంద్ర మంత్రి శ్రీ పి. ఉపేంద్ర, మంత్రులు నమరసింహారెడ్డి, రోశయ్య, జైపాల్‌రెడ్డి తదితరులు హైలికాప్టరులో వచ్చారు. బాపట్ల, పంగరాజుపేట, మంతెన, వెంకట్రాజుపాలెం, నల్లమోతువారిపాలెం, కర్లపాలెం వెళ్లారు.

దారిపొడుగునా వేలాదిమంది ప్రజలు స్వాగతం పలికారు.

కొన్నిప్రాంతాల్లోకి శ్రీ వి. పి. సింగ్, శ్రీ ఎన్.టి.ఆర్, శ్రీ ఉపేంద్ర నడుచుకుంటూ గుడిసెలవద్దకు వెళ్లి బాధితులను పరామర్శించారు.

మరికొన్నిచోట్ల చెన్నారెడ్డి, వి.పి. సింగ్, బాధితులను పరామర్శించారు. జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ రాయపాటి శ్రీనివాస్, డి.సి.సి. అధ్యక్షులు చేబ్రోలు హనుమయ్య, డిప్యూటీ స్పీకర్ ఆలపాటి ధర్మారావు, పిడివిస్ రాజకుమారి, గుంటూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ లింగంశెట్టి ఈశ్వరరావు, ఎం.పి.లు శ్రీ యలమంచిలి, సింగం బసవపున్నయ్య, ప్రగడ కోటయ్య, బాపట్ల మున్సిపల్ చైర్మన్ శ్రీ సత్యనారాయణ, బాపట్ల ఎం.ఎల్.ఎ. శ్రీ గోవర్ధనరెడ్డి, తెలుగుదేశం నాయకులు, ఎం.ఎస్.ఎస్. శ్రీ కోటేశ్వరరావు తదితరులు స్వాగతం పలికారు.

తుఫాన్ నుజాతీయవిపత్తుగాభావించాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 19: ప్రకృతి వైపరీత్యం వల్ల వికలీత నష్టం సంభవించినప్పుడు పరిస్థితులకు తగిన వనరులు సమకూర్చవచ్చని తొమ్మిదవ ఆర్థిక సంఘం చేసిన సూచనలకు అనుగుణంగా ఇటీవల సంభవించిన తుఫానును జాతీయ విపత్తుగా పరిగణించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇవాళ ఇక్కడ ప్రధానమంత్రికి ఒక నివేదిక సమర్పించింది.

గంటకు 240 కిలోమీటర్ల వేగంతో సెమగాలులు 7కోస్తా జిల్లాకు అపారనష్టం కలిగించాయని, అందువల్ల కేంద్రం ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోడానికి ఇచ్చే రు. 86కోట్లు ఎందుకూ చాలదని రాష్ట్ర ప్రభుత్వం ఆ నివేదికలో పేర్కొంది.

9వ ఆర్థిక సంఘం సూచనల మేరకు ఈ తుఫానును జాతీయ విపత్తుగా పరిగణించి అవసరమైన మేరకు ఆర్థిక సహాయం అందజేయాలని కోరింది.

కేంద్ర ప్రభుత్వశాఖలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వవలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని కూడా సూచించింది. 7జిల్లాల్లో 5.6లక్షల టన్నుల ధాన్యం దెబ్బతిందని, ఈ ధాన్యాన్ని నిబంధనలు సడలించి ఆహార వాణిజ్య సంస్థ కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. రంగుమారిన ధాన్యం, మొలక విషయంలో కూడా సడలింపు ఇవ్వాలని కోరింది.

జాతీయ విత్తనాల సంస్థ రాష్ట్రానికి అవసరమైన విత్తనాలను సబ్సిడీ దరకు సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

200కోస్తా గ్రామాల్లో 50వేల ఎకరాల్లో ఇసుకమేటలు, చవుడు మేటలు వేసాయని, దానిని తొలగించడానికి విశాఖపట్నం నుండి విజయవాడకు రైలు వాగన్లు ద్వారా సరఫరా చేయాలని సూచించింది. పాస్టేట్ ఎరువులు అదనంగా కేటాయించాలని సూచించింది.

అలాగే పండ్ల అంట్లు, కూరగాయ విత్తనాలు కూడా కేంద్ర ప్రభుత్వం సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది.

తుఫాను దెబ్బతిన్న ఏడు జిల్లాల్లో ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు సరఫరా చేయడానికి కనీసం పదివేల టన్నుల పామోలిన్ నూనె కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది

ఎల్.పి.జి. గ్యాస్ లభించేటట్లు చూడాలని సూచించింది. ఖరీఫ్ కాలంలో స్వల్ప బుణాలు ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వానికి తక్షణం రు. 30కోట్లు సమకూర్చాలని కోరింది.

తుఫాను దెబ్బతిన్న ప్రాంతాల్లో రైతులు చెల్లించవలసిన స్వల్పకాలిక, దీర్ఘకాలిక బుణాలు పునర్ వర్గీకరించాలని, అంతేకాక ఆర్థిక కార్యకలాపాలు కొనసాగించడానికి నాబార్డ్ సమగ్ర పథకాన్ని వెంటనే రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. బుణాల పునర్‌వర్గీకరణ చేయవలసిందిగా 'నాబార్డ్' వాణిజ్య బ్యాంకర్లకు ఆదేశాలు ఇవ్వాలని సూచించింది.

జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు బాధితులైన రైతాంగాన్ని ఆదుకోవడానికి రాష్ట్ర సహకార బ్యాంక్‌కు నాబార్డ్ వెంటనే కనీసం రు. 200కోట్లు సమకూర్చాలని కోరింది.

బాగా దెబ్బతిన్న ప్రాంతాల్లో రు. 200కోట్లు తిరిగి ఇచ్చేట్లలో చెల్లించేటట్టు నాబార్డ్ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

అగ్ని ప్రమాదాల్లో ఇళ్లు కోల్పోయి నవారికి వర్తిస్తున్న భీమాపథకం, తుఫాను బాధితులు ఇళ్లకు కూడా వర్తింపచేయాలని దెబ్బతిన్న ధాన్యానికి కూడా వంట లభీమా పథకం ద్వారా పరిహారం చెల్లించడానికి నిబంధనలను అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది.

గృహ నిర్మాణాన్ని 'పాడ్కో' సంస్థకు అప్పగించాలని, అంటువ్యాధుల నిరోధానికి 10 లక్షల మోతాదుల కలరా మందు పంపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆ నివేదికలో పేర్కొంది.

సి.పి.ఐ.కార్యకర్త హత్య

నెల్లూరు, మే 19 (నవ వార్త): నెల్లూరు మండల పరిధిలోని కొత్తపల్లంటి గ్రామంలో కొండా వెంకయ్య అనే సి.పి.ఐ. పార్టీకి చెందిన వ్యక్తిని సి.పి.ఎమ్.కి చెందిన ఎనిమిది మంది శుక్రవారం రాత్రి హత్య చేశారు.

గ్రామంలో ఉభయకమ్యూనిస్టు పార్టీల మధ్య ఉన్న విభేదాలు ఈ హత్యకు దారి తీసి ఉంటాయని పోలీసు వర్గాలు తెలిపాయి.

గ్రామంలోని హరిజనవాడలో గత పదిరోజుల క్రితం సి.పి.ఎమ్. పార్టీకి చెందిన పూరిళ్లను సి.పి.ఐ. వారు దగ్ధం చేశారు.

ఆవారు రేగిన కీలలు ప్రతీకార జ్వాలలుగా మారి ఈ హత్యకు దారి తీసి వుండవచ్చని పోలీసువర్గాలు చెప్పడాన్ని బట్టి తెలుస్తోంది.

విందితుల కోసం గాలిస్తున్నట్లు డి.ఎస్.పి. శ్రీ ఆదెన్న తెలిపారు.

జనతాదళ్ నేతబొమ్మయ్

న్యూఢిల్లీ, మే 19: కర్నాటక మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎస్.ఆర్. బొమ్మయ్ జనతాదళ్ తాత్కాలిక అధ్యక్షునిగా శనివారంనాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శ్రీ బొమ్మయ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ఆర్థికమంత్రి శ్రీ మధు దండావతే ప్రకటించారు.

శ్రీ బొమ్మయ్ పోటీ లేకుండా ఎన్నికయ్యారని, పోటీ అభ్యర్థులు శ్రీ ఎన్. జైపాల్‌రెడ్డి, శ్రీ హుకుందేవ్ నారాయణ్ యాదవ్ పోటీ నుండి విరమించుకున్నారని శ్రీదండావతే ప్రకటించారు. దళ్ తాత్కాలిక అధ్యక్షుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినందున ఎన్నిక నిర్వహణ కార్యక్రమం చేపట్టవద్దని జనతాదళ్ రాష్ట్ర శాఖలను ఆయన ఆదేశించారు.

జనతాదళ్ అధ్యక్ష పదవికి పోటీనుండి శ్రీ హుకుం దేవ్ నారాయణ్ యాదవ్ కూడా

విరమించుకొనడంతో 'దళ్' తాత్కాలిక అధ్యక్షునిగా కర్నాటక మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. ఆర్. బొమ్మయ్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి అవరోధం తొలగినట్లయింది.

శ్రీ యాదవ్ పోటీనుండి విన్మ్‌ర్

మిస్తున్నట్లు సీనియర్ జనతాదళ్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ చంద్రశేఖర్ ప్రకటనను గురించి శ్రీ యాదవ్‌ను ప్రశ్నించగా ఆయన కూడా ధృవీకరించారు. తాను పోటీనుండి విరమించుకున్నట్లు ఆయన ప్రకటించారు.

అధ్యక్ష పదవికి మొదట నలుగురు పోటీచేశారు. వారిలో ఒకరైన ప్రధాని శ్రీ వి. పి. సింగ్ సోదరుడు శ్రీ సంత్‌బక్ష్‌సింగ్ అదిలోనే పోటీ నుండి తప్పుకున్నారు. శుక్రవారం రాత్రి శ్రీ జైపాల్‌రెడ్డి పోటీనుండి విరమించారు.

జనతాదళ్ నాయకులు వికాభి ప్రాయ సాధనకోసం ప్రదర్శించిన సమయస్ఫూర్తి పార్టీయనుని శ్రీచంద్రశే

(మిగతా 2వ పేజీలో)

రైతులకు రుణాలమాఫీ: ప్రధాని హామీ

ఏలూరు, మే 19: రైతుల రుణాలను వాయిదా వేస్తామని, తుఫాను బాధితుల కోసం 50,000 టన్నుల బియ్యం, 500టన్నుల వంట నూనెను తక్షణమే విడుదల చేస్తున్నామని ప్రధాని శ్రీ వి.పి. సింగ్ ప్రకటించారు.

శనివారం పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురంలో ప్రధాని మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు. తుఫాను బాధితుల కష్టాలను తాను స్వయంగా చూశానని ఆయన తెలిపారు. అంతకు ముందిచ్చిన నిధులే కాక ఇంకా అదనంగా ఆర్థికసహాయం అందిస్తామని చెప్పారు శ్రీ సింగ్ నర్సాపురం 5గంటల ప్రాంతంలో వచ్చి 5నిమిషాలు మాత్రమే ప్రసంగించి వెళ్ళిపోయారు. రెండుగంటలసేపు నుండి ఆయన కోసం నిరీక్షించిన ప్రజలు నిరాశతో వెను తిరిగి వెళ్ళిపోయారు.

ప్రధాని జిల్లాలో సర్వనాశనమయిన వంటల వివరాలను తెలిపే ఫొటోలను చూశారు. ఆయన వెంట కేంద్ర సమాచార, ప్రసారాల మంత్రి శ్రీ పి. ఉపేంద్ర, ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, నేషనల్ ఫ్రంట్ చైర్మన్ శ్రీ ఎన్.టి. రామారావు, తదితరులు ఉన్నారు. అనంతరం ప్రధాని బృందం విశాఖపట్నం వెళ్ళిపోయింది.

రైతుల బుణాలను వాయిదా వేస్తామని ప్రధాని హామీ ఇచ్చారు.

మామిడి వంట వేయడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని చేస్తామని ఆయన తెలిపారు.

తడిసి రంగుమారిన ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేయడానికి నిబంధనలను సడలించవలసిందిగా ఎఫ్.సి.ఐ ని ఆదేశించినట్లు ప్రధాని తెలిపారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో తుఫానుకు జరిగిన నష్టాన్ని గురించి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి శ్రీ మాగంటి రవీంద్రనాథ్‌చౌదరి ప్రధాని శ్రీ వి.పి. సింగ్‌కు వివరించారు. జిల్లాలో తుఫాను బాధితులను ఆదుకోవాలని తడిసి పాడయిపోయిన ధాన్యాన్ని విరివిగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఓ.ఎన్.జి.సి. 10లక్షల విరాళం

ఏలూరు, మే 19 (నవ వార్త): ఓ.ఎన్.జి.సి. సంస్థ ముఖ్యమంత్రి తుఫాను బాధితుల సహాయనిధికి రు. 10లక్షల విరాళం ఇచ్చినట్లు ఓ.ఎన్.జి.సి. జనరల్ మేనేజర్ శ్రీ బి. ఎమ్.ఎస్ రావు తెలిపారు.

అంతే కాక ఓ.ఎన్.జి.సి. సిబ్బంది తమ ఒకరోజు వేతనంగా రు 70వేల విరాళం ఇచ్చారు.

జిల్లా వ్యవసాయాధికార్ల సంఘం ఒకరోజు వేతనంగా రు. 30వేలు విరాళం ఇచ్చినట్లు సంఘ అధ్యక్షుడు శ్రీ అప్పారావు తెలిపారు.



మిట్ట మధ్యాహ్నం

విజయవాడ, ఏప్రిల్ 19:

	సెం.గ్రే.	ఫా.హీ.
విజయవాడ		99.5

నేరం-నష్టం

ఆదివారం

శ్రీ ప్రమోదనామ సం. వైశాఖమాసం బహుళ దశమి: ప. 10-12, పూ.బా: ఉ. 7-02; ఉ.భా: తె. 5-23, వర్జ్యం : ప. 3-58 మొ. 5-27 వరకు.

ఓక్కవక్షణం...

భయంగుప్పిట్లో మదీనాప్రజలు

మేహం, మే 19 : అమీర్ సింగ్ స్వగ్రామమైన మేహం నియోజకవర్గంలోని మదీనా గ్రామంలో ప్రజలు ఇంకా భయంతో వణికి పోతున్నారు. ఈ నియోజక వర్గంలో జరిగే ఉప ఎన్నికలో శ్రీ అమర్‌సింగ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేశారు. బుల్లెట్ గాయాలు తగిలిన సింగ్ మృతదేహం ఆ ప్రక్క గ్రామంలో గురువారంనాడు కనుగొన్న విషయం పాఠకులకు విదితమే.

లోతక్-హిస్సార్ రోడ్డులో దగ్గమైన రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్సు వాహనాల రాకపోకలను ఇంకా స్థభింపచేస్తూనే ఉంది. భయంతో కూడిన మొహంతో గ్రామస్తులు చిన్న చిన్న బృందాలుగా తిరుగుతున్నారు.

పత్రికా విలేకరులు ఆ గ్రామంలోకి వెళ్లగానే గ్రామస్తులు ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మరో ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ ఆనంద్ సింగ్ దాంగి ఇంటివైపు తీసుకెళ్లారు. శ్రీ దాంగి హర్యానా ముఖ్యమంత్రి శ్రీ ఓంప్రకాష్ చౌతాలా రెండవ సారి కూడా విజయమైన సహాల్‌గా పరిణమించారు. శుక్రవారం నాడు జరిగిన పోలీసు కాల్పులకు ఈ గ్రామం ఒక విదర్భనంగా మిగిలిపోయింది. ఈ కాల్పులలో ముగ్గురు మరణించి మరో ఆరుగురు గాయపడిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ పోలీసు కాల్పులకు కోపోద్రిక్తులైన గ్రామస్తులు ప్రతీకారంగా ఒక బస్సును తగులబెట్టి రోడ్డుకు అడ్డంగా పెట్టారు.

పెద్ద సంఖ్యలో గ్రామస్తులు శ్రీ దాంగి నివాసం ఎదుట ఆ ప్రక్క ఇళ్ల ముందర నిలబడి బుల్లెట్‌లు తగిలిన మచ్చలను చూపిస్తు ఉండిపోయారు.

శ్రీ దాంగిని అరెస్టు చేయడానికి పోలీసులు బలగం అక్కడికి వెళ్లింది. ఆ సమయంలో ఇంట్లో ఉన్న దాంగి తప్పించుకు పారిపోయారు. శ్రీ అమీర్‌సింగ్ హత్య కేసులో దాంగిని కూడా ఒక నిందితుడిగా పేర్కొన్నారు. ఒకప్పుడు శ్రీ సింగ్‌కు దాంగి ఆత్మీయుడని చెప్తున్నారు.

శ్రీ దాంగి ఆచూకీ తనకు తెలియదని, ఆయన పోలీసు కస్టడీలో ఉండి ఉండవచ్చని ఆయన మద్దతుదారులు అన్నారు.

శోకంతో మునిగిపోయిన అమీర్‌సింగ్ కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలపడానికి వెళ్లిన హర్యానా మాజీ ఆర్థికమంత్రి శ్రీ మూల్‌చంద్‌కైన్ విలేకరు

(మిగతా 8వ పేజీలో)

తుఫానుమృతులు 743

హైదరాబాద్, మే 19: తుఫాను దెబ్బతిన్న కోస్తా జిల్లాల్లో మృతుల సంఖ్య 743కి పెరిగింది.

అత్యధిక మృతుల సంఖ్య గుంటూరులో 248 మంది, కృష్ణాలో 158, విశాఖపట్నంలో 121, తూర్పుగోదావరిలో 92, ప్రకాశంలో 47, పశ్చిమ గోదావరిలో 36, అమ్మంలో 17, విజయనగరంలో 10, నెల్లూరు, శ్రీకాకుళంలో చెరి నలుగురు, నల్గొండ, చిత్తూరులలో చెరి ఇద్దరు, మహబూబ్ నగర్, వరంగల్‌లలో ఒక్కొక్కరు మరణించారు.

ఫ్యూడల్ భావంతో మండలాలురద్దు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 19: రాష్ట్రంలో మండలాల వ్యవస్థను రద్దు చేసి పటేలు పట్వారీలతో కూడిన గ్రామాధికారుల వ్యవస్థను ప్రభుత్వం పునరుద్ధరించడం ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఫ్యూడల్ మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుందని తెలుగుదేశంపార్టీ విధానపరిషత్తు సభ్యుడు శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు, పార్టీ కార్యదర్శి శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు, తెలుగుదేశం శాసనసభ్యులు శ్రీ ఎన్ వేణుగోపాలాచారి, శ్రీ గోపాలకృష్ణారెడ్డి ప్రభృతులు అన్నారు.

శనివారంనాడు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తుఫాను ప్రాంతాలలో బాధితులకు సహాయ కార్యక్రమాలను అమలు జరపడంలో ఘోరంగా విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి, ప్రజల దృష్టిని మళ్లించడానికి మండలాల వ్యవస్థను రద్దు చేసి తాలూకాల వ్యవస్థను ప్రవేశపెట్టిందని విమర్శించారు.

మండలాల రద్దు ప్రతిపాదన పట్ల ఇటీవల కాలంలో ప్రజలలో ఆందోళన ఆవేదనలు వ్యక్తం అయ్యాయని, ఇప్పుడు రద్దు చేస్తామని ప్రభుత్వ ప్రకటనకు ప్రజలు స్పందించి ప్రతిఘటిస్తారని వారు అన్నారు.

మండలాల రద్దువల్ల ప్రజలు ఆలోచించి తగినవిధంగా ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని వారు అన్నారు.

అధికార వికేంద్రీకరణ ద్వారా పాలనా వ్యవస్థను ప్రజలకు చేరువగా చేయాలని తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన మండలాల వ్యవస్థ రద్దును తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని వారు చెప్పారు

అశోక్ మెహ్రా కమిటీ సిఫార్సులను, మేధావులను సంప్రదించి ఆలోచించి మండలాల వ్యవస్థను ప్రవేశపెట్టామని, పోలీసు స్టేషన్, జూనియర్ కళాశాలలు, రెవెన్యూ కార్యాలయం అన్నిటినీ ఒకేచోట ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యాలను అందించడానికి ఈ మండల వ్యవస్థను ప్రవేశపెట్టి అమలు జరుపుతుంటే ప్రభుత్వం మంత్రివర్గ వేటుగా రద్దు చేయటం శోచనీయమని వారు అన్నారు. ఎన్నికైన ప్రజా ప్రతినిధులతో కూడిన పంచాయితీ మండలాలను కూడా దొంగతీరుగా రద్దు చేసి పంచాయితీ సమితులను ప్రవేశపెట్టాలని ముఖ్యమంత్రి నిర్ణయించుకున్నారని వారు అన్నారు.

మండలాలను ఏర్పాటు చేయటం వల్ల పట్టణాలలో రద్దీని తగ్గించడం, మండల కేంద్రంలో భూముల విలువ పెరగడం, ఉపాధికి అవకాశాలు వ్యాపారకార్యక్రమాలు విస్తృతంగా పెరగడానికి దోహదం చేయటం జరిగిందని వారు అన్నారు.

ఈనెల 27నుండి సమీక్షా సమావేశాలు

రాష్ట్రంలో తుఫాను సహాయక కార్యక్రమాలలో ప్రభుత్వ వైఫల్యాలు, శాంతిభద్రతలు, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను సమీక్షించడానికి ఈనెల 27 నుంచి 29 వరకు మూడు రోజుల పాటు గండిపేటలో పార్టీ విస్తృత స్థాయి సమావేశాలు జరుగుతాయని శ్రీ చంద్రబాబునాయుడు తెలిపారు.

"టిప్పు" సీరియల్ ప్రసారానికి నిరసన

బెంగుళూరు, మే 19 : హిందూ జాగరణ వేదికకు చెందిన సుమారు వంద మంది సభ్యులు "టిప్పు సుల్తాన్" సీరియల్‌ను దూరదర్శన్‌లో ప్రసారం చేయడానికి నిరసనగా దూరదర్శన్ కేంద్రం ఎదుట నేడు ప్రదర్శన నిర్వహించారు.

బాపట్లలో పాలిక్వార్టర్ దిగిన ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌కు చిత్రపటం బహూకరిస్తున్న ప్రజలు.

జాతిజనులంతాచేయూతఇవ్వాలి

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సహాయనిధికి విరాళాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 19 : తుఫాన్ బాధితుల సహాయార్థం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సహాయనిధికి విరాళాలు ఇవ్వవలసిందిగా రాష్ట్రంలోని న్యాయ శాఖ ఉద్యోగులను కోరుతూ హైకోర్టు రిజిస్ట్రార్ నేడొక ప్రకటన విడుదల చేసారు. విరాళాలను చెక్, డ్రాఫ్ట్ రూపంలో చెల్లించాలని ఆ ప్రకటనలో కోరారు.

11వేల కమ్యూనిటీ టి.వి. సెట్లు

న్యూఢిల్లీ, మే 19 : వివిధ కేంద్ర పథకాల కింద దేశవ్యాపితంగా 11,301 కమ్యూనిటీ టెలివిజన్ సెట్లను నెలకొల్పారు.

ఏడవ పంచవర్ష ప్రణాళికలో ఆమోదించిన కొన్ని ప్రత్యేక పథకాల కింద ఈశాన్య ప్రాంతాలకు 5 వేల టి.విలు, సిక్కింకి 100 టి.వి.లను కేటాయించారని సమాచార ప్రసార శాఖ మంత్రి శ్రీ పి. ఉపేంద్ర శుక్రవారం లోక్‌సభలో శ్రీ ప్రకాష్ బ్రహ్మభట్‌కు తెలియజేశారు.

కాంగ్రెస్ ఓటమి

ఇంఫాల్ మే 19 : లీన్ మేబండ్ నియోజకవర్గంకు గురువారం జరిగిన ఉప ఎన్నికలలో శ్రీ కుమార్జిత్ సింగ్ (ఎం.పి.పి.) తన సమీప అభ్యర్థి, కాంగ్రెస్ (ఐ)కి చెందిన శ్రీ రాధాబినోద్‌కోయిజాంను ఓడించి, ఎన్నికయినట్లు ప్రకటించారు.

ప్రకటన

4-6 నెలలోకాపునవను మరుగుజ్జురకం ముంగడి పిత్తనం అధికముగా సంప్రదించండి The Agro-Hortic Farm, 93A Kadanhanmugapuram North Tuticorin-628002

ఏజెంట్లు కావలెను

1991 క్యాలెండర్లు, కీ చెయిన్లు, వాచ్‌లు, డైరీలు, గ్లాస్ బాక్సులు, స్టిక్కర్లకు ఏజెంట్లు కావలెను. ఆకర్షణీయమైన కమీషన్, లోపాను బహుమతులు. SAKTHI TRADING CORPORATION., Post Box No-95; SIVAKASI (6-1)

కరసాపుండెంట్స్ కోర్సు

బి.యిడి

వివరములు ఉచితపత్రం కోసం వెంటనే వ్రాయండి

ఆదిత్య అకాడమి

శ్రీనగర్, కాకినాడ-3

ఫోన్స్: 76663, 76662

హైదరాబాద్‌లో ప్రధానికి స్వాగతం

హైదరాబాద్, మే 19 : ఆంధ్ర ప్రదేశ్‌లో తుఫాన్ దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించడానికి ఒకరోజు పర్యటన నిమిత్తం ప్రధాని శ్రీ వి. పి. సింగ్ ఇక్కడికి వచ్చినప్పుడు విమానాశ్రయంలో గవర్నర్ శ్రీ కృష్ణకాంత్, ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నారెడ్డి ఆయనకు స్వాగతం పలికారు.

విమానాశ్రయంలో కొద్దిసేపు ఆగిన తరువాత ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి, కేంద్ర సమాచార ప్రసార శాఖల మంత్రి శ్రీ పి. ఉపేంద్ర వెంటరాగా తుఫాను దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించడానికి శ్రీ సింగ్ బయలుదేరి వెళ్లారు.

ప్రధాని వెంట రావలసిన ఉపప్రధాని శ్రీ దేవీలాల్ తమ పర్యటనను రద్దుచేసుకున్నారు. మరోసారి శ్రీ దేవీలాల్ కోస్తా జిల్లాల పర్యటనకు వస్తారని అధికార వర్గాలు తెలిపాయి.

హైదరాబాద్, మే 19 : ఆంధ్ర ప్రదేశ్‌లో సంభవించిన తుఫాను విలయానికి సానుభూతిగా జాతీయ స్పందన రావాలని ప్రధాని శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ విజ్ఞప్తి చేశారు.

తుఫాను బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ప్రధానమంత్రి సహాయనిధి నుండి మరో రెండుకోట్ల రూపాయలను శ్రీ సింగ్ మంజూరు చేశారు.

'నాతోపాటే రెండుకోట్ల రూపాయల చెక్కు తీసుకువచ్చాను' అని శ్రీ సింగ్ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డితో అన్నారు.

ఢిల్లీ నుండి రాగానే విమానాశ్రయంలో శ్రీ సింగ్ పత్రికలవారితో మాట్లాడారు.

ఇటీవల సంభవించిన తుఫానును జాతీయ విపత్తుగా ప్రకటిస్తారా? అని విలేకరులు ప్రశ్నించగా, ఇది జాతీయ విపత్తేనని, అయితే అలా ప్రకటించవలసిన అవసరంలేదని, తుఫాను విపత్తుపట్ల జాతీయ స్పందన అవసరమని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

తుఫానుకు గురైన ప్రాంతాలలో దెబ్బతిన్న ఇళ్లు పునర్నిర్మాణానికి హడ్కో ఉదారంగా ఆర్థికసహాయం అందించాలని శ్రీ సింగ్ అన్నారు.

ఈ క్లిష్టపరిస్థితిని అధిగమించేందుకు సెంట్రల్ పూల్ నుండి రాష్ట్రానికి 50 వేల టన్నుల బియ్యాన్ని అందజేసిందని ప్రధాని తెలిపారు.

సహాయ కార్యక్రమాల పర్యవేక్షణ కేంద్రప్రభుత్వం ఎవరినైనా పంపిస్తుందా అని ప్రశ్నించగా, అది రాష్ట్రప్రభుత్వ కర్తవ్యమనీ, అవసరమైన చర్యలను రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్నదని శ్రీ సింగ్ తెలిపారు.

ప్రధానమంత్రిగా తాను కేంద్ర-రాష్ట్ర సంబంధాలను గౌరవిస్తానని ఆయన అన్నారు.

భారత్-పాక్ సరిహద్దులలో పాకిస్తాన్ సైన్యం కార్యకలాపాలను గురించి ప్రశ్నించగా, 'దానిపై ఆందోళన పడకండి' అని ఆయన అన్నారు.

ప్రకృతి వైపరీత్యాల నిధి నుండి ఇంకా ఇవ్వవలసిన రు. 32 కోట్లు గురించి ప్రశ్నించగా, యిచ్చిన నిధులు ఖర్చుకాగానే మిగిలిన మొత్తం విడుదల చేస్తామని ప్రధాన మంత్రి బదులు చెప్పారు.

విమర్శల అదుపు

తుఫాను నిధుల దుర్వినియోగం గురించి, మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ పర్యటన గురించి నేషనల్ ఫ్రంట్ అధ్యక్షులు శ్రీ ఎన్.టి.రామారావు చేసిన విమర్శల గురించి ప్రధాన మంత్రికి దృష్టికి తేగా, విమర్శలను తాను అదుపు చేస్తామని అన్నారు.

'విపత్తును ఎదుర్కొనడంలో మన మంతా ఒక్కటే' శ్రీ సింగ్ అన్నారు.

కేంద్ర-రాష్ట్ర సంబంధాల గురించి ప్రధాని ప్రస్తావించి, మనది ఫెడరల్ వ్యవస్థ అని, రాష్ట్ర ప్రభుత్వాలను తాము గౌరవిస్తామని అన్నారు.

వినతి పత్రాలు

రాష్ట్రంలో తుఫాను బాధితులు గృహ నిర్మాణం చేపట్టడానికి సీమెంటు ధర గత మార్చి 31న వున్న ధరకు తగ్గించాలని కోరుతూ అఖిలభారత యువజన కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. సుధాకరరెడ్డి ప్రధాన మంత్రికి వినతి పత్రం సమర్పించారు.

రాష్ట్ర యూత్ జనతాదళ్ ప్రధాన కార్యదర్శి శ్రీ మాధవరెడ్డి కేంద్రంలో జాతీయ విపత్తు విభాగాన్ని ఏర్పాటు చేయాలని, తుఫాను సహాయ కార్యక్రమాలకు కేంద్ర మంత్రి ఒకర్ని ఇన్‌ఛార్జిగా నియమించాలని ప్రధానికి వినతిపత్రం సమర్పించారు.

తుని-విశాఖలమధ్య బస్సుల ఏర్పాటు

మద్రాసు, మే 19: మద్రాసు, కలకత్తాల మధ్య ప్రయాణించే హౌరా మెయిల్ ప్రయాణికులను సామర్లకోట నుండి విశాఖపట్నానికి బస్సు ద్వారా పంపించే బదులు తుని నుండి పంపించాలని నిర్ణయించారు.

ఇటీవల తుఫానువల్ల రైలుమార్గం దెబ్బతినటం వల్ల ఈ ఏర్పాటు చేశారు. రైల్వేవారు మరోసారి ప్రకటన చేసేవరకు ఈ పద్ధతే కొనసాగుతుంది.

మద్రాసు నుండి బయలుదేరే రైలు ఉదయం 11.30గంటలకు తుని చేరుకుంటుంది. ప్రయాణీకులను అక్కడ బస్సులలో ఎక్కించుకొని విశాఖపట్నం చేరుస్తారు. ఆ తర్వాత పోరు రైలులో ప్రయాణం చెయుచచ్చు.

అదే విధంగా కలకత్తా నుండి బయలుదేరే రైలు విశాఖపట్నానికి మధ్యాహ్నం 1.30 గంటలకు చేరుకుంటుంది. అక్కడ ప్రయాణీకులను బస్సుల్లో ఎక్కించుకొని మూడు గంటల్లో తుని చేరుస్తారు. అక్కడ నుండి వారు రైల్లో మద్రాసుకు ప్రయాణం చేస్తారు.

కాశ్మీర్‌లో బి.ఎస్.ఎఫ్. జవానుసహాఇద్దరిమృతి

జమ్ము, మే 19 : కాశ్మీర్‌లో శుక్రవారం రాత్రి ఒక బి.ఎస్.ఎఫ్. జవాను సహా ఇద్దరు వ్యక్తులు మరణించారు.

దక్షిణ కాశ్మీర్‌లోని అనంతనాగ్‌లో గస్తీ తిరుగుతున్న రెండు సి.ఆర్.పి.ఎఫ్., బి.ఎస్.ఎఫ్. బృందాలు ఒకరినొకరు తీవ్రవాదులుగా పొరబడి పరస్పరం కాల్పులు జరుపుకోవడంతో ఒక బి.ఎస్.ఎఫ్. జవాను మరణించాడు. ఈ ఎదురు కాల్పులలో ఒక సి.ఆర్.పి.ఎఫ్. జవాను గాయపడ్డారు.

అనంతనాగ్ వద్ద ఒక మెటడోర్ వ్యానును ఆపమని సంజ్ఞ చేసినప్పటికీ ఖాతరు చేయకపోవడంతో బి.ఎస్.ఎఫ్. జవాన్లు కాల్పులు జరపగా ఒక వ్యక్తి మరణించాడు. నలుగురు గాయపడ్డారు. మృతి చెందిన వ్యక్తిని అస్సాద్ ఉల్లాగా గుర్తించారు.

గత కొన్ని నెలలుగా లోయలో అనేకపోట్ల అరస్టయ్యి పౌర భద్రత చట్టం కింద నిర్బంధించబడిన 25 మంది విద్రోహులను శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని నైనీ జైలుకు తరలించారు.

రాష్ట్రం వెలువల జైళ్లకు తరలించిన తొమ్మిదవ విద్రోహుల జట్టు ఇదే. వారిని ప్రత్యేక సరిహద్దు భద్రతాదళ విమానం ద్వారా తరలించారు. 52 మంది విద్రోహులను ఈ నెల 13న గట్టి సాయుధ బందోబస్తు మధ్య శ్రీనగర్ నుండి జమ్ముకు తీసుకొనివచ్చారు. వారిలో 21 మందిని ఈ నెల 15న బి.ఎస్.ఎఫ్. ప్రత్యేక విమానం ద్వారా రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌కు తరలించారు.

యుద్ధభీతిని కలిగిస్తున్న ఫ్రంట్ ప్రభుత్వం: రాజీవ్

న్యూఢిల్లీ, మే 19:బంగ్లాదేశ్ అధ్యక్షుడు ఎర్షాద్‌కు దారితీసిన తూర్పు పాకిస్తాన్‌లో పాక్ జనరల్ టిక్కాఖాన్ చేసిన తప్పునే నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం చేస్తోందని కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ శనివారం ఆరోపించారు.

కాశ్మీర్‌పై గందరగోళం సృష్టించడానికి కేంద్రంలోని మైనారిటీ ప్రభుత్వం పాకిస్తాన్‌కు అవకాశం ఇచ్చిందని శ్రీ గాంధీ మతతత్వంపై జరిగిన పార్టీ సదస్సులో ప్రసంగిస్తూ అన్నారు.

తన బలహీనతలను కప్పిపుచ్చుకోడానికి ఫ్రంట్ ప్రభుత్వం యుద్ధావకాశం గూర్చి మాట్లాడుతోందని ఆయన అన్నారు.

కాశ్మీర్ అధికార యంత్రాంగంలో రాష్ట్రేతర అధికార్ల భర్తీ చేసుకోవడంతో కేంద్రప్రభుత్వం కాశ్మీర్ ప్రజలను విశ్వసించడం లేదనే పొరపాటు అభిప్రాయం కలుగుతోందని శ్రీ గాంధీ అన్నారు.

'హిందూ రాష్ట్రం' గురించి మాట్లాడే కొన్ని పార్టీల వత్తిడికి లొంగిపోయి దేశ లౌకికవాద సాంప్రదాయాలకు తిలోదకాలిచ్చి కేంద్రం తప్ప చేస్తోందని శ్రీ గాంధీ అన్నారు.

పాక్ శిక్షణాశిబిరాలను ధ్వంసం చేయాలి

పూనే, మే 19: పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో శిక్షణా శిబిరాలను భారత్ ధ్వంసంచేయాలని, భారత్- పాక్ సరిహద్దుల్లో యువకుల విద్రోహ కార్యకలాపాలను అదుపు చేయాలని భారతీయ జనతాపార్టీ మహిళా మోర్చా శనివారం డిమాండ్ చేసింది.

కాశ్మీర్ లోయలో పాకిస్తాన్ విద్రోహ కార్యకలాపాలకు పాల్పడుతుంటే 'మనం ఈ శిక్షణా శిబిరాలను ఎందుకు ధ్వంసం చేయకూడదు' అని బి.జె.పి. ఉపాధ్యక్షురాలు శ్రీమతి విజయరాజె సింధియా ప్రశ్నించారు.

కోళ్లపెంపకందార్లనుఆదుకోండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 19 : ఈనెల 9వ తేదీన సంభవించిన తుఫానువల్ల కోస్తా ప్రాంతాల్లో కోళ్లఫారాలన్నీ తుడిచిపెట్టుకుపోయాయని, కోళ్లఫారాల యజమానులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కోళ్ల పరిశ్రమ సమన్వయ సంఘం (ఎ.పి.పి.సి.) సమన్వయకర్త శ్రీ ఐ. దుర్గాప్రసాద్ శనివారం ప్రధాని శ్రీ వి. పి. సింగ్‌ను కోరుతూ వినతిపత్రం సమర్పించారు.

తుఫాను దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శిస్తూ మచిలీపట్నం చేరిన శ్రీ వి. పి. సింగ్‌కు ఆయన ఈ వినతిపత్రం సమర్పించారు.

కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆధునిక కోళ్ల ఫారాల్లో 80 లక్షల కోళ్లను పెంచుతున్నారని, సుమారు 15 వేల మంది వ్యవసాయదార్లకు ప్రత్యక్షంగా, లక్షమందికి పరోక్షంగా ఈ పరిశ్రమ జీవనోపాధి కల్పిస్తుందని ఆయన తెలిపారు.

తుఫాను ధాటికి 90 శాతం కోళ్ల ఫారాల షెడ్లు కూలిపోయాయని, 70 శాతం కోళ్లు చచ్చిపోయాయని, 95 శాతం కోళ్ల ఫారాల వ్యవసాయదారులు దిక్కుతోచని స్థితిలో పడ్డారని ఆయన తెలిపారు. కోళ్ల పెంపకం ద్వారా పొట్ట పోషించుకొంటున్న వేలాది కుటుంబాలు నేడు వీధిన పడ్డాయని, వారి బాధలు వర్ణనాతీతమని శ్రీ దుర్గాప్రసాద్ అన్నారు.

ప్రధానికి వినతి

కోళ్ల పెంపకందార్లను ఆదుకోవడానికి ప్రభుత్వ ఈ మూడు జిల్లాల్లో కోళ్లఫారాలు కోల్పోయిన షెడ్లు, కోళ్లు, మేత వగైరాల గణాంక వివరాలను సేకరించాలని ఆయన కోరారు.

సాధారణ బీమా సంస్థలు తమ సర్వేను త్వరితగతిన సాగించి తక్షణం బీమా డబ్బులు చెల్లించాలని ఆయన కోరారు.

కోళ్లఫారాల షెడ్లు వేసుకోవటానికి రేకులు, కలప సబ్సిడీ ధరలపై ఇవ్వాలని, కోళ్ల మేతను అందజేయాలని ఆయన వినతిపత్రంలో కోరారు.

కోళ్లఫారాలను బీమా చేయని పక్షంలో ప్రతి కోడికి రు. 10 చొప్పున తాత్కాలిక సహాయం అందజేయాలని ఆయన కోరారు.

ఈ చర్యలను వెంటనే తీసుకోకపోతే ఈ పరిశ్రమపై ఆధారపడే లక్షలాది కుటుంబాలు దయనీయ స్థితిలో పడతాయని, నిరుద్యోగ సమస్య విపరీతంగా పెరుగుతుందని ఆయన తెలిపారు.

కోళ్ల పెంపకందార్లకు సహకారం అందించి వారిని ఆదుకోవాలని శ్రీ దుర్గాప్రసాద్ ప్రధానిని కోరారు.

ఎ.పి.పి.పి. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డికి కూడా ఈ మేరకు వినతిపత్రం సమర్పించింది.

దళ్ నేత బొమ్మయ్

(1వ పేజీ తరువాయి)

ఖర్ అభివర్ణించారు. శ్రీ జైపాల్ రెడ్డి పోటీ నుండి విరమించిన తరువాత శ్రీ యాదవ్ అభ్యర్థిత్వంపై సీనియర్ పార్టీ నాయకులైన శ్రీ బిజూ పట్నాయక్, శ్రీ అజిత్‌సింగ్, శ్రీ ములాయంసింగ్ యాదవ్, శ్రీ ఓంప్రకాష్ చౌతాలాలతో చర్చించానని ఆయన పేర్కొన్నారు. వీరితో సంప్రదించిన మీదట శ్రీ హుకుందేవ్‌తో స్వయంగా మాట్లాడి పోటీ నుండి విరమించవలసిందిగా కోరానన్నారు. శ్రీ యాదవ్ అంకితమైన ఎలువల పట్ల తనకెంతో గౌరవం వుందన్నారు. పోటీ నుండి నిష్క్రమించటం ఆదర్శాలతో రాజీపడటం కాదని తాను శ్రీ యాదవ్‌కు నచ్చచెప్పగలిగానని శ్రీ చంద్రశేఖర్ తెలిపారు. తన అభ్యర్థనను మన్నించి శ్రీ యాదవ్ పోటీ నుండి విరమించుకున్నారని ఆయన పేర్కొన్నారు.

యుద్ధభీతిని కలిగిస్తున్న ఫ్రంట్ ప్రభుత్వం: రాజీవ్

న్యూఢిల్లీ, మే 19:బంగ్లాదేశ్ అధ్యక్షుడు ఎర్షాద్‌కు దారితీసిన తూర్పు పాకిస్తాన్‌లో పాక్ జనరల్ టిక్కాఖాన్ చేసిన తప్పునే నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం చేస్తోందని కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ శనివారం ఆరోపించారు.

కాశ్మీర్‌పై గందరగోళం సృష్టించడానికి కేంద్రంలోని మైనారిటీ ప్రభుత్వం పాకిస్తాన్‌కు అవకాశం ఇచ్చిందని శ్రీ గాంధీ మతతత్వంపై జరిగిన పార్టీ సదస్సులో ప్రసంగిస్తూ అన్నారు.

తన బలహీనతలను కప్పిపుచ్చుకోడానికి ఫ్రంట్ ప్రభుత్వం యుద్ధావకాశం గూర్చి మాట్లాడుతోందని ఆయన అన్నారు.

కాశ్మీర్ అధికార యంత్రాంగంలో రాష్ట్రేతర అధికార్ల భర్తీ చేసుకోవడంతో కేంద్రప్రభుత్వం కాశ్మీర్ ప్రజలను విశ్వసించడం లేదనే పొరపాటు అభిప్రాయం కలుగుతోందని శ్రీ గాంధీ అన్నారు.

'హిందూ రాష్ట్రం' గురించి

రుణాలవసూళ్ళువాయిదావేయాలి

బందరు, మే 19 : ఇటీవల సంభవించిన తుఫాను వల్ల రైసు, ఆయిల్ మిల్లుల పరిశ్రమ బాగా దెబ్బతిన్నదని, ఆ మిల్లులు బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించే పరిస్థితిలో లేనందువల్ల ఈ రుణాల వసూళ్లను వాయిదా వేసి వాటిని దీర్ఘకాలిక రుణాలుగా మార్చాలని రాష్ట్ర రైసు, ఆయిల్ మిల్లర్ల సంఘం కోశాధికారి కృష్ణాజిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ టి. రంగారావు ప్రధానమంత్రి శ్రీ వి.పి.సింగ్‌ను కోరారు.

శ్రీ వి.పి.సింగ్‌కు మచిలీపట్నంలో సమర్పించిన వినతిపత్రాన్ని శ్రీ రంగారావు నేడు పత్రికలకు విడుదల చేశారు. తుఫానువల్ల రైసు ఆయిల్ మిల్లర్లు భారీ నష్టానికి గురై తుఫాను తర్వాత పది రోజులకు కూడా తమ వ్యాపారాన్ని పునరుద్ధరించుకోలేని పరిస్థితిలో ఉన్నారని ఆయన ఆ వినతిపత్రంలో తెలిపారు. ఈ నష్టం అంచనాలకు అతీతంగా ఉందని, కోస్తాలోని దాదాపు అన్ని రైసు మిల్లులు తుఫానుకు గురయ్యాయని ఆయన అన్నారు. మిల్లులలో ఉన్న ఉత్పత్తులు, వడ్లు బియ్యం పూర్తిగా నాశనమయ్యాయని, గుంటూరు, కృష్ణా జిల్లాలలో ఈ నష్టం ఎక్కువ జరిగిందని ఆయన అన్నారు. ప్రభుత్వం ముందుకు వచ్చి సులభ సరళిలో ఆర్థిక సహాయం చేయని పక్షంలో కోస్తా జిల్లాలలోని రైసు మిల్లులు తిరిగి ప్రారంభమయ్యే పరిస్థితిలో లేవని ఆయన అన్నారు.

రైసు మిల్లర్లు అప్పట్లో కూరుకుపోయి ఉండడంవల్ల వాటిపై వడ్డీ చెల్లించే పరిస్థితి మిల్లర్లకు లేదని, ఈ వడ్డీ రేటును 12 శాతానికి తగ్గించాలని వినతిపత్రంలో ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైసు మిల్లర్లు తమ వ్యాపారాన్ని పునరుద్ధరించుకోవడానికి 12 శాతం వడ్డీపై బ్యాంకుల నుండి రుణం ఇప్పించే ఏర్పాటు కూడా ప్రభుత్వం చేయాలని ఆయన అన్నారు.

జాతి విపత్తువల్ల సంభవించే నష్టం కంటే ఈ తుఫానువల్ల సంభవించిన నష్టం ఎక్కువగా ఉండడంవల్ల ఈ తుఫానును జాతీయ విపత్తుగా పరిగణించాలని ఆయన అన్నారు. అంతేగాక బీమా సంస్థలు పూర్తి నష్టం చెల్లించే ఏర్పాటు గూడా ప్రభుత్వం చేయాలని ఆ వినతిపత్రంలో ఆయన కోరారు.

ముడి బియ్యానికి ప్రభుత్వం ఎటువంటి సడలింపు ఇవ్వలేదని, రాష్ట్రంలో, ముఖ్యంగా గుంటూరు, కృష్ణాజిల్లాలలో రైసు మిల్లులన్నీ చాలా వరకు ముడి బియ్యాన్ని మాత్రమే ఉత్పత్తి చేస్తున్నాయని ఆయన తెలిపారు. ముడి బియ్యానికి సంబంధించి సడలింపులు ఇవ్వని పక్షంలో రైతుల దగ్గర చెడిపోయి పేరుకుపోయిన ఒడ్లు త్వరగా విరుదలయ్యే అవకాశం లేదని ఆయన అన్నారు. ఉప్పుడు బియ్యానికి ఇచ్చిన సడలింపులతో సమానంగా ఎటువంటి కోతలేకుండా ముడి బియ్యానికి కూడ సడలింపులు ఇవ్వాలని శ్రీ వి.పి. సింగ్‌ను ఆయన ఆ వినతిపత్రంలో కోరారు.

ఇటువంటి సడలింపులనే గత ఏడాది పంజాబ్‌లో తుఫాను వచ్చినప్పుడు మంజూరు చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

కొత్తరూపంలోతాలూకాలవ్యవస్థ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 19 : : రాష్ట్రంలో రెవెన్యూ మండలాల వ్యవస్థను రద్దుచేసి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రెండు తాలూకాలను ఏర్పాటు చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

ఈ రోజు సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో తాలూకాల వ్యవస్థ జూలై 1వ తేదీనుంచి అమలులోకి వస్తుంది. మంత్రివర్గ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఈ విషయాన్ని పత్రికా విలేకరులకు తెలిపారు.

గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేయడానికి 1100 రెవెన్యూ మండలాలను రద్దు చేసి 6 వందలు తాలూకాలను ఏర్పాటు చేస్తున్నామని ప్రతి తాలూకాకు ఒక తాసిల్దారు ఉంటాడని నియోజకవర్గంలోని రెండు తాలూకాలకు రెవెన్యూ డివిజనల్ అధికారిని నియమిస్తామని ఆయన చెప్పారు.

గిరిజన ప్రాంతంలో ప్రతిశాసనసభ నియోజకవర్గంలో మూడు తాలూకాలు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. తాలూకా వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించి చట్టంలో సవరణలు చేస్తామని ఆయన తెలిపారు.

రెవెన్యూ మండలాల వ్యవస్థను రద్దు చేసి తాలూకా వ్యవస్థను ప్రవేశపెట్టడం ద్వారా అదనపు ఆర్థిక భారం ఉండదని ముఖ్యమంత్రి తెలిపారు. పదవీకాలం పూర్తి అయేవరకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఉంటారు.

మండల ప్రజా పరిషత్తులను రద్దు చేయడంలేదని ముఖ్యమంత్రి తెలిపారు.

మండల ప్రజా పరిషత్ సంచాయితీరాజ్ వ్యవస్థలను పరిశీలించి ఏటిష్టమైన వ్యవస్థను రూపొందించడానికి ఐదుగురు సభ్యులుగల నిపుణుల కమిటీని నియమిస్తున్నామని సీనియర్ రిటైర్డ్ ఐ.ఎ.ఎస్. అధికారి శ్రీ బి.పి. ఆర్. విఠల్ అధ్యక్షతన గల ఈ కమిటీలో పంచాయతీరాజ్ వ్యవస్థ నుంచి ముగ్గురు సభ్యులు ఉంటారని ఈ ముగ్గురిని మూడు ప్రాంతాలనుంచి నియమిస్తామని ఆయన తెలిపారు. ఈ కమిటీకి పరిశీలనా అంశాలను రూపొందిస్తామని ఈ కమిటీ నివేదిక సమర్పించడానికి 9 నెలల వ్యవధి ఇస్తున్నామని ఈ కమిటీ నివేదిక సమర్పించిన తరువాత మరో తొమ్మిది నెలలు ప్రభుత్వం ఈ నివేదికను పరిశీలించి పంచాయితీ మండల ప్రజా పరిషత్తుల విషయంలో నిర్ణయం తీసుకుంటుందని ఆయన తెలిపారు.

రెవెన్యూ మండలాలు రద్దుచేసి తాలూకా వ్యవస్థను ప్రవేశపెట్టే విషయంపై ప్రతిపక్షాలతో కూడా చర్చించడం జరిగిందని ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానంగా తెలిపారు.

మండలాలు తెలుగుదేశం పార్టీవి, తాలూకాలు కాంగ్రెస్ (ఐ) పార్టీవి అని ప్రస్తుతం చర్చించవలసిన అంశం కాదని పరిపాలనా వ్యవస్థ సౌలభ్యం కోసం తాలూకా వ్యవస్థను ప్రవేశపెడుతున్నామని ఆయన చెప్పారు.

ప్రతి రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండు పంచాయితీ సమితులను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు.

గ్రామాధికారుల నియామకం

గ్రామీణ పరిపాలనా వ్యవస్థను పటిష్టం చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదని 10 వేల మంది గ్రామాధికారులను త్వరలో నియమిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

క్రొత్తగా నియమితులయ్యే గ్రామాధికారులకు నెలకు 6 వందల రూపాయలు చొప్పున గౌరవ వేతనం ఇస్తామని ఆయన తెలిపారు. క్రొత్తగా నియమించే గ్రామాధికారి శాశ్వతంగా ఆ నియమించే గ్రామంలోనే ఉండాలని ముఖ్యమంత్రి తెలిపారు.

సుప్రీంకోర్టు ఆదేశాలను దృష్టిలో పెట్టుకుని రద్దయిన గ్రామాధికారుల వ్యవస్థలో ఉద్యోగాలు పోయినవారి అర్హతలను, వయస్సును తదితర అంశాలను పరిగణలోకి తీసుకోవాలని, అలాగే వారికి కూడా క్రొత్తగా ఉద్యోగాలలో ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

క్రొత్తగా ఏదేనా గ్రామాధికారులను నియమించడం వల్ల ఏడాదికి రెండు కోట్ల రూపాయల భారం ప్రభుత్వంపై పడుతుందని ఆయన తెలిపారు.

రాష్ట్రంలో 4 వేల 8 వందల మంది విలేజి అసిస్టెంట్లు పని చేస్తున్నారని వారికి ఏడాదికి 8 కోట్ల రూపాయలు జీతభత్యాల కింద చెల్లిస్తున్నామని వీరి ఉద్యోగాలు యథాతథంగానే ఉంటాయని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో 37 వేల 6 వందల గ్రామాలు ఉన్నాయని గ్రామాలలో గల పనిభారాన్ని చూసి చిన్న గ్రామాలకు రెండు లేక మూడు గ్రామాలను కలిపి ఒక క్రొత్త గ్రామాధికారిని ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

జూలై ఒకటో నాటికి గ్రామాధికారులను నియమించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గ్రామాధికారులు అనే పేరును మార్చాలని యోచిస్తున్నట్టు ఆయన చెప్పారు.

హైదరాబాద్ మే 19 : తుఫాను బాధితుల సహాయార్థం ఒక రోజు వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేయాలని రాష్ట్ర సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల సంఘం, తెలంగాణా సహాయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల సంఘం సంయుక్తంగా తీర్మానించారు.

సుప్రీంకోర్టు జడ్జిచే దర్యాప్తుజరిపిస్తాం

న్యూఢిల్లీ, మే 19 : : మేహాం నియోజకవర్గంలో ఇండిపెండెంట్ అభ్యర్థిని హత్యచేసిన ఘటనపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి ద్వారా విచారణ జరిపించాలని హర్యానా ప్రభుత్వాన్ని కోరగలమని కేంద్ర హోంమంత్రి శ్రీ ముఫ్తీ మహ్మద్‌సయీద్ శుక్రవారంనాడు లోక్‌సభలో ప్రకటించారు.

ఈ వ్యవహారంపై కాంగ్రెస్ (ఐ) ప్రతిపాదించిన వాయిదా తీర్మానంపై చర్చకు హోంమంత్రి సమాధానమిస్తూంటా అని ప్రశ్నించగా, అది రాష్ట్రప్రభుత్వ కర్తవ్యమనీ, అవసరమైన చర్యలను రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్నదని శ్రీ సింగ్ తెలిపారు.

ప్రధానమంత్రిగా తాను కేంద్ర-రాష్ట్ర సంబంధాలను గౌరవిస్తానని ఆయన అన్నారు.

భారత్-పాక్ సరిహద్దులలో పాకిస్తాన్ సైన్యం కార్యకలాపాలను గురించి ప్రశ్నించగా, 'దానిపై ఆందోళన పడకండి' అని ఆయన అన్నారు.

ప్రకృతి వైపరీత్యాల నిధి నుండి ఇంకా ఇవ్వవలసిన రు. 32 కోట్లు గురించి ప్రశ్నించగా, యిచ్చిన నిధులు ఖర్చుకాగానే మిగిలిన మొత్తం విడుదల చేస్తామని ప్రధాన మంత్రి బదులు చెప్పారు.

విమర్శల అదుపు

తుఫాను నిధుల దుర్వినియోగం గురించి, మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ పర్యటన గురించి నేషనల్ ఫ్రంట్ అధ్యక్షులు శ్రీ ఎన్.టి.రామారావు చేసిన విమర్శల గురించి ప్రధాన మంత్రికి దృష్టికి తేగా, విమర్శలను తాను అదుపు చేస్తామని అన్నారు.

'విపత్తును ఎదుర్కొనడంలో మనమంతా ఒక్కటే' శ్రీ సింగ్ అన్నారు.

కేంద్ర-రాష్ట్ర సంబంధాల గురించి ప్రధాని ప్రస్తావించి, మనది ఫెడరల్ వ్యవస్థ అని, రాష్ట్ర ప్రభుత్వాలను తాము గౌరవిస్తామని అన్నారు.

వినతి పత్రాలు

రాష్ట్రంలో త



తుపాను వపోయినవిరికోసం సచివాలయంలో పెట్టిన హుండీలో డబ్బులు వేస్తున్న ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి

ఘటోత్కచుని వీరమరణం

జయద్రథుని వధించి అర్జునుడు తన ప్రతిజ్ఞ నెరవేర్చుకున్నాడు సూర్యాస్తమయం జరిగినా యుద్ధ నియమాలకు విరుద్ధంగా పోరాటం సాగుతూనేవుంది వీరఘటోత్కచుడు రణభూమిలో ప్రవేశిస్తాడు మహాకాయుడైన ఘటోత్కచుడు కౌరవసేనపై మేఘంలా విరుచుకుపడ్డాడు కురుసేన చెల్లాచెదరవుతున్నది రాక్షస పాదాలక్రింద నలిగి శత్రుసైనికులు విహతులవుతున్నారు ద్రోణ, కృపాచార్య, కర్ణ, దుర్యోధనులు ఘటోత్కచునిపై కురిపించిన శర పరంపర అతనిని ఏమీ చేయలేకపోయాయి ఆ రోజుక యుద్ధ సమాప్తిని సూచిస్తూ ద్రోణుడు శంఖం పూరించాడు

ఆ రాత్రి భీముని గుడారంలో ఘటోత్కచుని తన సోదరులకు పరిచయం

చేశాడు భీముడు అందరికీ అభివాదంచేసిన ఘటోత్కచుడు యుద్ధరంగంలోకి తనను ఇంతవరకు ఆహ్వానించనందుకు నొచ్చుకుంటాడు ఘటోత్కచుని వంటి వీరునిగన్న హిడింబికి ప్రణామాలర్పించాడు శ్రీకృష్ణుడు

కదనరంగంలో కుమారుని వీరవిహారం వార్తలు విని పులకించిపోయింది హిడింబి

* * * * *

అంపశయ్యపై వున్న కురువృద్ధుడు భీష్ముని చూడటానికి గాంధారి, కుంతి వస్తారు భీష్ముని పాదాలకు నమస్కరించింది కుంతి కురుక్షేత్ర సంగ్రామానికి పూర్తి బాధ్యత తనదేనన్నాడు భీష్ముడు జరిగిన అనర్థానికి శోకసంతప్తుడయ్యాడు

ఈ సమస్యల బాధలకు తరుణోపాయం చెప్పమని అడుగుతుంది కుంతి జయాపజయాలు ఎవరిని వరిస్తాయన్నది వదిలిపెట్టి వస్తిన భవిష్యత్తు గురించి మాత్రమే ఆలోచించండని వారిద్దరికీ భీష్ముడు హితోపదేశం చేస్తాడు

* * * * *

తల్లి గాంధారికి నమస్కరిస్తాడు దుర్యోధనుడు నూర్గురు సోదరులలో యిపుడు మిగిలింది ఇద్దరుమాత్రమే దుర్యోధనుడు ఆశించినట్లు తల్లి నోటి నుండి 'విజయీభవ' దీవెన రాలేదు 'దీర్ఘాయుష్మాన్‌భవ' అని మాత్రమే గాంధారి దీవించింది పాండవులతో యిప్పటికైనా సంధిచేసుకొని వస్తినను రక్షించవలసిందిగా తల్లి చేసిన హితబోధ దుర్యోధనునికి రుచించలేదు ఆగ్రహంతో మండిపడ్డాడు ఇంతలో గాంధారిని చూడటానికి పాండవులు వచ్చారు దుర్యోధనుడికి ఇష్టంలేకపోయినా తల్లిమాట కాదనలేక యుధిష్ఠిరునికి అభివాదం చేస్తాడు యుధిష్ఠిరుని సానుభూతి వచనాలకు దుర్యోధనుని ప్రతిస్పందన ఎత్తిపొడుపులు మాత్రమే పాంచాలి కురులు తిరిగి ముడివడే వరకు యుద్ధం సమాప్త కాదులే అని భీముడు సమాధానమిస్తాడు గాంధారి అనునయ వాక్యాలు భీముని ఆగ్రహాన్ని ఉపశమింపలేక పోయాయి భీమునికే వత్తాసు పలికాడు అర్జునుడు పాండవులను అవహేళనచేస్తాడు దుర్యోధనుడు

గాంధారికి నమస్కరించి బయటికి వస్తారు పాండవులు తరువాత వారు కుంతీదేవి శిబిరానికి వెళ్ళి నమస్కరిస్తారు ఆమెకు ఎంతటి పుత్రప్రేమ వున్నా భరతవంశ మర్యాదను అతిక్రమించలేదు భరతవంశానికి కోడలిగా ఆమె తన భవిష్యత్తును వస్తితోనే ముడిపెట్టుకొనివుంది అందుకే గాంధారిని వదిలిపెట్టలేదు తల్లి ఆశిస్సులతో తమ శిబిరాలవైపు నడిచారు పాండవులు

* * * * * *

మరునాడు యుద్ధం ప్రారంభమైంది ఘటోత్కచుడు రణభూమిలో వీరవిహారం చేస్తున్నాడు కాలయమునిలా కురుసేనను హతమారుస్తున్నాడు ద్రోణాది వీరులు ప్రయోగించిన అస్త్ర శస్త్రాలు నిర్వీర్యమవుతున్నాయి శత్రువులు విసిరిన ఆయుధాలను తిరిగి వారిపైకే విసురుతున్నాడు ఘటోత్కచుడు దుర్యోధనుని రథం విరిగిపోయింది కర్ణునివైపు కోపంగా చూశాడు దుర్యోధనుడు దివ్యాస్త్రాన్ని ఉపయోగించి ఘటోత్కచుని వధించవలసిందిగా దుర్యోధనుని సలహా అయితే అర్జునుని వధించటంకోసమే దాచుకున్న దివ్యాస్త్రాన్ని ఘటోత్కచునిపై ఉపయోగించి వ్యర్థంచేయడం కర్ణునికి యిష్టంలేదు దుర్యోధనుడు ఆదే నిమ్మారాలు వదలేక ఘటోత్కచునిపై దివ్యాస్త్ర ప్రయోగానికి సంసిద్ధుడవుతాడు కర్ణుడు ధనస్సు చేతపట్టి మహేంద్రుని స్మరించగానే దివ్యాస్త్రం చేతికి అందింది కర్ణుని ధనస్సునుండి వెలువడి ఘటోత్కచుని ప్రాణాలను హరించింది

కనులముందు తనయుడు మేరుపర్వతంలా కూలిపోవటం చూసిన భీమసేనునికి దుఃఖం ఆగలేదు శ్రీకృష్ణుడు మాత్రం చిద్విలాసంగా నవ్వాడు పుత్రశోకంతో తానుంటే నీ నవ్వేమిటని భీముడు శ్రీకృష్ణుని ప్రశ్నిస్తాడు కర్ణుడు ఎవరికోసమైతే దివ్యాస్త్రాన్ని సంపాదించాడో ఆ గండకి గడివినందుకు సంతోషిస్తున్నానన్నాడు కృష్ణుడు

ఘటోత్కచుని త్యాగనిరతి చిరస్మరణీయంగా మిగులుతుందన్నాడు లీలామానుష వేషధారి శ్రీకృష్ణుడు

ఫతేపూర్ జిల్లాను సందర్శించిన ప్రధాని

దరియాపూర్‌పూర్వ (యు పి), మే 19 గురువారం వాడు పార్లమెంటును కుదిపివేసిన పారిజన స్త్రీ హత్య కేసుమ అప్పటికప్పుడు విచారించటానికి ప్రధాని శ్రీ విశ్వనాథ ప్రతాప్ సింగ్ శుక్రవారంనాడు ఫతేపూర్ జిల్లాలోని ఈ చిన్న గ్రామాన్ని సందర్శించారు ఆ గ్రామంలో ఈనెల 14న సోమ్‌వతి అనే ఒక పారిజన స్త్రీపై అత్యాచారం జరిపి ఆమెను హత్య చేశారు

శ్రీ వి పి సింగ్‌ను అపఖ్యాతి పాలు చేసేందుకుగాను కొన్ని వర్గాలు నవిగట్టుకొని ఈ సంఘటనను గోరంతలుమ కొండంతలు చేస్తున్నారని ఆ గ్రామస్తులు న్యూఢిల్లీ నుండి ప్రధాని తోపాటు వచ్చిన విలేకరుల బృందానికి వివరించారు

హంతకులు, హతురాలు ఇరువురూ కేవాట్ అనే వెనుకబడిన కులానికి చెందిన వారనీ, ఆ గ్రామంలో దాదాపు అందరూ అదే కులానికి చెందిన వారే నని గ్రామ ప్రధాన్ శ్రీ రామ్‌నరేష్ పాండే తెలిపారు

ప్రధాని శ్రీ వి పి సింగ్ హతురాలి ఇంటితో సహా ఆ గ్రామంలోని పలు ఇళ్లను సందర్శించారు సోమవతి రెండు నెలల వసిబిడ్డ పోషణార్థం శ్రీ ఎస్‌పిసింగ్ ప్రధాని సహాయనిధి నుండి 20 వేల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా రు 20 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు

సోమ్‌వతి తండ్రి తొమ్మిది నెలల క్రితం నుండి కనిపించటం లేదు అదే గ్రామానికి చెందిన వేరొక మహిళను అతడు లేవనెత్తుకు పోయినట్లు ఆరోపణలు వినవచ్చాయి ఆ రెండు కుటుంబాల నడుమ ఘర్షణలకు ఈ సంఘటన దారితీసినట్లు గ్రామస్తులు భావిస్తున్నారు సోమ్‌వతి హత్య వార్త విన్నంతనే ముద్దాయిలుగా ఆరోపించబడిన బాద్రి, అతని ఇద్దరు కుమారుల ఆస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు వారు ముగ్గురూ ప్రస్తుతం పరారీలో వున్నారు దోషులను పట్టుకొనగలమని జిల్లా మేజిస్ట్రేట్ తెలిపారు

పశ్చిమ రాష్ట్రాల్లో నీటి ఎద్దడి

అహమ్మదాబాద్, మే 19 వర్షాభావం వల్ల పశ్చిమ భారత్‌లోని మహారాష్ట్ర మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్‌లలో నీటి ఎద్దడి వచ్చే అవకాశాలు కలవని తెలుస్తోంది రాజస్థాన్‌లోని బికనీర్, మార్వార్, బార్మార్, గుజరాత్‌లోని బనస్కాంత, కచ్, రాజకోట, జామ్‌నగర్ జిల్లాలలోను మధ్యప్రదేశ్, మహారాష్ట్రలోని పెక్కు జిల్లాలలోను ఈ ఏడాది వర్షాలు సరిగావడకపోవడం వల్ల నీటి కొరత ఏర్పడవచ్చును

దేశంలో 65 శాతం ప్రాంతంలో పంటల వర్షితి సంతృప్తికరంగా వున్నదని, అయితే కొన్ని ప్రాంతాలు తుపాను దెబ్బకు గురికావచ్చునని పేర్కొనబడింది

పంజాబ్‌లో 6గురు హతం

చండీఘర్, మే 19 పంజాబ్‌లో గతరాత్రి ఒక తీవ్రవాది ఒక హోంగార్డుతో సహా 6గురు మరణించగా, ముగ్గురు కిడ్నాప్ చేయబడ్డారు

బటాలా పోలీస్ జిల్లా భగోవాల్ గ్రామంలో భద్రతా దళాలు జరిపిన ఎదురు కాల్పులలో రివుదామన్ ఎంగ్ అనే తీవ్రవాది మరణించాడు మరో సంఘటనలో కండియాలా గ్రామంలో తీవ్రవాదులు కుల్వంత్ సింగ్ అనే వ్యక్తిని కాల్చి చంపారు

భటిండా జిల్లా సుఖా గ్రామంలో బుల్లెట్ గాయాలతో ఉన్న రెండు మృతదేహాలను మెహర్‌చంద్, మందన్‌లాల్‌గా గుర్తించారు

తరన్ తరన్ పోలీసు జిల్లా సర్లి ఖడ్ గ్రామంలో తీవ్రవాదులు సుఖాసింగ్ అనే వ్యక్తి షాపులోకి వెళ్ళి, అతన్ని కాల్చివేసారు

మరో సంఘటనలో తీవ్రవాదులు హోషియార్‌పూర్ జిల్లా బుధి గ్రామంలో హోంగార్డ్ ప్లాటూన్ ఇక్బాల్ సింగ్ ఇంటిలోకి చొరబడి, అతన్ని కాల్చిచంపారు

తరన్ తరన్ సదర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఖజికోట్ గ్రామంలో తీవ్రవాదులు గతరాత్రి గురుచరణ్ సింగ్ అనే వ్యక్తి ఇంటికి వెళ్ళి, అతని భార్య గుర్మెల్‌కౌర్, కుమార్తె నరేష్ కౌర్‌లను కిడ్నాప్ చేసారు వీరిని విడుదల చేసేందుకు తీవ్రవాదులు 3 లక్షలు డిమాండ్ చేసారు

అన్నదాతనుఆదుకోవాలి

చిలకలూరిపేట, మే 19 (నవవార్త) తుఫాన్‌కు దెబ్బతిన్న కోస్తా జిల్లాల రైతాంగాన్ని ఆదుకోవాలని కాంగ్రెస్ కిసాన్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ సోమేపల్లి సాంబయ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు

కోస్తా జిల్లాలలోని వేలాది ఎకరాలలో గల పండ్లతోటలు, సరివి, యూకలిప్టస్, నుబాబుల్ తోటలు భారీ వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిన్నాయి

తుఫాన్ బాధితులకు సత్వరసహాయం అందించిన రాష్ట్రప్రభుత్వం రైతులను కూడా సకాలంలో ఆదుకోవల్సిన అవసరం ఉందని అన్నారు

క్రొత్త నిబంధనల మేరకు కేంద్రం రాష్ట్రానికి 86 కోట్ల నిధులు మంజూరు చేసిందె తప్ప ఏ ఒక్కరి దయాదాక్షిణ్యాల వలన నిధుల కేటాయింపు జరగలేదని ఆయన చెప్పారు

బాధితులకు మరింతగా సహాయం అందే విధంగా శ్రీ చెన్నారెడ్డి తీసుకుంటున్న చర్యలు హర్షణీయమని శ్రీ సాంబయ్య అన్నారు

యడ్లపాడు మండల సిబ్బంది ఒకరోజు వేతనం

చిలకలూరిపేట, మే 19 (నవవర్త) తుఫాన్ బాధితుల సహాయార్థం యడ్లపాడుమండల ప్రజాపరిషత్ కార్యాలయం ఉద్యోగులు తమ ఒకరోజు వేతనం 6వేల 777 రూపాయలన విరాళంగా అందజేస్తారు

గురువారం జరిగిన మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో యం డి ఓ శ్రీ శ్రీరామమూర్తి ఈ విషయం తెలిపారు

సమావేశానికి ఇన్‌ఛార్జి మండలాధ్యక్షుడు శ్రీ పి అక్కయ్యచౌదరి అధ్యక్షత వహించారు

బాధితులకు ఎన్. సి. సి. సేవ

పొన్నూరు, మే 19 (నవవార్త) స్థానిక ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో తలదాచుకుంటున్న తుఫాన్ బాధితులకు ఎన్ ఎ సి ఆఫీసర్ శ్రీ ఆర్ శేషయ్య తన కేడెట్లతో సహాయ కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు ఇంకా వీరికి సంఘసేవకులు శ్రీ రాపర్ల వెంకటేశ్వర్లు, శ్రీ ఎం వి రమేష్ బాబు సేవా కార్యక్రమంలో సహకరిస్తున్నారని శ్రీ శేషయ్య తెలిపారు

వైశ్యసంఘ ఉదారత

తుఫాన్ బాధితులకు పట్టణ ఆర్య వైశ్య సంఘం వారు పులిపోర పొట్లాలు అందజేశారు ఈ కార్యక్రమానికి శ్రీ బి ఎ ఎల్ ప్రభాకరరావు, శ్రీ చేబ్రోలు వీరాంజనేయులు, 23 వ వార్డు కౌన్సిలర్ శ్రీ నాగమూరి చినవెంకటేశ్వర్లు నాయకత్వం వహించారు శ్రీ వెంకటేశ్వర్లు బాధితులకు అరటి పండ్లు పంచారు రాధా మిత్రమండలి కన్వీనర్ శ్రీ యన్నం సాంబయ్య బాధితులకు అరటిపండ్లు పంచారు

అందరికీ కిరోసిన్

వినుకొండ, మే 19 (నవవార్త) తుఫాన్‌కు వినుకొండ మండలంలో 166గృహాలు పూర్తిగాను, 460 గృహాలు పాక్షికంగాను దెబ్బతిన్నాయని వారికి రు 500 నగదు, 10 కేజీల బియ్యం, రు 200ల నగదు, 10 కేజీల బియ్యం అందించడం జరిగింది కార్డుతోని మిత్తం లేకుండా ప్రతి వ్యక్తికి ఒక లీటరు కిరోసిన్ సరఫరా చేయించామని ఎం ఆర్ ఓ చెప్పారు ఇప్పటికి రు 1,75 లక్షల నగదు పంపిణీ చేశామని నిత్యావసర వస్తువులతో ఏ ఇబ్బందికైనా తక్షణ సరఫరాకు సిద్ధంగా వున్నామని మండల రెవిన్యూ అధికారి శ్రీ పి రామకృష్ణారావు తెలిపారు

అన్నా! విమర్శలు ఇప్పుడు కూడానా?

మండవల్లి, మే 19 (నవవార్త) ప్రస్తుత పరిస్థితులలో సహకరించాల్సిందిపోయి విమర్శలకు పూనుకోవడం రాజకీయ నాయకులకు సరికాదని మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు చేస్తున్న విమర్శల ఖండిస్తూ మాజీ ఎం ఎల్ సి శ్రీ కమ్మిలి విఠల్‌రావు, మండవల్లి మండల అధ్యక్షుడు శ్రీ ముంగర రామారావులు ఇక్కడొక సంయుక్త ప్రకటనలో విమర్శించారు

తెలుగుదేశం ప్రభుత్వం 1983, 89 సం లలో తుఫాను బాధితులకు సహాయ కార్యక్రమాలకన్నా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధిక సహాయాలని అందజేస్తోందనీ, అందుకు నిదర్శనంగా అన్ని కుటుంబాల వారికి కార్డులతో నిమిత్తం లేకుండా బియ్యం, కిరసనాయిలు, ఉచితంగా అందిస్తున్నదనీ, యీపరిస్థితులలో ఎన్ టి ఆర్ సహకరించకపోగా విమర్శించడం సహేతుకంకాదని శ్రీ విఠల్‌రావు, శ్రీ రామారావులు అన్నారు

మరో విభజన పాక్ ధ్యేయం

న్యూఢిల్లీ, మే 19 పాకిస్థాన్‌లో మత కలహాలను రెచ్చగొట్టి మరోసారి భారత విభజన జరిగేలా చూడడమే పాకిస్థాన్ నిజమైన ఎత్తుగడ అని విదేశాంగ మంత్రి శ్రీ ఐ కె గుజ్రాల్ అన్నారు

ఆయన మంత్రిత్వ శాఖ క్రిందనున్న చేసే పార్లమెంటు సభ్యుల సంప్రదింపుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాశ్మీర్‌ని బలవంతంగా తనలో కలుపుకొనే దమ్ము పాకిస్థాన్‌కి లేదని, ఇది మన సెక్యులర్ వ్యవస్థపై దాడి మాత్రమేనని ఆయన అన్నారు

ఇది మనకు అంగీకార యోగ్యమైనదికాదని ఆయన అన్నారు

ప్రస్తుత పాకిస్థాన్ ప్రధాని శ్రీమతి బెనజీర్ భుట్టో అరబ్‌దేశాల పర్యటనను గురించి ఆయన వ్యాఖ్యానిస్తూ భారతదేశానికి అరబ్ దేశాలతో మంచి సంబంధాలు ఉన్నాయని, అరబ్ దేశాలతో గత 40 ఎళ్ళుగా అనుసరిస్తున్న విధానాలు అనుకూల వైఖరిని చూపిస్తోందని ఆయన అన్నారు

లాహోర్‌లో బాంబు ప్రేలి 8మంది మృతి

ఇస్లామాబాద్ మే 19 లాహోర్‌లో జన సమ్మర్దం కలిగిన పెద్ద మార్కెట్‌లో నిన్న ఒక శక్తివంతమైన బాంబు ప్రేలి ఎనిమిది మంది మరణించగా, 44 మంది గాయపడ్డారు

సాయంఅందక అవస్థలు

తెనాలి, మే 19 (నవవార్త) సహాయక చర్యలు అందవల్సిన వారికి అందడంలేదని అందులోకూడా రాజకీయ నాయకులు కొందరు స్వార్థంతో వ్యవహరిస్తున్నారని పట్టణంలో తుఫాను తాకిడికి గురైన ప్రజలు ఆరోపిస్తున్నారు ప్రభుత్వం సహాయక చర్యలక్రింద ఏర్పాటు చేసిన బియ్యం పంపిణీ కోరు గలవారిదే రాజ్యంలా వుంది అసలు కొంతమందికి సహాయక చర్యల ఫలితం ఏమాత్రం అందలేదని కూడా వారు చెప్తున్నారు పట్టణంలోని నాజరుపేట, ఇస్లాంపేట, మొదలైన ప్రాంతాలలో అసలు బియ్యం పంపిణీయే జరగకపోవడంతో ఆగ్రహించిన ప్రజలు రాస్తారోకో జరిపారు కొత్తవంతెన, రత్నాటాకీస్ వద్ద బస్సును ఆపివేశారు అలాగే మండలంలోని దుండుపాలెం, అంగలకుదురు, ప్రాంతాలలో కూడా బాధితులు బస్సులను ఆపివేసి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగజేసినట్లు వార్తలు అందాయి దీంతో తెనాలి గుంటూరు వెళ్ళే బస్సుల్ని నందివెలుగు మీదుగా మార్గం మళ్లించారు తుఫాను బాధిత ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యునికి అందుబాటులో లేకుండా పోయాయి కూరగాయలు విపరీతంగా పెరిగాయి కాగా తాటాకు, వాసాలు, ఇతర కలప, సిమెంటురేకుల ధరలు కూడా చుక్కలనంటడంతో తుఫానులో సర్వం కోల్పోయిన బాధితులు తమ స్వశక్తితో కొనలేక ప్రభుత్వం అందించే సహాయం అందక సహాయం కోసం ఎదురుచూస్తున్నారు

పట్టణంలోని చేనేత కార్మికులు, స్టైలెస్ కార్మికులు, ఇతర కార్ఖానాలలో పనిచేసే కార్మికులు గత పది రోజులుగ పని దొరకక గంజినీళ్లకు కూడా నోచుకోక అవస్థలు పడుతున్నారు ప్రభుత్వం ఇస్తానన్న 10 కిలోల బియ్యం అయినా వెంటనే ఇస్తే కొద్ది రోజులైనా వారి జీవనం గడుస్తుంది

ఖలిస్తాన్‌వాదులతో చర్చల ప్రసక్తే లేదు

లండన్, మే 19 ప్రత్యేక రాష్ట్రం డిమాండ్‌కు విడనాడేవరకు బ్రిటన్‌లోని ఖలిస్తాన్ వేర్పాటువాదులతో తాను మాట్లాడబోనని బ్రిటన్‌లోని భారత్ హైకమీషనర్ శ్రీ కులదీప్ నాయర్ నేడిక్కడ స్పష్టం చేశారు

లీడ్స్‌లో గురుద్వారాకు వచ్చిన భక్తుల ఎదుట మాట్లాడుతూ సిక్కుల విశ్వాసాన్ని చూరగొనడానికి 1984 అల్లర్లతో సంబంధం ఉన్నవారిపై కేసు నడపటానికి ఒక ప్రత్యేక న్యాయస్థానాన్ని ఎర్పాటు చేయటంతోపాటు భారతదేశం తీసుకున్న పలు చర్యల గురించి ఆయన పేర్కొన్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు

సిక్కులకున్న కోర్కెలను తీర్చడానికి వారితో చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు వారికి తెలపటం జరిగిందని ఆయన అన్నారు ఖలిస్తాన్ మద్దతుదారులు ప్రత్యేక రాష్ట్రం కావాలనే వారి డిమాండ్‌ను విడనాడేవరకు వారితో చర్చలు జరిపే ప్రశ్నే రాదని శ్రీ నాయర్ అన్నారు

తుపాను తాకిడికి కోళ్ల పరిశ్రమకు కోస్తా జిల్లాల్లో సంభవించిన తీవ్రనష్టాన్ని కేంద్రబృందానికి వివరిస్తున్న రాష్ట్ర కోళ్ల పరిశ్రమ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ పి శేషయ్య తదితరులు

దక్షిణమధ్య రైల్వే

విజయవాడ డివిజన్

No DRM/W/BZA/4/RW/BR/BZA/90 of 16-5 1990

ఈ దిగువ తెలిపిన పనిని నిర్వహించుటకు తేది 25-6-1990 సా 3 45 గంటల వరకు కంట్రాక్టర్లనుండి వేర్వేరు సీల్డు టెండర్లను యీదిగువ సంతకపుదారునిచే కోరబడుచున్నవి

వ నెం	టెండరు నెంబరు	పని వివరము	సుమారు దరావతు నగదు	సొమ్ము విలువ డిపాజిట్
1	5/DEN/RW/Br/90	డివిజిబ్లిఇన్‌స్పెక్టర్ బిత్రగుంట సెక్షన్‌లో గర్డరు వంతెనల మరియు స్టీలు స్ట్రక్చర్లను పాత బడిన రంగుపూర్తిగా గీకివేసి, కొత్తగాపెయింటింగ్ చేయుట (ఒక వైపుకు మాత్రమే)	రు 539593/-	రు 10800/-

నిర్ణీత టెండరు ఫారములను సెట్టు 1 కి రు 106 05 పైసలు చెల్లించి నగదు రశీదులు దాఖలు చేసుకొని స్వయముగాను లేదా సెట్టు 1 కి రు 131-05 పైసలు చెల్లించి పోస్టు ద్వారాను డివిజనల్ రైల్వే మేనేజరు/వర్క్స్/దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారి కార్యాలయము నుండి పొందవచ్చును టెండరు ఫారముల ఖరీదును డివిజనల్ క్యాషియర్/పే/దక్షిణ మధ్య రైల్వే, విజయవాడవారికిగాని లేదా దక్షిణ మధ్య రైల్వేలోని ఏ స్టేషను మాస్టరుకైననూ చెల్లించి సదరు రశీదును వినతిపత్రంతో టెండరు ఫారములు సరఫరా కోసం దాఖలు పరచవలెను టెండరు ఫారములు ఖరీదుకు డిమాండు డ్రాఫ్టులు, మనిఆర్డర్లు, పోస్టలు ఆర్డర్లు అంగీకరించబడవు టెండరు ఫారములు యితరులకు మార్చుకొనరాదు మరియు టెండరు ఫారముల ఖరీదు తిరిగి యివ్వబడదు సీల్డు కవరుపైభాగమున టెండరు నెంబరు, పని వివరము వ్రాసి, టెండరు పెట్టెలో వేయవలెను లేదా రిజిష్టర్డు పోస్టు ద్వారా యీ దిగువ సంతకపుదారునికి నిర్దేశించిన తేది లగాయతు 25-6-90 లోపుగా దాఖలు చేయవలెను

1	పోస్టుద్వారా టెండరు షెడ్యూల్సు జారీకి ఆఖరు తేది	7-6-1990
2	ఖండ్రువ టెండరు షెడ్యూల్సు జారీకి ఆఖరు తేది	22-6-1990
3	ధరావత్తు సొమ్ము చెల్లించుటకు ఆఖరు తేది	22-6-1990
4	టెండర్లు దాఖలు చేయు ఆఖరు తేది	25-6-1990 సా 3-45 గం
5	టెండర్లు తెరచు తేదీ, సమయం	25-6 1990 సా 4-00 గం

కంట్రాక్టర్లు కంట్రాక్టర్లందరూ తమ యోగ్యతలు అనగా సాల్వెన్సీ, ప్రస్తుత ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ ఫొటోస్టాట్ కాపీలు టెండరు షెడ్యూలుకు తప్పనిసరిగా జతపర్చవలెను, లేనిపక్షంలో టెండర్లు తిరస్కరించబడును

డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్),
దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ

No B/W 496/1/4/TN/T/dt 18 5 90

'నవచిత్రకథ' చిత్రవిచిత్రబొమ్మల మాసపత్రిక

భారత ప్రభుత్వం

ఆల్ ఇండియా రేడియో, హైదరాబాద్

ఆల్ ఇండియా రేడియో, హైదరాబాద్ నందు యీ క్రింద తెల్పిన కళాకారుల ఉద్యోగాల(వాయిద్య విద్యాంసులు)లో నియమించుటకు అర్హతగల అభ్యర్థుల నుండి యీ క్రింది యిచ్చిన నమూనాలో దరఖాస్తులు స్టేషన్ డైరెక్టర్, ఆల్ ఇండియా రేడియో హైదరాబాద్‌నే కోరబడుచున్నవి

క్రమ సంఖ్య	ఉద్యోగం	ఖాళీల సంఖ్య
1)	వాయిద్యవిద్వాంసుడు(మృదంగం)	1
2)	వాయిద్యవిద్వాంసుడు తంబురా(హిందూస్థానీ)	1
3)	వాయిద్యవిద్వాంసుడు తంబురా(కర్ణాటక)	1

I ఉద్యోగానికి అవసరమైనవి ఈ ఉద్యోగాలకు ప్రధానంగా అవసరాన్నిబట్టి సంగీతకార్యక్రమాలను అందించడం, వాయిద్య విద్వాంసునిగా ప్రత్యేకపండిత్యాలలో ప్రత్యేక సంగీత కార్యక్రమాలకు రిహార్సల్ మరియు రికార్డింగ్‌లకు పనిచేయవలసిన వుంటుంది అవసరమైనప్పుడు సంగీత కార్యక్రమాలను సమన్వయపర్చడం, సంగీత వాయిద్య పరికరాల భద్రతకు జాగ్రత్త వహించడం, సంగీతం సమకూర్చే (Composition) సందర్భంలో పాఠాలను, నోటేషన్లను (Notations) నిర్వహించడం, సంగీతపాఠాలను అందించడంలో సాయపడడం, సహకరించడం, వంటి విధులను నిర్వహిస్తూ ఆయా సమయాలలోప్పగించిన యితర విధులను నిర్వహించవలసి వుంటుంది

II తప్పనిసరి అర్హతలు (ఉద్యోగం నం 1 మృదంగం)

1)(ఎ) ఉద్యోగానికి సంబంధించిన వాయిద్యంలో ఆల్ ఇండియా రేడియో సంగీత కళాకారునిగా గుర్తింపు పొందివుండి, వర్గీకరణ చేయబడివుండాలి ఆల్ ఇండియా రేడియోచే 'A'గ్రేడు లేదా 'B' హైగ్రేడ్‌గా వర్గీకరించబడి వుండాలి (బి) సంగీతంలో చక్కని, సక్రమపద్ధతిలో శిక్షణ పొందివుండాలి (సి) బృందసంగీత కార్యక్రమాలలో సహ కళాకారులతో సహకరించగల సామర్థ్యం (డి) ఒంటరిగా సంగీతకార్యక్రమాన్ని లేదా కార్యక్రమాలలో సహకరించడం, లేదా తక్కువ వ్యవధిలో ఎక్కువసాధన లేకుండా క్రొత్త బాణీలను పేర్కుకోగల్గిన సామర్థ్యం. (ఇ) హిందీ లేదా ప్రాంతీయభాష(తెలుగు) చదువుట, వ్రాయుట తెలిసివుండాలి

2) కోరదగినవి తంబురశృతి చేయడం, యితర కార్యక్రమాలకు తంబుర వాయిద్యసహకారం అందజేయగల సామర్థ్యం గుర్తింపు పొందిన ప్రాథమిక పాఠశాలలో కనీసం 3వ స్టాండర్డు వరకు చదువుకున్నట్లు నిదర్శనం

III) తప్పనిసరి అర్హతలు (ఉద్యోగాల నంబర్లు 2 మరియు 3 తంబుర విద్వాంసులు)

(ఎ) సంగీత కళాకారుడుగా కార్యక్రమాలు యిచ్చుటలో గుర్తింపుపొందివుండి, మ్యూజిక్ అడిషనల్ బోర్డు ఎ ఐ ఆర్ వారిచే శాస్త్రీయ సంగీతంలో 'బి' హైగ్రేడు లేదా తక్కువ గ్రేడు కాకుండా గ్రేడు పొంది వుండాలి

(బి) శాస్త్రీయసంగీతంలో మంచి ప్రావీణ్యత మరియు క్రమబద్ధమైన శిక్షణ

(సి) ఇతర వాయిద్యకళాకారులతో సహకరించి 'బృందకార్యక్రమాలు అందజేయగల సామర్థ్యం

(డి) హిందీ/ఏదేని ప్రాంతీయభాష(తెలుగు)వందు చదువుట మరియు వ్రాయుశక్తిన సామర్థ్యం

గుర్తించబడిన ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి వరకు చదివినట్లు రుజువులు దాఖలు పరచాలి

అంధులు, వికలాంగులైన తంబుర కళాకారులకు ఉద్యోగ నియామకమందు ప్రత్యేక సడలింపు

కళాకారుల, తంబుర ఉద్యోగులకు శాస్త్రీయ సంగీతంలో 'బి'గా వర్గీకరించబడిన అంధులైన/వికలాంగులైన కళాకారులు కూడా కాంపిటెంట్ మెడికల్ అథారిటీ నుండి పొందిన నిర్ణీత మెడికల్ సర్టిఫికెట్ అందజేసిన పక్షంలో పరిశీలించబడుదురు.

IV) వయోపరిమితి 7-7-1990 నాటికి 19 మరియు 45 యేండ్ల మధ్య వుండాలి (నిబంధనల ప్రకారం ఎస్ సి/ఎస్ టి అభ్యర్థులకు సడలింపు వుండును)

V) జీతం 'ఎ'గ్రేడ్ కళాకారులకు జీతం స్కేలు రూ 2000-60-2300-ఇబి-75-3200-100-3500+నిబంధనల క్రింద వర్తించే యితర అలవెన్సులు 'బి'హైగ్రేడు కళాకారులకు జీతంస్కేలు రూ 1640-60-2600-ఇబి-75-2900+ నిబంధనల క్రింద వర్తించే యితర అలవెన్సులు 'బి' గ్రేడు కళాకారులకు జీతం స్కేలు రూ 1400-40-1600-50-2300-ఇబి-60-2600+ నిబంధనల క్రింద వర్తించే యితర అలవెన్సులు

గమనిక అతని/ఆమె గ్రేడింగ్‌తో నిమిత్తం లేకుండా తంబుర కళాకారుని ఉద్యోగానికి జీతం స్కేలు రూ 1400-40-1600-50-2300-ఇబి-60-2600 మరియు/ఆయా సమయాలలో వర్తించగల యితర అలవెన్సులు)

VI) అభ్యర్థులు ఆల్ ఇండియా రేడియో హైదరాబాద్ వద్దకు పెన్ను, ఇంటర్వ్యూకు హాజరు కావలెను ఆల్ ఇండియా రేడియో హైదరాబాద్ వద్ద ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులకు టి.ఎ/డి ఎ లేదా ఇతర ఏ విధమైన ఖర్చులు పొందుటకు అర్హులు కారు (ఎస్ సి/ఎస్ టి అభ్యర్థులకు అమలులో నున్న నిబంధనల ప్రకారం టి ఎ చెల్లించబడును అభ్యర్థులను పరీక్షకు/ఇంట

విశాలభారతం

మహిళలపై అత్యాచారాలకు అంతులేదా?

ఎనిమిదేళ్లలో వరకట్నం చావులు, వధువులను తగలపెట్టడంవంటి అత్యాచారాలు మహిళలపై పెరిగి పోతున్నాయి. పట్టణాలు, పల్లెల్లోను కిరసనాయిలు పోసుకుని మహిళ ఆత్మహత్య, మైనర్ బాలికపై అత్యాచారం, అత్యాచార యత్నం, కిడ్నాపింగ్, వేధింపు వంటివార్తలు పేపర్లో లేకుండా రోజుగడవడం లేదు. ఒక్క ఢిల్లీలోనే వరకట్నం చావులు 1985లో 43గా, 1986లో 64, 87లో 59, 88లో 71 జరిగాయి. 1989 జనవరి నుండి ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి ఈ కేసులు 132కు పెరిగాయి. 1987లో కేంద్రపాలిత ప్రాంతాల్లో 103 కేసులు నమోదుకాగా, ఇందులో సగానికిపైగా మైనర్ బాలికలమీద జరిగిన అత్యాచారాలే.

ఒక్క ఢిల్లీలోనే మహిళలపై అత్యాచారాలు ఎక్కువగా జరుగుతున్నాయనుకుంటే పొరపాటే. దేశంలో వివిధ చోట్ల సిగ్గుతో తలదించుకునే సంఘటనలు జరుగుతూనే వున్నాయి. 1985లో పోలీసు రిసర్చ్, డెవలప్‌మెంట్ బ్యూరో 22 రాష్ట్రాలనుండి సేకరించిన డేటా ప్రకారం 6,189 రేప్ కేసులు, 13,952 అత్యాచార యత్నం కేసులు, 7,652 కిడ్నాపింగ్‌లు, వరకట్న కేసులు 802 అని తేలాయి ఇవన్నీ వెలుగులోకి వచ్చినవికాగా, ఇంకా ప్రజల దృష్టికి రానివి మరెన్నో. తమపై జరిగిన అత్యాచారాలగురించి రిపోర్టు చేస్తే అవమానం పాలవుతామనే ఉద్దేశంతో చాలామంది భయపడే తెలియనివ్వడంలేదు. కొన్ని సందర్భాల్లో మహిళలు పోలీసుల దృష్టికి తెచ్చినా, వారు కేసు నమోదు చేయడంలేదు.

ఒక వంక అత్యాచారాల విషయం వెలుగులోకి వచ్చి ఆందోళన జరుగుతున్నా మహిళలపై వేధింపులు తగ్గకపోగా పెచ్చుపెరిగిపోతున్నాయి ఏం చేసినా తప్పించుకోగలమనే ధీమానే ఈ అకృత్యాలకు కారణమవుతోంది ఢిల్లీలో గత నాలుగేళ్ళల్లో జరిగిన వరకట్న చావుకేసుల్లో ఒకటి మాత్రమే వరకట్నపు చావుగా తేల్చారు. పోలీసులు 6,500 కేసుల్లో 1500 మందిని అరెస్ట్ చేసి, అందర్నీ బెయిలుపై వదిలారని ఒక సాంఘిక కార్యకర్త తెలిపారు గత ఎదేళ్ళలో మూడువాతం కేసుల్లోనే శిక్షలు పడ్డాయి. మరిక పరిస్థితి ఇలావుంటే నేరాలకు పాల్పడడానికి ఎందుకు వెనకాడతారు?

ఇలాంటి అనారోగ్యపు పోకడలను అరికట్టడానికి 1961, వరకట్న నిషేధ చట్టాన్ని రెండుసార్లు సవరించారు. ఇండియన్ పీనల్‌కోడ్‌ను, క్రిమినల్ ప్రాసీజర్ కోడ్‌ను కూడా సవరించారు. ఇన్నిచేసినా మహిళలపై అత్యాచారాలు ఏమాత్రం తగ్గలేదు. నిజానికి చట్టాల్లో పొరపాటు లేదు, అమలు చేయడంలోనే ఉంది అనలు వ్యవహారమంతా. సాంఘిక సమస్యగా తయారయిన ఇలాంటి కేసులను పరిష్కరించడంలో కోర్టులు జాప్యం చేయడం, మెతకగా వ్యవహరించడం విచారకరం. దీనికి ఉదాహరణ దేశపు అత్యున్నత న్యాయస్థానం గత సంవత్సరం ఒక రేప్ కేసులో ఇద్దరు కానిస్టేబుళ్ళకు శిక్ష సగానికి సగం తగ్గించడం. చట్టాన్ని రక్షించవలసిన కానిస్టేబుళ్ళు జైలు గోడల మధ్య ఒక యువతిని రేప్‌చేస్తే, ఆమె ప్రవర్తన సరైనదికాదు కాబట్టి ఆమెపై అత్యాచారం చేసినా ఫర్వాలేదనీ అభిప్రాయానికి సుప్రీం కోర్టే వచ్చిందంటే, మరి కిందివాటి సంగతేమిటి? ఈ సుప్రీంకోర్టే అంతకుముందు, ఇలాంటి కేసుల్లో కఠిన శిక్ష విధించడానికి వెనకాడవద్దని క్రింది కోర్టులకు సలహా ఇచ్చింది. కోర్టుల్లో మహిళల కేసులు ఏళ్ళ తరబడి నలుగుతుండడంతో సాక్షులు అవతలివారి ప్రలోభాలకు లొంగడమో, భయపడి ముందుకు రాకపోవడమో జరుగుతోంది. ఇలాంటి అడ్డంకులన్నింటినీ తొలగించాలంటే వరకట్న చావులు, రేప్‌లు, వేధింపుల కేసులకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలి. వీటన్నిటికన్న ముఖ్యం ప్రజా చైతన్యం. సంఘంలో మన కళ్ళముందు జరుగుతున్న ఇలాంటి అకృత్యాలను ఎదుర్కోవడంలో తోటివారు ముందుకు రాకపోతే ఎంత మొత్తుకున్నా అత్యాచారాలను ఆపలేము.

విశ్వదర్శనం

రష్యాఉన్నతవర్గాల్లో పేరుకున్న అవినీతి

సోవియట్ ఉన్నతశ్రేణి నాయకులలో, అవినీతి, అధికార దుర్వినియోగం గురించి వచ్చిన ఆరోపణలపై సోవియట్ పార్లమెంటరీ దర్యాప్తు కమిషన్ స్పష్టమైన తీర్పును ప్రకటించటంలో విఫలం అయింది

ఈ ఆరోపణలో వాటి విషయం ముందుగా కనుగొన్న ఇద్దరు ఇన్‌వెస్టిగేటర్‌లు గోల్యాన్, ఐవానోవ్‌లపేరిట "గోల్యాన్-ఐవానోవ్" ఆరోపణలుగా ప్రచారంలో వున్నాయి

ఈ కేసు ఇక సోవియట్ పార్లమెంటు ముందే పరిశీలనకు రానున్నది

ఆరోపణలలో యథార్థం చాలా వరకు వుందనీ, కమిషన్‌లో చాలా మంది భావిస్తున్నట్లు ప్రముఖ వారపత్రిక "వాస్తవాలు-వాదాలు" (ఫ్యాక్ట్స్ అండ్ ఆర్గ్యుమెంట్స్) నిర్వహించిన ప్యానెల్ చర్చలో వెల్లడి అయింది.

మాజీ ఉజ్‌బెక్ వాయకులపై తీవ్రమైన అవినీతి ఆరోపణల గురించి పరిశీలించిన ఇన్‌వెస్టిగేటర్‌లు టి.గోల్యాన్, ఎన్. ఐవానోవ్ ఈ లంచగొండితనం కేసులు కైవ్లిన్‌లోని కొందరు ఉన్నతస్థాయి వ్యక్తులతో ముడిపడి వుండటం తెలిసి ఆశ్చర్యపడ్డారు.

అనుమానితులలో ఒకరు పొలిట్‌బ్యూరోలు ప్రముఖ సభ్యుడు శ్రీ ఎగోర్ లిగచేవ్‌కు ఒక సమయంలో సహాయకుడుగా పనిచేసిన వ్యక్తి కావటం మరొక విశేషం.

ఈ తతంగం అంతా బహిరంగ వివాదాంశంగా తయారై, 1988 లో కొత్తగా ఎన్నిక అయిన ప్రజా డెప్యూటీల కాంగ్రెస్ తొలి సమావేశాన్ని కదిల్చివేసింది. ప్రస్తుత పరిస్థితులలో ఉన్నత స్థాయి నాయకులపై దర్యాప్తు నిర్వహించటం ఆచరణలో అసాధ్యం అని, కమిషన్ సభ్యుడు ఒకరు అన్నట్లుగా పై వార్తాపత్రిక ఉదాహరించింది. ఈ పత్రిక సర్క్యులేషన్ 3 కోట్ల పైచిలుకు వుంది.

ఈ విషయం, మరొక సభ్యుడు శ్రీ ఐ.వి. సోరోకిన్ అంగీకరిస్తూ తమను ఆంతరంగిక వ్యవహారాల మంత్రిత్వశాఖవారు రెండుసార్లు రప్పించి, పత్రికల వారితో యీ వ్యవహారం ఎక్కువ మాట్లాడవద్దని అడిగారనీ, దానికి ప్రతిఫలంగా సర్వీస్‌లో ప్రమోషన్ లభించేట్లు చూడగలమనీ, చెప్పారని వెల్లడించారు.

"నాకు అట్లాంటి ప్రమోషన్ వద్దు" అని శ్రీ సోరోకిన్ చెప్పారుట ఆయన స్వయంగా క్రైమ్ ఇన్‌వెస్టిగేటర్‌గా ప్రసిద్ధులు.

పైస్థాయిలోని వ్యక్తుల గురించి పాపెల్ చర్చలో పాల్గొన్న వారెవరూ పాల్గొనలేదు.

వారిలో ఒకరు మాత్రం ఇలా అన్నారు. "ఈ విషయం ఎక్కువ మాట్లాడవద్దని అడిగారు. దీనికి ప్రతిఫలంగా సర్వీస్‌లో ప్రమోషన్ లభించేట్లు చూడగలమని, చెప్పారని వెల్లడించారు.

"నాకు అట్లాంటి ప్రమోషన్ వద్దు" అని శ్రీ సోరోకిన్ చెప్పారుట ఆయన స్వయంగా క్రైమ్ ఇన్‌వెస్టిగేటర్‌గా ప్రసిద్ధులు.

పైస్థాయిలోని వ్యక్తుల గురించి పాపెల్ చర్చలో పాల్గొన్న వారెవరూ

పాలిట్‌బ్యూరో జోక్యాన్ని అర్థించటంతో ప్రోక్యూరేటర్-జనరల్ ఆయనకు "క్లీన్ బిల్" ఇచ్చారు. అయితే ఇదంతా తన "గుండెలో మాయని మచ్చ మిగిల్చింది" అని శ్రీ లిగచేవ్‌యే స్వయంగా చెప్పారు.

అయితే, ప్రజల మనస్సులను ఇంకా పీడిస్తున్న యీ ఆరోపణల వ్యవహారానికి ప్రెసిడెంట్ గోర్బచేవ్ మాత్రం దూరంగా వుంటున్నారు.

ప్రజల నుంచి సమ్మతి, బస్సుకోలు పొందటానికి శ్రీ గోల్యాన్, శ్రీ ఐవానోవ్ దురుద్దేశపూర్వకంగా అక్రమపద్ధతి అవలంబించినట్లు ఆరోపణలతో కమిషన్‌కు లేఖలు శరపరంపరగా అందుకు విషయం ప్యానెలు చర్చలలో విదితం అయింది అయితే ఆ యిద్దరినీ అప్రతిష్ఠపాలు చేసేందుకు ఆ ఫిర్యాదులు భారీ ఎత్తున "నిర్వహించబడినవి" తనకు అనిపిస్తున్నట్లు మరొక పార్లమెంటరీ కమిషన్ సభ్యుడు వి.ఏ. సెమినో అనుమానం వ్యక్తం చేశారు.

అయితే, ఇన్‌వెస్టిగేటర్ ఇద్దరూ, అత్యధిక మెజారిటీతో పీపుల్స్‌కాంగ్రెస్‌కి ఎన్నిక అయిన వారే దాన్నిబట్టి వారికి ప్రజాబాహుళ్యంలో పలుకుబడి పెచ్చని స్పష్టపడుతుంది.

ఈ వ్యవహారం భవితవ్యం అంతా, శ్రీ మిఖాయిల్ గోర్బచేవ్ వహించే వైఖరిపై ఆధారపడి వుంటుంది. కొందరు ప్రముఖుల ప్రతిష్ఠ, భవిష్యత్తు నికష పరీక్షలో పడింది.

సెంట్రల్ కమిటీలో , ఒక బలీయమైన వర్గం నుంచి కూడా గోల్యాన్, ఐవానోవ్‌లు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు.

పారిశ్రామికాభివృద్ధి సమీక్ష

న్యూఢిల్లీ, మే 19 : ఆర్థికంగానూ, సైద్ధాంతికంగానూ అభివృద్ధిని సాధించడానికి ప్రస్తుతం పారిశ్రామిక రంగంలో అమలులో ఉన్న విధానాలను సమీక్షించడానికి ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సమావేశం జరిగింది.

ప్రధానమంత్రితో జరిగిన తొలి సమావేశంలో వ్యక్తిగతమైన నిబంధనలు ఆశించదగినవి కావు అని కొందరు అన్నట్లు అధికార ప్రతినిధి ఒకరు తెలిపారు.

ప్రపంచంలో ఆర్థికపరమైన అంశాలు క్షణక్షణం మారుతూ ఉన్నాయని సమావేశం అభిప్రాయపడింది. భారత దేశంలో కూడా విదేశీ పెట్టుబడులకు మార్గాలు తెరవాలని, అలాగే సాంకేతిక పరిజ్ఞానం కూడ తీసుకోవాలని వారు అభిప్రాయపడ్డారు.

రెండు గంటలసేపు జరిగిన ఈ సమావేశంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణ హెగ్డే, పరిశ్రమల మంత్రి శ్రీ అజిత్‌సింగ్, టెక్స్‌టైల్ మంత్రి శ్రీ శరద్‌యాదవ్, క్యాబినెట్ కార్యదర్శి శ్రీ వినోద్‌పాండే తదితర సంబంధిత మంత్రిత్వ శాఖల సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

సమావేశానంతరం పారిశ్రామిక పత్రికలు సమావేశాన్ని గురించి వ్యాఖ్యానిస్తూ అనుకూలమైన వాతావరణం ఏర్పడిందని వ్యాపార వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యల విషయంలో ప్రభుత్వం విజయిస్తుందని వారు అన్నారు.

జార్జి, జగ్ మోహన్ లభిన్నస్వరాలు

కాశ్మీర్ వ్యవహారాల కేంద్రమంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్, ఆ రాష్ట్ర గవర్నర్ శ్రీ జగ్‌మోహన్ అభిప్రాయాలు కలుస్తున్నట్లు కన్పించడం లేదు. కాశ్మీర్ లోయలో వెంటనే రాజకీయ చర్యలు చేపట్టాలని శ్రీ ఫెర్నాండెజ్ అంటుంటే, రాజకీయ క్రమానికి ఇంకా సమయముంది, ఆగాలంటున్నారు శ్రీ జగ్‌మోహన్. రాజకీయ చర్చల్లో భాగంగా కాశ్మీర్‌లో వెంటనే కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను తిరిగి తెరవాలని, లోయలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కేంద్ర మంత్రి కోరుతున్నారు. ఆయన నాయకత్వంలో 'కాశ్మీర్ వెళ్ళిన అఖిలపక్ష ప్రతినిధి బృందంలో కూడా చాలామంది రాజకీయ విధానం వైపే మొగ్గు చూపారు అజ్ఞాతంలోకి వెళ్ళినట్లు కన్పిస్తున్న ఉగ్రవాదులకు వ్యతిరేకంగా చర్యలు తప్పక తీసుకోవాలని అయితే దానికిరాజకీయ చర్య తోడు కావాలని అప్పుడే ప్రజల ఇబ్బందులు తొలుగుతాయని శ్రీ ఫెర్నాండెజ్ అంటున్నారు.

కాని తుపాకులు పట్టుకున్న వారిని ఏరివేయటమే ప్రథమ కర్తవ్యమని శ్రీజగ్‌మోహన్ అంటున్నారు. దానివల్ల ప్రజల్లో నెలకొన్న భయాన్ని తొలగించవచ్చని, ఆ తర్వాతే రాజకీయ చర్యలు చేపట్టేదని ఆయన ఘంటాపథంగా చెప్పుతున్నారు.

శ్రీ ఫెర్నాండెజ్‌తో కాశ్మీర్‌ను సందర్శించిన సలహా సంఘంలో శ్రీయుతులు మురేంద్ర మోహన్ (దళ్), కేదార్‌నాథ్ సహాని (బి.జె.పి.), సైఫుద్దీన్ చౌదరి (సి.పి.ఎం.), అతంజిత్ సింగ్ (సి.పి.ఐ.), పి.ఎల్. హాండూ (ఎన్.సి.), గులాం రసూల్ కర్(కాం.)లు ఉన్నారు.

కాశ్మీర్ పరిస్థితిని చూచి, రాజకీయ సంభాషణలకు వీలవుతుందో లేదో చూడడానికి సంఘం అక్కడకు వెళ్ళడం ఇదే ప్రథమం ఇది శ్రీనగర్‌లో వివిధ వర్గాల ప్రజలను కలుసుకుంది. ఉగ్రవాదుల కార్యకలాపాలు తగ్గుముఖం పట్టాయన్న అధికారుల మాటతో ఈ బృందం ఏకీభవించింది. నెల క్రితం జరిగినట్లుగా పిల్లలు, పెద్దలు మహిళలు స్వతంత్రం కావాలంటూ నినాదాలు చేయలేదు. ఇండియా వ్యతిరేకనినాదాలు మసీదుల లౌడ్ స్పీకర్ల నుండి వినిపించటం లేదు. అంతే కాక పేర్చాటువాద రాతలున్న జెండాలు మిలిటెంట్లు, వారి మద్దతుదార్ల ఇళ్ళపై ఎగరడం లేదు. అయితే ప్రజల్లో తాము లేరనే భావన పోలేదని ఫెర్నాండెజ్ విలేకరులతో చెప్పారు. దీనికి నిదర్శనమే ఉగ్రవాదులు శ్రీనగర్‌లో సోమవారం అమలు చేసిన సివిల్ కర్ఫ్యూ. శనివారం, ఆదివారాల్లో ఫెర్నాండెజ్ సందర్శించిన అనంతనాగ్, బారాముల్లాలలో మిలిటెంట్లు హర్తాల్‌లు జరిపారు. అయితే సంతోషకరమైన విషయమేమిటంటే ఎనిమిదినెలల విరామం తర్వాత కాశ్మీర్‌ని టూరిస్టులు సందర్శించడం రాష్ట్రంలో కల్లోలం వల్ల టూరిస్టులు రాకపోవటంతో ఉపాధి కోల్పోయిన వారికి, ఉపాధి కల్పించే కార్యాచరణ పథకంపై శ్రీ ఫెర్నాండెజ్ రాష్ట్ర అధికార యంత్రాంగంతో చర్చించారు. తొలిసారిగా యాపిల్స్‌కు మద్దతుధర ఇచ్చే ప్రతిపాదన కూడా ఆయన చేశారు. అనంతనాగ్, బారాముల్లాలో పురుషులు, స్త్రీలు గుంపులు గుంపులుగా వచ్చి ఆయనను, ప్రతినిధి బృందాన్ని కలుసుకున్నారు. ఇంటింటికి శోధించినపుడు భద్రతా దళాలు తమను వేధించాయని కొందరు ఫిర్యాదు చేశారు. దీనిపై గవర్నర్ శ్రీ జగ్‌మోహన్ మాట్లాడుతూ, ఉగ్రవాదులు విచక్షణా రహితంగా హత్యాకాండకు పాల్పడడంతో ఎక్కువ రోజులపాటు కర్ఫ్యూ విధించాల్సి వచ్చిందని, ఇంటింటికీ వెళ్ళి సోదా జరపాల్సి వచ్చిందని చెప్పారు. గత 45రోజుల్లో 300మందిని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. లోయలో హత్య కేసులన్నింటినీ దాదాపుగా పరిష్కరించినట్లేనని చెప్పారు. రాష్ట్ర అసెంబ్లీని రద్దు చేయడాన్ని కూడా ఆయన సమర్థించారు.

శ్రీ ఫెర్నాండెజ్ తన కాశ్మీర్ సందర్శనలో భాగంగా పడిన హిందుస్తాన్ మెషిన్ టూల్స్‌ను సందర్శించి, దానిని త్వరలో తెరుస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. ఆయన దూరదర్శన్ సిబ్బందిని కలిసినప్పుడు, వారు తమకు మూడునెలలుగా జీతాలు లేవని, తమ కార్యక్రమాలను ఢిల్లీ ఉపయోగించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో వెంటనే చర్య తీసుకుంటామని శ్రీ ఫెర్నాండెజ్ వారికి హామీ ఇచ్చారు.

కాశ్మీర్‌పై పాక్ బహిరంగలేఖ

ఐక్యరాజ్యసమితి, మే 19' భారతదేశం ప్రజా ఉద్యమాన్ని అణచివేసే విధానాన్ని ఎక్కువచేసిందని ఆరోపిస్తూ పాకిస్తాన్ ఐక్యరాజ్యసమితి సెక్యూరిటీ కౌన్సిల్‌కు లేఖరాసింది. ఇండియా తన విధానాన్ని కొనసాగించకుండా చూడాలని అది డిమాండ్ చేసింది. కాశ్మీర్ విషయమై పాకిస్తాన్ ఇలా బహిరంగగా సమితికి లేఖ రాయడం ఇదే ప్రథమం.

పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ షాహాల్ పాదా యాకూబ్‌ఖాన్ సెక్యూరిటీ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ క్లాన్ టోర్నుడీకు రాసిన లేఖ ప్రతులను పాక్ అభ్యర్థనమేరకు సమితిలో వివిధ సంస్థలకు అందజేశారు. కాశ్మీర్‌లో గత 43 ఏళ్ళలో జరిగిన ఎన్నికల్లో ఇండియా పాలనకు అనుకూలంగా ప్రజాభిప్రాయ నిర్ణయం జరిగిందా అని శ్రీ యాకూబ్ ఖాన్ ఇండియాను లేఖలో ప్రశ్నించారు. అణచివేత విధానంవల్ల అక్రమిత కాశ్మీర్‌లోకి శరణార్థులు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మానవతాదృక్పథంతో వారికి సహాయపడుతున్నట్లు తెలిపారు. మంచు కరిగి, మార్గాలు సుగమమయినపుడు ఇంకా చాలామంది శరణార్థులు ఆశ్రయం కోసం వస్తారని శ్రీ ఖాన్ తెలిపారు.

జమ్ము, కాశ్మీర్ వివాదానికి రాజకీయ పరిష్కారం కోసం సమితి ఇండియాను ఒప్పించేందుకు కృషి చేయాలని పాకిస్తాన్ లేఖలో విజ్ఞప్తి చేసింది.

అలాగే సమితి శాంతి సైన్యాన్ని అక్కడకు పంపాలని కూడా అది కోరింది. బుధవారం పాకిస్తాన్ రాయబారి సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ జేవియర్ పెరెజ్ డిక్యూల్లర్‌ను కలుసుకుని కాశ్మీర్‌లో సమితి సైలెంట్ నిర్వహించాలని కోరారు. పాక్ చేసిన విజ్ఞప్తులపై యు.ఎన్. అధికారులేమీ వ్యాఖ్యానించలేదు. దీనిపై సెక్యూరిటీ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ టోర్నుడ్ మాట్లాడుతూ, కౌన్సిల్ సమావేశంలో దీని ప్రస్తావన రావచ్చని అన్నారు. కాశ్మీర్‌పై కౌన్సిల్ చేసిన తీర్మానాలు సమస్య వున్నంతవరకు నిలచివుంటాయని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

అమెరికాలో పెరుగుతున్న అణుమరణాల రేటు

వాషింగ్టన్ మే 18. అణు కర్మాగారాల్లో పరీక్షల వల్ల వెలువడుతున్న అణుధార్మికత ప్రభావంవల్ల లక్షలాది అమెరికన్లు చనిపోవచ్చును. ఆరోగ్యంపై అణుధార్మికత ప్రభావం మీద పుస్తకం రాసిన బెంజిమన్ ఎ. గోల్డ్‌మన్, జే. ఎమ్. గౌల్డ్‌లు ఈ విషయం తెలిపారు. 1970లో ప్రమాదవశాత్తూ విడుదలయిన అణు ధార్మికత వల్ల శిశు మరణాలు, చనిపోతున్న వ్యక్తుల రేటు గణనీయంగా పెరిగినట్లు ప్రభుత్వ లెక్కలు తెలుపుతున్నాయని వారు చెప్పారు. గోల్డ్‌మన్ పరిశోధకుడు, రచయిత కాగా గౌల్డ్ స్టాటిస్టిషియన్. 1986 ఏప్రిల్‌లో సోవియట్ యూనియన్‌కు చెందిన చెర్నోబిల్ అణు విస్ఫోటం వల్ల విడుదలైన అణుధార్మికత ప్రభావంవల్ల 40,000 మంది అమెరికన్లు మరణించారని వారు పేర్కొన్నారు. 1986 మేలో మరణాల రేటు కన్నా 1986 మే నాటికి చనిపోయినవారి సంఖ్య 5.3శాతం పెరిగినట్లు ప్రభుత్వ లెక్కలబట్టే తాము విషయం పేర్కొనగలిగామని గోల్డ్‌మన్, గౌల్డ్ తెలిపారు.

భూమిపై అణుపరీక్షలు నిర్వహించడంవల్ల మరణాల సంఖ్య యింకా ఎక్కువ వుండేదని, ఇలా పరీక్షించడం 1963లో నిషేధించారని వారు చెప్పారు.

వీరప్పన్‌ను పట్టుకోలేరా?

అడవులలో తలదాచుకున్న స్మగ్లర్, గజదొంగ వీరప్పన్‌ను పట్టుకోడానికి కేంద్ర ప్రభుత్వం తమిళనాడు, కర్నాటక పోలీసులకు ఆధునిక ఆయుధాలు సరఫరా చేస్తుంది.

ఈ రెండు రాష్ట్రాల సరిహద్దులోని అడవులలో వీరప్పన్ మురా స్వైరవిహారం చేస్తూ భయోత్పాతాన్ని సృష్టిస్తోంది. ఎ.కె. 47 వంటి అత్యాధునిక ఆయుధాలు కలిగిన ఈ మురా పోలీసుల కళ్లుగప్పి కోట్లాది రూపాయలు విలువచేసే గంధపు చెక్క, ఏనుగు దంతాలను దోచుకుంటోంది.

వీరప్పన్‌ను పట్టుకోవడానికి ఈ రెండు రాష్ట్రాల్లో ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్స్‌కు ఆధునిక ఆయుధాలు ఇస్తామని కేంద్రమంత్రి శ్రీమతి మేనకాగాంధి రెండు నెలల క్రితం హామీ ఇచ్చారు. వీరప్పన్‌ను పట్టుకోడానికి సాయుధ దళాలను కాని సరిహద్దు భద్రతా దళాలను కాని పంపిస్తామని కూడా ఆమె తెలిపారు. అయితే తమకు సరైన ఆయుధాలు సరఫరా చేస్తే తామే వీరప్పన్‌ను పట్టుకోగలమని ఈ రాష్ట్రాల పోలీసులు తెలిపారు.

వీరప్పన్ తన జన్మస్థలం గోపీనాథన్ వద్ద దాక్కున్ని వున్నాడని కర్నాటక పోలీసులు భావిస్తున్నారు

వీరప్పన్ రహస్యస్థావరానికి నిత్యావసర వస్తువులు అందకుండా వుండేందుకు పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న ప్రతివ్యక్తిని ప్రశ్నిస్తున్నారు. ఈ విధంగా వీరప్పన్‌కు బియ్యం, ఇతర వస్తువులు తీసుకువెళ్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు.

నిండుచూలాలైన వీరప్పన్ భార్యకు వైద్య సహాయం అందజేయడానికి ప్రయత్నించిన ఒక మహిళను కర్నాటక పోలీసులు అరెస్టు చేశారు. భార్య గర్భవతి కావడం వల్ల వీరప్పన్ ఇదివరకటి లాగా స్వేచ్ఛగా తిరగలేకపోతున్నాడని కర్నాటక పోలీసులు భావిస్తున్నారు. ఆస్పత్రిలో వున్న భార్యను కలుసుకోవడానికి వీరప్పన్ తప్పకుండా తనరహస్యస్థావరం నుండి బైటకు వస్తాడని వారు భావిస్తున్నారు.

కర్నాటక డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు శ్రీ కె.యు. బాలకృష్ణరావు మాలే మహాదేశ్వరకొండలను సందర్శించి టాస్క్‌ఫోర్స్ కార్యకలాపాలను సమీక్షించారు.

తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల అధికార్లు ఈ వారం సమావేశమై వీరప్పన్ కోసం జరిగిన గాలింపు చర్యలను సమీక్షిస్తారు.

ఏదృక్పథంలేని ఒరిస్సాప్రభుత్వం

ఒరిస్సా ప్రభుత్వం సరైన దృక్పథం లేకుండా పని చేస్తున్నదని భారత కమ్యూనిస్టుపార్టీ నాయకుడు, పార్లమెంట్ సభ్యుడు శ్రీ లోక్‌నాథ్ చౌదరి విమర్శించారు. జనతాదల్, సి.పి.ఐ., సి.పి.ఎం. కలిసి రూపొందించిన 18సూత్రాల ప్రణాళికను అమలుపరిచేందుకు మూడు పార్టీల ప్రతినిధులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేయాలని జనతాదల్ నాయకుడు, ముఖ్యమంత్రి శ్రీ బిజూపట్నాయక్‌ను ఆయన కోరారు.

ఆదివారంనాడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా పెరడం వల్ల శ్రీచౌదరి ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో రైలు రవాణా ఛార్జీలు, డీజిల్, పెట్రోలు ధరలు పెంచడం వంటి చర్యలు ప్రత్యక్ష ఫలితమే నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం అని ఆయన అన్నారు

ఈసారి మంత్రివర్గాన్ని విస్తరించేటప్పుడు శ్రీ బిజూ పట్నాయక్ ప్రభుత్వంలో తమ పార్టీ చేరే అవకాశాన్ని ఆయన త్రోసిపుచ్చుతూ "ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను తాము విమర్శిస్తుంటామ"ని అన్నారు. "అదే సమయంలో 18 సూత్రాల కార్యక్రమాన్ని పటిష్టం చేయడానికి తమ పూర్తి మద్దతును ఇస్తామ"ని ఆయన అన్నారు.

కాంగ్రెస్(ఐ) మాజీ ముఖ్యమంత్రి శ్రీ బి.జె. పట్నాయక్, మంత్రులు, ఇంజనీర్లు, సేత్తందార్ల ఇళ్ళపై దాడులు చేసి అక్రమ ధనాన్ని పట్టుకోవడాన్ని ఆయన హర్షిస్తూ అటువంటి ధనాన్ని స్వాధీనపరచుకోవాలని డిమాండ్ చేశారు ఒక ప్రశ్నకు శ్రీచౌదరి సమాధానం చెప్తూ రాష్ట్ర ప్రభుత్వ అవినీతి వ్యతిరేక చర్యలు అన్ని పార్టీలకు వర్తించేదిగా ఉండాలని అన్నారు.

మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్(ఐ) నాయకుడు శ్రీ నందిని శతపది ఇంటిపై దాడి చేయవద్దని శ్రీ పట్నాయక్‌పై తమ పార్టీ పట్టిడి తెచ్చిందా అని అడగ్గా, దానికి శ్రీచౌదరి తీవ్రంగా ప్రతిస్పందిస్తూ "దీనికి అర్థం లేదు, మా పార్టీ అందర్నీ సమానంగా చూస్తూంది అయితే ఈ దాడులు అనేవి ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన వాస్తవాల ఆధారంగా మాత్రమే నిర్వహించాల"ని అన్నారు.

'సంబద్' (ఒరియా), 'సన్ టైమ్స్' (ఇంగ్లీషు) స్థానిక దినపత్రికలను రెండు రోజులు సీలు చేయడాన్ని సి.పి ఐ నాయకులు ఖండించారు "పత్రికల గొంతు నులుమడాన్ని మేం ఎప్పుడూ సమర్థించం. పత్రికల గొంతు నులిమే చర్యలను మేం ఆమోదించ"మని ఆయన అన్నారు

జూన్ 27 నుండి నవంబర్ వరకు జరగవలసిన స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండానే నిలిపివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడాన్ని ఆయన విమర్శించారు. మునిసిపాలిటీలు, పంచాయితీలకు త్వరగా ఎన్నికలు జరపాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.

దేశంలోని వామపక్ష పార్టీలన్ని మే 16న దేశవ్యాప్తంగా ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా నిరసన దినం పాటించనున్నట్లు ఆయన ప్రకటించారు. రాష్ట్ర, జిల్లా, మండల ప్రధాన కేంద్రాలలో ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

కనీస వేతనాన్ని రు. 25లకు పెంచాలనే శ్రీ బిజూ పట్నాయక్ నిర్ణయాన్ని కొనియాడుతూ రాష్ట్రంలో స్థాపించిపోయిన ఆర్థిక పరిస్థితిని మార్చేందుకు మద్దతు ధరను పెంచి రైతులకు సబ్సిడీ ఇవ్వాలని శ్రీ చౌదరి సూచించారు. త్వరితగతిన పారిశ్రామికీకరణ, కొత్తగా రైలు మార్గాలు వేయటం, మరిన్ని విద్యుత్ కేంద్రాలను నిర్మించడం, చిన్న మధ్యతరహా నీటిపారుదల పథకాలను పునరుద్ధరించడం వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం గురించి ఆయన వొక్కి చెప్పారు. యువతకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించే పథకాలను ప్రభుత్వం చేపట్టాలని ఆయన అన్నారు.

సహాయం సమీకరణకు కాంగ్రెస్ కమిటి

న్యూఢిల్లీ, మే 19 : ఆంధ్రప్రదేశ్ తుఫాన్ బాధితులకు సహాయాన్ని సమీకరించేందుకు కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు శ్రీ రాజీవ్‌గాంధీ ఒక కమిటీని ఏర్పాటుచేశారు.

ఈ కమిటికి కాంగ్రెస్ తరపున ఆంధ్రప్రదేశ్ వ్యవహారాలు చూస్తున్న ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్.కె.ఎల్ భగత్ అధ్యక్షులుగా వుంటారు. కన్వీనర్‌గా బొంబాయి పి.సి.సి. నాయకులు మురళి దియోదా సభ్యులుగా శ్రీయుతులు పి.వి. నరసింహారావు, కె. కరుణాకరన్, శరద్‌పవార్, పి. శివశంకర్, జి.కె. మూపనార్, హరిదేవ్ జోషి, శ్రీమతి కుముద్‌బెన్ జోషి, ముతిశిర్ షా తదితరులున్నారు.

రాష్ట్ర పతిపత్తి బిల్లు

న్యూఢిల్లీ, మే 19 : ఢిల్లికి రాష్ట్ర ప్రతిపత్తి ఇవ్వాలని ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించిందని, ప్రస్తుత పార్లమెంట్ సమావేశంలో దీనికి సంబంధించిన బిల్లు ప్రతిపాదిస్తామని దేశీయాంగ మంత్రి శ్రీ ముఫ్తీ మహమ్మద్ సయీద్ పార్లమెంటులో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938-1972

అవసానదశలో మండలాలు

మండల వ్యవస్థకు మంగళం పాడుతూ రాష్ట్రమంత్రివర్గం శుక్రవారంనాడు తీసుకున్న నిర్ణయాల మంచిచెడ్డలు ఆచరణలోగాని రుజువుకావు.

స్థానిక సంస్థల రూపురేఖలలో మార్పులు తీసుకువచ్చినప్పుడల్లా ప్రజల శ్రేయస్సును కోరి ఆ మార్పులు తీసుకువచ్చినట్టు ఆయా ప్రభుత్వాలు చెప్పుకొంటూ ఉంటాయి. వాటి నిజాయితీని శంకించవలసిన పని లేదు. అయితే "రెడ్డొచ్చె మొదలాడు....." సామెత మాదిరిగా ప్రభుత్వాలు మారినప్పుడల్లా స్థానిక స్వపరిపాలనా వ్యవస్థ మార్పులకు గురికావడం శోచనీయమైన అంశం.

మండలాలకు బదులు నియోజకవర్గాన్ని కేంద్రంగా చేస్తూ నూతన పంచాయతీ, రెవిన్యూ వ్యవస్థలను నెలకొల్పాలనే యోచన ఉన్నట్టు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రకటించారు. ఇప్పుడు మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలు కూడా అందుకు అనుగుణంగానే ఉన్నాయి. ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గంలో దాని విస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకొని రెండు లేక మూడు తాలూకాలను నెలకొల్పాలని తాలూకా స్థాయిలో తహసీల్దారును, నియోజకవర్గం స్థాయిలో ఆర్‌డీవోను రెవిన్యూ పాలనాధికారిగా నియమించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నది. రెవిన్యూ, పంచాయతీ వ్యవస్థల పరిధులను ఏకీకృతం చేసే ఆలోచన ప్రకారం ప్రతి తాలూకా ప్రాంతాన్నీ ఒక పంచాయతీ సమితిగా నిర్ణయిస్తారు. ఈ సమితుల రూపురేఖలు నిర్ధారణ అయి వాటికి ఎన్నికలు జరిగే వరకు అంటే మరో తొమ్మిది మాసాలపాటు ప్రస్తుత మండలాలు కొనసాగుతాయి. అప్పటికి వాటి పదవీకాలం కూడా పూర్తి అవుతుంది. అయితే ఈ తొమ్మిది మాసాలపాటు అవి క్రియా రహితంగా దాదాపు కోమాస్థితిలో కొనసాగుతాయని భావించవలసి ఉంది.

మండలాలలో ఎక్కువశాతం తెలుగుదేశం అధీనంలోనే ఉన్నాయి. రాష్ట్రంలో అధికారం తెలుగుదేశం చేజారిపోయిన క్షణంలోనే వాటి ఉసిర్లు నవ్వగిల్లిపోయింది. అందుచేత తెలుగుదేశం మండలాధీశులకు ఇప్పుడు కొత్తగా వాటిల్లుతున్న నష్టమంటూ ఏమీ ఉండదు. ఎలాగూ మండలాలనే ఒక విమాత్మ వ్యవస్థ నుంచి ప్రజలు ఆశించినది పూర్తిగా అందకుండానే అవి అంతరించిపోతున్నాయి. ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు మరింత చేరువగా తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో తెలుగుదేశం ప్రభుత్వం మండలిక వ్యవస్థను నెలకొల్పింది. మండల ప్రజాపరిషత్తు, మండల రెవిన్యూ కార్యాలయాలు ఒకే చోట ఉండేటట్టు వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలన్నీ అక్కడ కొలువు దీరేటట్టు చివరికి ప్రభుత్వ, సహకార పరపతి వ్యవస్థలు అక్కడ తమ కార్యాలయాలను నెలకొల్పి చుట్టుప్రక్కలుండే పాతిక ముప్పై గ్రామాల ప్రజలకు అవసరమైన అన్ని సదుపాయాలు సాధ్యమైనంత తొందరగా అందేటట్టు చూడడానికే ఈ వ్యవస్థను తాము ఉద్దేశించామని తెలుగుదేశం ప్రభుత్వం చెప్పకొన్నది. నిజంగా అది మహానిత్యసంకల్పమే. అయితే మొత్తం 1100 మండలాలకు అవసరమైన కార్యాలయభవనాలను, ఇతర మౌలిక సౌకర్యాలను, సిబ్బందిని, సమకూర్చడంలో తెలుగుదేశం ప్రభుత్వం ఘోరంగా విఫలమయింది. అందుచేత మండలాల ద్వారా మంది శ్రేయస్సును సాధించే లక్ష్యం ఆశించిన మేరకు నెరవేరలేదు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మండలాలకు అన్ని హంగులూ కల్పించి వాటి ద్వారా ఆశించిన ప్రయోజనాన్ని ప్రజలకు ప్రసాదించి ఉంటే బాగుండేది. అందుకు బదులుగా మండల వ్యవస్థను వదిలించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక దాని గురించి వగచి ప్రయోజనంలేదు.

ప్రభుత్వ నిర్ణయం ప్రకారం వచ్చే జూలై 1వ తేదీనాటికే రెవిన్యూ మండలాలు రద్దు అవుతాయి. నూతన తాలూకాలు అవతరిస్తాయి. ఎమ్.ఆర్.వో.లు పోయి తహసీల్దార్లు మకుటధారులౌతారు. సమితులు, నియోజకవర్గ స్థాయి పాలనా వ్యవస్థ సంపూర్ణ స్వరూపాన్ని ఖరారు చేసేందుకు ఒక ప్రత్యేక కమిటీని ప్రభుత్వం నియమిస్తున్నది. ఏమైనప్పటికీ మళ్ళీ పంచాయతీ సమితులు అవతరిస్తాయి. స్థానిక సంస్థల మీద రాజకీయమైన పట్టు సంపాదించుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక స్వపరిపాలనా వ్యవస్థలో ఈ మార్పులు తీసుకువస్తున్నాయనే అభిప్రాయం చిరకాలంగా ఉన్నదే. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం సమితులను రద్దుచేసి మండలాలను నెలకొల్పినప్పుడూ, జిల్లా ప్రజాపరిషత్తుల నెత్తిమీద జిల్లా అభివృద్ధి మండలులను రుద్దినప్పుడూ రాజకీయ స్వార్థమే పనిచేసిందనుకొన్నారు. వారికి కలిగే రాజకీయ లాభాలు ఎటువంటివైనప్పటికీ నూతన వ్యవస్థ వల్ల ప్రజలకు అంతో, ఇంతో మేలు కలిగితే అదే పదికోట్లు. అలా కాకుండా పాలకుల రాజకీయ స్వార్థమొక్కటే ఈ మార్పుల పరమార్థమయితే అటువంటి మార్పులకు అవకాశం లేకుండా స్థానిక సంస్థలకు రాజ్యాంగ రక్షణ కల్పించవలసిన అవసరం పెరుగుతుంది.

గ్రామస్థాయిలో రెవిన్యూ విధుల నిర్వహణ కోసం 13,457 మంది గ్రామ పాలనాధికారులను నియమించాలని తీసుకొన్న నిర్ణయం అతి ప్రధానమైనది. గ్రామాధికారుల వ్యవస్థపై గొడ్డలిపేటు వేసిన తెలుగుదేశం ప్రభుత్వానికి ప్రత్యామ్నాయ గ్రామపాలనా వ్యవస్థను నెలకొల్పడం చేత కాలేదు. మొక్కుబడిగా 4,800 మంది విలేజ్ అసిస్టెంట్లను నియమించి చేతులు దులుపుకున్నది. రాష్ట్రంలో 37,600 గ్రామాలు మరో 60 వేల శివారు గ్రామాలు ఉన్నాయి. ఇన్ని గ్రామాల రెవిన్యూ విధుల నిర్వహణ అతి తక్కువ మంది విలేజ్ అసిస్టెంట్లకు అలవికాని పని అయింది. ఫలితంగా కులం సర్టిఫికెట్లు, జనన మరణ ధృవీకరణ పత్రాలు వంటివి పొందడంలో, శిస్తులు, సర్వే నంబర్లు తదితర వివరాలు తెలుసుకోవడంలో గ్రామీణ ప్రజలు అనేక ఇబ్బందులకు గురిఅవుతూ వచ్చారు. గ్రామస్థాయిలో రెవిన్యూ రికార్డుల నిర్వహణ స్తంభించిపోయిందనే చెప్పాలి. ఇది తీవ్రమైన అస్తవ్యస్త పరిస్థితిని సృష్టించింది. ఈ ఇబ్బందిని గుర్తించి డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వం 13,457 మంది గ్రామాధికార్లను నియమించాలని నిర్ణయించడం సంతోషదాయకమైన అంశం. ఇలా నియమించేటప్పుడు అర్హులైన పూర్వపు గ్రామాధికారులకు ప్రాధాన్యం ఇవ్వాలని తీసుకొన్న నిర్ణయం కూడా హర్షించదగినది. తెలుగుదేశం ప్రభుత్వం గ్రామాధికార్ల వ్యవస్థను రద్దు చేసినందువల్ల ఒక వర్గం ప్రజలలో పెల్లుబికిన ఆసంతృప్తి కొంతైనా తొలగడానికి ఇది దోహదపడుతుంది. ఒక్కొక్క గ్రామాధికారికి 600 రూపాయల గౌరవవేతనం ఇవ్వాలనే నిర్ణయమూ లెస్సగా ఉంది. పనిభారం, వారి పనితీరు దృష్టిలో ఉంచుకొని ముందు ముందు తగు సవరణలు చేయవచ్చు. అయితే ఇలా నియమించే గ్రామాధికారులను బదిలీలకు అతీతంగా, స్థిరంగా ఒకే చోట ఉండేట్టు చేయడంవల్ల పూర్వపు గ్రామాధికార్ల వ్యవస్థ మాదిరిగా నూతన వ్యవస్థ కూడా ప్రజాకంటకంగా మారే ప్రమాదం ఉంది. ఈ ప్రమాదాన్ని నిరోధించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. గ్రామాధికారులు గ్రామస్థాయిలో రాజకీయాలను నడిపించే ఘనాపాటీలుగా మారకుండా ప్రజాస్వామిక నీతినియమాలకు కట్టుబడి ప్రజాసేవ చేసే నూతన శక్తిగా వారిని తీర్చి దిద్దవలసిన అవసరం ఎంతైనా ఉంది. పల్లె ప్రజల అమాయకత్వాన్ని సొమ్ము చేసుకొనే ప్యూడల్ తత్వం కొత్త గ్రామాధికార్ల వ్యవస్థలో పునఃప్రవేశించకుండా చూడవలసి ఉంది.

పోతాపం తగ్గుతున్న వృత్తి విద్యా కోర్సులు

దేశంలోని వివిధ సెకండరీ, హయ్యర్ సెకండరీ విద్యాలయాలలో అధ్యయనం చేస్తున్నవారిలో కనీసం 10శాతం మందికి 1990 ఆఖరునాటికి 25శాతం మందికి 1995నాటికి వృత్తి విద్యా కోర్సులను అధ్యయనం చేసుకొనే అవకాశం కలిపించాలని 1986నాటి నూతన విద్యా విధానంలో నిర్దేశించుకోవటం జరిగింది. నిజానికి పాఠశాల స్థాయిలో పూర్తి స్థాయి వృత్తి విద్యను బోధించే పాఠశాలలను ప్రారంభించాలని 1964-66నాటి కొఠారి కమీషన్ నివేదికలో గూడా సూచించటం జరిగింది. కానీ ఆచరణలో ఈ విషయంలో జరిగింది శూన్యమనే చెప్పవచ్చు. దీనికి రెండు కారణాలను పేర్కొనవచ్చు. ఏడవ ప్రణాళికా కాలంలో ప్రత్యేకంగా వృత్తివిద్యా కోర్సుల నిర్వహణకు ఖర్చు పెట్టేందుకు గాను స్వల్పమొత్తాలను కేటాయించడం జరిగింది. అంతేకాకుండా సాధారణ కోర్సులకున్న ఆదరణ వృత్తి విద్యాకోర్సులకు లభించటంలేదు. అందువలన వృత్తివిద్యా కోర్సులలో వివిధ విభాగాలను పునర్ వ్యవస్థీకరించి వీటిని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని గూడా నూతన విద్యా విధాన పత్రం నిర్దేశిస్తూ ఉంది. అయితే పునర్ వ్యవస్థీకరణ అనేది పని అవకాశాలను దృష్టిలో ఉంచుకొని జరగవలసి ఉంది. సాధారణంగా ఉద్యోగ అవకాశాలు ఈ రంగంలో స్వల్పం. ఈ రంగంలో నిరుద్యోగుల సంఖ్య ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగింది. అందువల్ల గ్రామీణ ప్రాంతాలలో పని అవకాశాలు ఎక్కువగా ఉండే రంగాలకు అవసరమయిన కోర్సులను రూపొందించటం ప్రయోజనకరంగా ఉంటుంది.

ఇది ఇలా వుండగా ఆరవ ప్రణాళికాంతానికి వృత్తి విద్యలను ఎంతో కొంత మేరయినా ప్రవేశపెట్టగలిగిన రాష్ట్రాలు కేవలం 10 మాత్రమే ఉండగా 5 కేంద్రపాలిత ప్రాంతాలలో గూడా ఈ కోర్సులను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ రాష్ట్రాలు గూడా +2 స్థాయిలో 2.5 శాతంమందిని మాత్రమే ఈ పరిధిలోకి తీసుకురాగలిగారు. వృత్తి విద్యా కోర్సుల బోధనకు ఈ రాష్ట్రాలలో 16నుంచి 25శాతం సమయాన్ని కేటాయించడం జరిగింది. కాగా ఏడవ ప్రణాళికా కాలంలో మరికొన్ని రాష్ట్రాలు గూడా ఈ పథకాలను చేపట్టాయి. వివిధ రాష్ట్రాలు వాటివాటి స్వంత పథకాలను చేపట్టి వృత్తివిద్యా కోర్సులను అమలుపరుస్తున్నాయి. దేశ వ్యాప్తంగా వివిధ స్థాయిలల్లో వృత్తి విద్యా కోర్సులను ప్రారంభించి అమలు జరపడంలో కేంద్ర విద్యాశాఖ పాత్ర గూడా విస్మరించరానిది. ఇందులో భాగంగా ఈ ప్రణాళికాంతం నాటికి జాతీయ స్థాయిలో కనీసం 5000 పాఠశాలలకు వృత్తివిద్యా కోర్సులను బోధించేందుకవసరమయిన పరికరాలను సరఫరా చేయాలని నిర్దేశించుకోవటం జరిగింది. మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ పరిధిలోని వృత్తి విద్యామండలి ఈ కార్యక్రమాలను పర్యవేక్షించవలానికి ఉద్దేశించబడింది. అనియత విద్యా విభాగాలకు గూడా వీటిని విస్తరించటం, ఎంపిక చేసిన ఇంజనీరింగ్ కళాశాలలు తదితర ఉన్నత స్థాయి సంస్థల్లో పార్ట్ టైమ్ వృత్తి విద్యా కోర్సులను నిర్వహించేందుకు అనుమతించటం వంటివి గూడా ఇందులో ఉన్నాయి.

ఇది ఇలా ఉండగా పాఠశాల స్థాయిలో వృత్తి విద్యను ప్రారంభించిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ గూడా వుంది. 1984-85 విద్యా సంవత్సరంలో ఏడు జిల్లాలలోని 105 పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఈ పథకం మరుసటి సంవత్సరానికి అన్ని జిల్లాలలోని 345 పాఠశాలలకు విస్తరింపజేయటం జరిగింది. రాష్ట్రంలోని సుమారు 5500 పాఠశాలలన్నిటిలోనూ ఈ పథకాన్ని వర్తింపచేయాలంటే 300కోట్ల రూపాయలు ఖర్చు కాగలవని అంచనా వేయబడింది. ప్రారంభదశలో 8వ తరగతిలో ప్రవేశపెట్టబడ్డ ఈ కోర్సు నిర్వహణకు 1984-85 విద్యాసంవత్సరంలో సుమారు కోటి రూపాయల వరకు ఖర్చు చేయటం జరిగింది. ఇందులో వివిధ పాఠశాలలకు అవసరమయిన పరికరాలను సరఫరా చేయటం, పార్ట్ టైమ్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకం వారికి ఓరియంటేషన్ కోర్సుల నిర్వహణ తదితర ఖర్చులన్నీ ఇమిడి ఉన్నాయి. ఒక్కొక్క పాఠశాలలో రెండేసి కోర్సులను ప్రవేశపెట్టటం జరిగింది. పనిభారం ఆధారంగా ఇన్‌స్ట్రక్టర్లకు రెమ్యూనరేషన్‌ను చెల్లించటం జరుగుతూఉంది. వ్యవసాయం, ఆరోగ్యం, చేతివనులు, తదితర విభాగాలకు చెందిన అనేక కోర్సులను ఇందులో చేర్చటం జరిగింది.

అయితే ఈ కోర్సుల నిర్వహణ వలన ఆశించినంత ఫలితాలు ఈ 4,5 సంవత్సరాలలోనూ రాలేదు. ప్రారంభ దశలో నిర్దేశిత విద్యార్హతలు లేకపోయినప్పటికీ పని అనుభవం ఉన్నవారిని బోధకులుగా నియమించటం జరిగింది. అటు తదుపరి విద్యార్హతలు లేనివారిని తొలగించారు. నియమిత చేత నమవ్వటం వల్ల కొన్ని పాఠశాలల్లో ఈ ఖాళీలు భర్తీ కాకపోవటంతో పరికరాలనేకం నిరుపయోగంగా పడివున్నాయి. కొన్ని పాఠశాలల్లో సంవత్సరం పొడవునా బోధకుడు లేకపోయినప్పటికీ పబ్లిక్ పరీక్షలకు ఫీజును చెల్లించి పరీక్షలకు తప్పని సరిగా హాజరు కావలసి వస్తూ ఉందని విద్యార్థులు ఆందోళన చెందుతూ ఉన్నారు. పాఠశాల స్థాయిలో ప్రవేశపెట్టిన వృత్తి విద్యా కోర్సుల కనుబంధమయిన కోర్సులేవీ పాఠశాల విద్యానంతరం పాలిటెక్నిక్ తదితర సంస్థలల్లో లేకపోవటం వల్ల కూడా ఈ పాఠశాల స్థాయి కోర్సుల అధ్యయనం చేసేందుకు విద్యార్థులు ఉత్సాహం చూపించటం లేదు. అయితే ఇక్కడ ఒక విషయం గమనించవలసి ఉంది. వృత్తి విద్యా కోర్సులు ఉద్యోగ సముపార్జన కుద్దేశించినవి మాత్రం కావు. ఆయా వృత్తులను చేపట్టటానికి అవసరమయిన నైపుణ్యాలను అభివృద్ధి పరచడమే వీటి పరమార్థమవ్వటం వల్ల విద్యార్థులు ఈ పథకాన్ని పరయిన దృక్పథంతో అవగాహన చేసుకొని సద్వినియోగపరచుకొనవలసిన అవశ్యకత ఎంతో వుంది. తల్లిదండ్రులు గూడా ఈ విషయంలో తగిన మార్గదర్శనాలి. గతంలో మండల స్థాయిలో ఈ కోర్సుల నిర్వహణకొక వర్క్‌షాపును ప్రారంభించాలనే ప్రతిపాదననుగూడా ప్రభుత్వం చేసింది. ఇందువల్ల ఆయా ప్రాంతాలలోని పాఠశాలన్నిటికీ ప్రయోజనం చేకూరుతుంది. ఏది ఏమయినప్పటికీ అత్యంత ప్రయోజనకరమయిన ఈ పథకాన్ని సక్రమంగా వినియోగించుకోవటం అవసరం.

-మల్లెల సూర్యనారాయణ

గార్దభం గాభరా

గాడిదలకు, తెలివితేటలకు అమడదూరం అన్న సంగతి తెలిసిందే. అదే విషయం ఇటీవల మరింతగా రూడి అయింది పాకిస్తాన్‌లోని ఇస్లామాబాద్‌లో ఒక దుకాణంలో వున్న టపాసుల్ని చూసి అనుకోకుండా ఆహారం దొరికిందని మురిసిపోయి ఒక గాడిద వాటిని గుటుక్కున మింగేసింది అంతవరకు బాగానే వుంది. అలా వూరుకొంటే అది గాడిద ఎలా అవుతుంది చెప్పండి. తాను చేసిన ఘనకార్యాన్ని నలుగురికీ తెలియచేయాలన్న ఉద్దేశంతో కాబోలు ఆ గాడిద పెద్దగా ఓండ్రపెట్టడం మొదలు పెట్టింది. దానితో కడుపులో వున్న టపాసులన్నీ కూడబలుక్కున్నట్టు ఒకే సారి పేలడంతో పాపం ఆ గార్దభం స్పృహతప్పి పడిపోయిందట

మొదటి సినీసంగీత దర్శకురాలు

జద్దన్ బాయి 1935లో తలాష్-ఎ-పాన్ అనే చిత్రాన్ని నిర్మించి, సంగీత దర్శకత్వం కూడా వహించారు. భారతదేశంలో ఒక మహిళ సినిమాకు సంగీతం సమకూర్చడం ఇదే ప్రథమం. ప్రముఖ హిందీ సినీ నటి నర్గిస్ జద్దన్‌బాయి కుమార్తె.

రంజీలో సెంచరీల రికార్డు

రంజీట్రోఫీ క్రికెట్ పోటీల్లో ఎక్కువ సెంచరీలు చేసిన ఘనత బ్రిజేష్ పటేల్‌కు చెందుతుంది. రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీల్లో ఆయన కర్నాటక తరపున ఆడుతూ ఇరవై ఆరు సెంచరీలు సాధించి రికార్డు సృష్టించారు.

అతిపెద్ద ట్రాఫిక్ జామ్

1980లో లియాన్ నుంచి పారిస్‌కు వెళ్లే మార్గంలో మాట డెబ్బై ఆరు కిలో మీటర్ల పొడవున్ ట్రాఫిక్ జామ్ అయింది. ప్రపంచంలో ఇంతవరకు ఇంతపొడవు వాహనాల రాకపోకలు స్తంభించిపోయిన సంఘటన ఇదేనట.

మంచి మాట

శ్రద్ధాళువు, గుణవంతుడు, యశోవంతుడు, ధనికుడునగువాడున్న చోట మాత్రమే గౌరవమునుగాంచును.

-ధమ్మపదము

రాజనగరు-రాజకీయం

రాష్ట్రంలో 12 జిల్లాలు తుఫాన్ బీభత్సాన్ని చవిచూచాయి. కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, ప్రకాశం నెల్లూరు జిల్లాల్లో తుఫాన్ విలయతాండవం చేసింది తుఫాన్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అయింది. వంటడి, పండ్ల తోటలు నాశనమయ్యాయి. వేలాది పూరిళ్లు పెనుగాలికి ఎగిరి పోగా, పెక్కు ఇండ్లు నేలమట్టమయ్యాయి. దాదాపు 40 వేల పశువులు చనిపోయాయి. సుమారు 30 లక్షల కోళ్లు, బాతులు చచ్చిపోయాయి.

గత నూరేళ్లలో వచ్చిన తుఫాన్‌లలో ఇది అత్యంత తీవ్రమయింది. ఇన్ని జిల్లాలు ఎప్పుడూ దెబ్బతినలేదు. తుఫాన్ లోగడ ఒకటి లేదా రెండు జిల్లాలకు పరిమితం అవుతూ వచ్చింది. కాని ఇప్పుడు 12 జిల్లాల్లో 67 లక్షల మంది తుఫాన్ వల్ల నష్టాలకు గురిఅయ్యారు. వేల కోట్ల రూపాయల ఆస్తి నష్టం సంభవించింది. దీనిని తీర్చగల శక్తి ఏ ప్రభుత్వానికి వుండదు. ప్రకృతి చిన్నచూపు చూడడం వల్ల ఈ అధోగతి దాపురించింది.

1892 సంవత్సరం నుండి ఇంతవరకు 98 సంవత్సరాల్లో రాష్ట్రంలో 67 తుఫాన్‌లు వచ్చాయి. అందులో 26 తీవ్రస్థాయిలో వచ్చాయి. మే మాసంలో వచ్చిన వాటిలో ఇది అయిదవది.

1933లో తూర్పుగోదావరి ప్రకాశం జిల్లాల్లోనూ, 1943 శ్రీకాకుళం జిల్లా తీరంలోనూ 1945లో కాకినాడ, మచిలీపట్నం సమీపంలోనూ, 1955లో కళింగపట్నం తీరంలోనూ ఉప్పెనవచ్చింది. 1977లో దివిసీమలో వచ్చిన ఉప్పెన వేలాది ప్రాణాలు బలిగొన్నది. అయితే ఈసారి వచ్చిన తుఫాన్ తీవ్రత గతంలో ఎన్నడూ లేనట్లు వాతావరణ శాస్త్రజ్ఞులు తెలియజేశారు.

అయితే 1990తో ముగిసే దశాబ్దంలో తొమ్మిది తుఫాన్‌లు సంభవించాయి. మెట్ట ప్రాంతాల్లో దుర్భిక్షం, తీర ప్రాంతాల్లో తుఫాన్‌ల వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తీరని నష్టం వాటిల్లుతుంది. అందులో 1987 నుండి వరుసగా వచ్చిన తుఫాన్‌ల వల్ల కోస్తా ప్రాంతం అపార నష్టాలకు గురిఅయింది. ఈ తుఫాన్ మొత్తం కోస్తాజిల్లాలను కాటువేసి, దిక్కుతోచని స్థితిని సృష్టించింది. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో తీసుకున్న జాగ్రత్త చర్యలు వల్ల, జననష్టం అపారంగా జరగకుండా, నివారించేందుకు అవకాశం కలిగింది

తుఫాన్ తాకిడికి గురియైన ప్రాంతాల్లో పౌర జీవనం స్తంభించి పోయింది ఇంతటి పెనుగాలులను ఆంధ్రదేశం ఎన్నడూ చవిచూడలేదు. టెలికమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతినడంతో రాజధానికి సమాచారం అందడం చాల ఆలస్యం అయింది. మృతి చెందిన వారి వివరాలు ఇప్పటికీ అందుతూనే వున్నాయి. అయితే ఇప్పుడు టెలిఫోన్, రవాణా సౌకర్యాలు చాలవరకు పునరుద్ధరించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు కృషి జరుగుతోంది. కనీవినీ ఎరుగని పరిస్థితిని రాష్ట్రం చవిచూసింది.

ఊహించిన విధంగానే తుఫాన్ రాజకీయాలు ప్రారంభమయ్యాయి. తుఫాన్ వచ్చిన వెంటనే ప్రధాన మంత్రి శ్రీ వి.పి. సింగ్ రాష్ట్రానికి వచ్చి, విమానంపై దెబ్బతిన్న ప్రాంతాలను చూచి వెళ్లారు. 9వ ఆర్థిక కమిషన్ ప్రకారం ప్రకృతి విపత్తులకు కేంద్రయిచ్చే సహాయాన్ని వెంటనే విడుదల చేయడానికి కూడా ప్రధానమంత్రి ఆదేశించి, తుఫాన్ బాధితులపట్ల సానుభూతిని ప్రకటించి, ధైర్యాన్ని ప్రదర్శించారు. రెండవ దఫా కూడా ప్రధానమంత్రి ఇప్పుడు రాష్ట్రాన్ని సందర్శించారు.

ప్రధాని మొదటి విడత పర్యటన దాదాపు సాఫీగా, సజావుగానే జరిగింది. ప్రధాన మంత్రి పర్యటనలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావుకు అధిక ప్రాధాన్యత లభించింది. ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి తుఫాన్ వచ్చినప్పటినుండి తుఫాన్ దెబ్బతిన్న ప్రాంతాలను పలుసార్లు చుట్టుముట్టి వచ్చారు. సహాయ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలుజరగడానికి డాక్టర్ చెన్నారెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పర్యవేక్షణ చేయడం ముదావహం. డాక్టర్ చెన్నారెడ్డి ప్రధాన మంత్రి తక్షణ సహాయం ప్రకటించడం పట్ల హర్షం వెలిబుచ్చారు.

తుఫాన్ బాధితులను ఆదుకోవడం, పునరావాస కార్యక్రమాలు సమర్థంగా అమలుపరచడానికి, పార్టీ భేదాలు విస్మరించి పని చేయాలని తొలుత ఉద్బోధించిన అందరూ ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం నాయకులు పాలక పక్షమైన కాంగ్రెస్ నాయకుల మధ్య పరస్పర దూషణల పర్వం ప్రారంభమయింది.

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావు విమర్శలతో గళం ఎత్తినారికి, కాంగ్రెస్ వారు ప్రతివిమర్శలు ప్రారంభించారు.

బాధితులను ఆదుకోని, రాష్ట్ర ఆర్థికస్థితి మంచి మార్గంలో తిరిగి పడిపించడానికి కృషిచేయవలసిన తరుణంలో రాజకీయ నాయకులు పరస్పర దూషణలకు దిగడం విచారకరం. నిష్పక్షపాతంగా వుండేవారెవరూ ఇటువంటి పద్ధతులను హర్షించరు. అభినందించరు. ఇటువంటి ప్రకటనలను చేసేవారిని ప్రజలు కూడా ఒక కంట కనిపెడతారు. ఈ విమర్శలలో ఔచిత్యం, సందర్భంగాని వుండవని వీరు చెప్పనక్కర లేదు. వ్యక్తులు చులకన పాలవడానికి మాత్రమే ఇవి తోడ్పడతాయి.

తుఫాను బాధితుల ఆర్తనాదాలను విని, వారికి చేయూత యివ్వడం, ప్రజా సేవలో నిమగ్నమైన రాజకీయవేత్తలు తక్షణం చేయవలసిన పనిలో లోపాలు జరిగితే వాటిని సరిదిద్దడానికి, దిద్దింపడానికి కృషి చేయవలసిన తరుణమిది. బాధితులకు తక్షణం సహాయం అందజేయవలసిన బాధ్యత పాలక పక్షానికే గాక, ప్రతిపక్షాలకు కూడా వుందనే విషయం గమనించవలసి వుంది. అయితే సీ.పీ.ఐ., సీ.పీ.ఎం., జనతాదల్, బి.జె.పి. వంటి పార్టీలు విమర్శల పర్వంలో ప్రవేశించకపోవడం ప్రశంసనీయం.

ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఈ సందర్భంలో ఎవరినీ పల్లెత్తుమాట అనకుడా, కార్యక్రమాల పర్యవేక్షణలో కాలాన్ని వినియోగించడం ఆలాగపాలనా భద్రతకు మరొక మచ్చుతునకగా చెప్పవచ్చు.

సహాయమే నేటి కర్తవ్యం

దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థ నుండి ప్రజలు గట్టెక్కడానికి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవడం అవసరం. ప్రస్తుతం ఏర్పడిన విపత్తును కేంద్ర ప్రభుత్వం సామాన్యమైనదిగా పరిగణించకూడదు. సుమారు 67 లక్షల మందికి కలిగిన అపారనష్టాన్ని భర్తీ చేయడం రాష్ట్ర ప్రభుత్వం వల్ల అయ్యే పనికాదు.

కేంద్ర పరిశీలక బృందం కూడా పరిస్థితి పట్ల సానుభూతిని వ్యక్తపరచింది. వీరి నివేదిక ఇంకా కేంద్ర ప్రభుత్వానికి అందవలసి వుంది. మామూలు నిబంధనలను ప్రక్కన పెట్టి కేంద్రం భారీఎత్తున సహాయం అందిస్తే, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తిరిగి సక్రమ మార్గంలో పడుతుంది.

తీర ప్రాంతంలో తుఫాన్ షెల్టర్లు, పక్కా ఇళ్లు ఈ తుఫాన్ సమయంలో ప్రజలకు చాల ఉపయోగపడ్డాయి.

తుఫాన్ షెల్టర్లు విరివిగా నిర్మించడం, ప్రత్యేక గృహ నిర్మాణ పథకాలు చేపట్టడం ద్వారా, పూరిళ్ళ స్థానే అధిక సంఖ్యలో పక్కా ఇళ్ళు నిర్మించడం యుద్ధ ప్రాతిపదికతో చేపట్టాలి.

చేనేత కార్మికులు, చేతి వృత్తులవారు తుఫాన్ వల్ల తీవ్రంగా నష్టపోయిన వారి వృత్తులు కొనసాగించుకోడానికి సబ్సిడీపై కార్యక్రమాలు అమలు చేయాలి. రైతులకు రుణాలు, పన్నులు వాయిదా వేయడంగాక, మాఫీ చేయడానికి చర్యలు తీసుకోవాలి.

కోస్తా జిల్లాలో మురుగుకాల్వల మరమ్మతులకు, పునర్నిర్మాణానికి మిత్రా కమిటీ సిఫార్సులు అమలుచేస్తే, తుఫాన్‌లు వచ్చినప్పుడు సంభవించే నష్టాన్ని చాల వరకు తగ్గించవచ్చు. వ్యవస్థ చక్కదిద్దడానికి ప్రపంచ బాంకు వంటి ఆర్థిక సంస్థల నుండి ఉదారంగా రుణ సదుపాయం లభింపచేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం తోడ్పాటు అందించవలసి వుంటుంది

బాధితులకు రుణ సదుపాయం అందించడానికి పరపతి నిబంధనలు సడలించవలసి వుంటుంది. రైతాంగానికి కలిగిన నష్టం రూ. 1500 కోట్లకు పైగా వుండగలదని ప్రాథమిక అంచనాలు తెలుపుతున్నాయి. దాని ప్రభావం యావత్తు రాష్ట్రం పైనేగాక, యావత్ దేశం పైనే వుంటుంది. అందువల్ల ఇది జాతీయ విపత్తుగా పరిగణించడం సముచితమే అవుతుంది.

కోస్తా జిల్లాల్లో మామూలు పరిస్థితులు నిర్మించడానికి ఇంకా చాలా కాలం పడుతుంది. తుఫాన్ వల్ల అంటు వ్యాధులు వ్రబ్బే ప్రమాదం వుంది. అంటు వ్యాధుల నిరోధానికి తక్షణ చర్యలు తీసుకోవాలి.

కనీవినీ ఎరుగని విపత్తు ఏర్పడడంతో రాష్ట్ర ప్రజలయావత్తు ఎలిగిపోయింది అర్తులను ఆదుకోడానికి అందరూ నడుం బిగించారు ముఖ్యమంత్రి సహాయనిధికి, ప్రధాన మంత్రి సహాయ నిధికి విరాళాలు ఇస్తున్నారు. అనేక సంస్థలు విరాళాలూ, వస్తువులూ, బట్టలు సేకరణకు ఉద్యమించాయి.

బాధితులను ఆదుకోవడంపైన అందరి కళ్లూ నిమగ్నం కావలసిన సమయమిది. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆశిద్దాము

ఎస్. పాపయ్యశాస్త్రి.

పొగమేడలు కట్టొద్దు!

"కేవ్యాక్కుల్ఖాం"తో "పొగ త్రాగనివాడు దున్నపోతై పుట్టుగల్" అంటారు గిరీశం. ఈ గిరీశం శిష్యులం భారతదేశంలో సిటా 8వేల కోట్ల సిగరెట్లూ, 10వేల కోట్ల బీ

నేరుగా నిధులివ్వండి: డేగా

నెల్లూరు, మే 19 (నవ వార్త) నెల్లూరు జిల్లాలో అతివృష్టి, అనావృష్టి కారణంగా ప్రజలు ఇక్కట్లకు గురి అవుతున్న సమయంలో సహాయ పనుల కోసం ప్రభుత్వం మంజూరు చేసే నిధుల్ని నేరుగా జిల్లా ప్రజాపరిషత్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగానికి విడుదల చేయటం వల్ల జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో సహాయక కార్యక్రమాలు చేపట్టడానికి వీలుంటుందని జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ నరశింహారెడ్డి అన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

ప్రభుత్వం విడుదల చేసే నిధులు కలెక్టర్ల ఆధీనంలో వుండటం వలన సహాయక కార్యక్రమాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, కరువు నిధుల క్రింద విడుదల చేసిన దాదాపు 2కోట్ల రూపాయల్లో జిల్లా ప్రజాపరిషత్‌కు అవసర మయ్యే నిధులు చెందకపోవటంతో కొన్ని ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొనే నీటి ఎద్దడి నివారించలేకపోయారుని ఆయన అన్నారు. అతి వృష్టి అనావృష్టిలో భాగంగా జిల్లాలో ప్రతి ఏడాది కరువు విలయతాండవం చేయటం, జరుగుతోంది అలాగే ప్రతి ఏడాది తుఫాన్ బీభత్సాన్ని సృష్టించడం జరుగుతూ జిల్లా ప్రజానీకానికి తీవ్రనష్టం వాటిల్లుతుంది. ప్రభుత్వం దుర్భిక్ష జిల్లాగా నెల్లూరు జిల్లాను 'మోడల్ జిల్లా' జాబితాలో చేర్చాలని ఆయన కోరారు.

మండలంలో 600 ఇళ్ళు కూలిపోయి ఎంతోమంది నిరాశ్రయులయ్యారని, 7275 ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని మండల అధ్యక్షుడు శ్రీ టి. రమణయ్య పేర్కొన్నారు

నెల్లూరు జిల్లాను తుఫాను పీడిత ప్రాంతం క్రింద ప్రకటించి శిస్తు వసూళ్ళు వాయిదావేసారని, దెబ్బతిన్న పంటలు అంచనాలు సిద్ధం అయిన తరువాత తగు పరిహారం నిబంధనల మేరకు అందించడం జరుగుతుందని నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ కిశోర్ తెలియజేసారు.

సమావేశంలో పాల్గొన్న రావూరు శాసనసభ్యుడు శ్రీ నువ్వుల వెంకటరత్నంనాయుడు, సర్వేపల్లి శాసనసభ్యుడు శ్రీ సి పి శేషారెడ్డి తుఫాను కారణంగా దెబ్బతిన్న రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గ్రామసర్పంచ్‌లు తమ గ్రామాల్లో తుఫాను కారణంగా జరిగిన నష్టాన్ని తెలియపరిచారు

ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు రైతు లవద్ద నుండి కొనుగోలు చేయాలని తీర్మానించింది రుణాల్ని, శిస్తుల్ని రద్దు చేయాలని, రైతులకు అవసరమైన విత్తనాల్ని సరఫరా చెయ్యాలని, వ్యవసాయానికి కావలసిన పురుగు మందులు ప్రభుత్వం ఉచితంగా రైతులకు సరఫరా చేయాలని, నష్టపోయిన గీత, చేనేత కార్మికుల్ని ఆదుకోవాలని, పంటల భీమా పథకం ప్రవేశపెట్టాలని, కోళ్ళఫారాలకు నష్టపరిహారం చెల్లించాలని, దెబ్బతిన్న పాఠశాలల భవనాల మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని, రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సమావేశం తీర్మానించింది.

సాయం పనులు ముమ్మరంగా చేయండి

ఒంగోలు, మే 19 (నవవార్త): ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి ప్రకాశంజిల్లా పర్యటించిన తర్వాత ఇచ్చిన ఆదేశాలమేరకు తుఫాను సహాయకార్యక్రమాలు ముమ్మరంగా అమలు జరపమని జిల్లా కలెక్టర్ శ్రీ పి అబ్బన్న జిల్లా అధికారులను ఆదేశించారు. సహాయక బృందాలు మరుగ్గా పనిచేయాలనికోరారు వివిధ మండలాల్లో సహాయ కార్యక్రమాల అమలు తీరును మండల అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. నిత్యావసర వస్తువులైన కిరోసిన్, బియ్యం వెంటనే బాధితులకు పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టరు శ్రీ ఎ ఆర్. సుబ్బుమార్ ఎం. ఆర్ ఓ లను ఆదేశించారు.

సర్పంచ్‌ల నిరసన

ప్రకాశంజిల్లా నాగులుప్పలపాడుమండలంలో తుఫాను పీడిత సహాయ కార్యక్రమాలు అందించటంలో అధికారులు విఫలమైనారని, ఫలితంగా ప్రజలగోడుపినే వారు లేకుండా పోయారని ఉప్పగుండూరు, మట్టిగుండు గ్రామసర్పంచ్‌లు శ్రీ మాదాసు కృష్ణమూర్తి శ్రీ హేమరేష, తమ నిరసన తెలియజేసారు.

దశాబ్దం గడిచినా... తేలని కుంభకోణం

వెంకటగిరి, మే 19 (నవవార్త): 1978-79 సంవత్సరంలో సంభవించిన వెనుతుఫాను వల్ల నష్టపోయిన వెంకటగిరి బాధితుల సహాయార్థం రెడ్‌క్రాస్ సంస్థ నెల్లూరుశాఖకు రు. 30 వేల విలువగల రగ్గులు, గుడ్డలు ఇచ్చారు. దీనిగురించి ఒక జాబితాను తయారుచేసారు. కాని రగ్గులు, గుడ్డలు పంపిణీ కాలేదు.

కాని కథ తారుమారయింది. రు. 30 వేల విలువచేసే రగ్గులు ఒకరాత్రి సమితి కార్యాలయం నుండి లారీలో రవాణా చేయబడ్డాయి. సమితి సిబ్బంది రగ్గులను దొంగతనంగా రవాణా చేసిన విషయం గుట్టురట్టు అయింది ఈ కేసు విచారణ వెంకటగిరి తాసిల్‌దారుకు అప్పగించబడి, తరువాత జిల్లా పరిషత్ అధికారులకు అప్పగించారు. కాని సంవత్సరాలు గడచినా అధికారులు ఈ కేసును తేల్చలేకపోయారు ఈ విషయాన్ని ఆంధ్రపత్రికలో ప్రచురించడంతో ప్రభుత్వ దృష్టికి వెళ్ళింది. ఈ విషయం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంత్రుల దృష్టికి, ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్. దృష్టికి తీసుకు వెళ్ళినా ఫలితం నిండుసున్నా. ఇటీవల జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మళ్ళీ ఈ విషయాన్ని పత్రికల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కాని ఇంతవరకు అధికారులు ఎవరు పట్టించుకోవటంలేదు.

ఈ కేసు దశాబ్దం కాలం గడచిన ఇంతవరకు రగ్గుల కుంభకోణంపై విచారణ చేపట్టకపోవడం చాల విచారకరమైన విషయం. దీన్నిబట్టి చూస్తే ప్రభుత్వం పరోక్షంగా అవినీతిని ప్రోత్సహిస్తుందనటం చెప్పక తప్పదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ కేసు విచారణ చేపట్టి దోషులపై తగిన చర్యలు తీసుకోవాలి.

జిల్లా కలెక్టర్ పర్యటన

నెల్లూరు, మే 19 (నవవార్త): తుఫాన్‌వల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో నెల్లూరుజిల్లా కలెక్టర్ శ్రీ కె. రాజు పర్యటిస్తున్నారు. అధికారిక బృందాలు తమ అంచనాలను సిద్ధం చేస్తున్నా, జిల్లా కలెక్టర్ స్వయంగా వివిధ ప్రాంతాల్లో దెబ్బతిన్న రైతుల్ని పరామర్శిస్తూ నష్టం వివరాలు తెలుసుకొంటున్నారు. అలాగే తీర ప్రాంతాల్లోను బాధితుల్ని కలుసుకొని వారినష్టాన్ని పరిశీలిస్తున్నారు. భారీ వర్షాల కారణంగా తడిసిపోయిన ధాన్యం కుప్పల్ని, తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్నారు. జిల్లా కలెక్టర్ కావలి, అల్లూరు, ముత్తుకూరు, కోవూరు తదితర మండలాలు పర్యటించారు.

బాంబులతో దోపిడీదారుల బీభత్సం

నెల్లూరు, మే 19 (నవవార్త) నెల్లూరుజిల్లాలోని చిత్తామూర్ మండల పరిధిలోగల మల్లం గ్రామంలో బుధవారం అర్ధరాత్రి కొంతమంది దుండగులు బాంబులతో మాజీ సమితి అధ్యక్షుడి ఇంటిపై దాడిచేసి భయానక వాతావరణం సృష్టించారు.

దుండగులు దోపిడీ చేయడానికి వచ్చి ఇద్దరు మహిళవద్ద 30 వేల రూపాయల విలువజేసే బంగారు నగలు దోచుకున్నారు. మాజీ సమితి అధ్యక్షుడైన కుమారస్వామి ఇంటికి దోపిడీ చేయడానికి వచ్చిన దోపిడీ దొంగలు ఆ ఇంటిలోని ఇద్దరు మహిళలు రాత్రి సమయంలో బహిర్భూమికిపోయి ఇంటికి తిరిగి వస్తుండగా వారిని అనుసరించి ఇంటిలోకి ప్రవేశించారు.

ఇంటిలోకి ప్రవేశించిన ఆరుగురు దుండగులు కత్తులతో ఆ ఇద్దరు మహిళలను బెదిరించి వారివద్దనున్న నగలు దోచుకున్నారు. ఆ ఇద్దరు మహిళలను దోచుకొంటున్న అలికిడి విన్న ప్రక్కగదిలో నిద్రిస్తున్నవారు లేచి పెద్దగా కేకలు వేయటంతో దుండగులు ఒక నాటు బాంబుపేసి భయానక వాతావరణం సృష్టించారు. మరో బాంబును ఆరుబయట విసిరివేసి దుండగులు పరారైపోయారు.

ఆరుబయట వేసిన బాంబు ప్రేలకపోవటంతో ఆ బాంబు నోటవెట్టుకున్న ఒక పంది బాంబు ప్రేలి అక్కడికక్కడే మృతిచెందింది.

దోపిడీదారులు బాంబులతో బీభత్సం సృష్టించివెళ్లిన సమాచారం తెలుసుకున్న సూళ్ళూరుపేట సి.ఐ. శ్రీ వెంకటేశ్వరెడ్డి మల్లం గ్రామాన్ని గురువారం సందర్శించారు.

చిత్తమూర్ ఎస్ ఐ శ్రీ రమణయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు

జిల్లాలోని ఎ ఎస్ పేట మండల పరిధిలోని కావలి, ఎడవల్లి గ్రామాలలోను, గూడూరు సమీపంలోని మల్లం గ్రామంలోనూ ఒకే రోజు గతంలో ఎన్నడూ లేనివిధంగా దోపిడీదారులు బాంబులు ఉపయోగించి దోపిడీ చేయటంపట్ల జిల్లా ప్రజలు భయభ్రాంతులై ఉన్నారు

జిల్లాలో గత కొన్ని నెలలకాలంలో పలు దోపిడీలు జరిగినా బాంబులు ఉపయోగించిన సంఘటన జరగలేదు ఆ దోపిడీలకు పాల్పడిన అసలు దొంగలను, పోలీసులు ఇప్పటివరకు పట్టుకున్న దాఖలాలులేవని బహిర్గతం చేయని పోలీసువర్గాల ప్రకటనలను బట్టి తెలుస్తోంది.

జిల్లాలోని ప్రజలు బాంబులతో దోపిడీ వార్తతో ఎక్కడ ఏమి జరుగుతుందోనని భీతిల్లిపోతున్నారు

రైలుఢీ:మహిళమృతి

వెంకటగిరి, మే 19 (నవవార్త) నెల్లూరుజిల్లా కోవూరు సమీపంలో పడుగుపాడు ఉత్తర రైల్వే క్యాబిన్‌వద్దగల డౌటర్ సిగ్నల్ పాయింటువద్ద ఒక మహిళను రైలు ఢీకొనటంతో ఆమె మరణించినట్లు తెలిపారు.

మరణించిన మహిళ కోవూరులోని శాంతినగర్‌కు చెందినవారని తెలిపారు.

తుఫానువల్ల గూడూరు మున్సిపాలిటీకి 64లక్షలనష్టం

గూడూరు, మే 19 (నవవార్త) : ఇటీవల కురిసిన భారీవర్షాలకు, వీచిన వెనుగాలులకు గూడూరు మునిసిపాలిటీకి 64.16 లక్షల రూపాయల మేరకు ఆస్తి నష్టం సంభవించినదని మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సిహెచ్ పద్మావతి తెలిపారు ఆ మేరకు ఆస్తి నష్టం వివరాలను జిల్లా కలెక్టర్‌కు తెలిపామని ఆమె చెప్పారు.

పట్టణంలో వివిధ ప్రాంతాలకు చెందిన 15 రోడ్లు, వాటర్‌వర్క్స్ ప్రాంతంలో షెడ్లు మరమ్మత్తులు చేసేందుకు 38 2 లక్షల రూపాయలు అవసరమని, పట్టణంలో వివిధ ప్రాంతాలలో దెబ్బతిన్న మురుగు కాల్వలను మరమ్మత్తు చేసేందుకు 16 లక్షలు పాఠశాల మరమ్మత్తులకు 3 లక్షలు, విద్యుత్ దీపాలకు 4 లక్షలు, నీటి సరఫరా పనులకు 2,90,00 రూపాయలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు ఆమె తెలిపారు.

కౌన్సిలర్ పదవికి ఉప ఎన్నిక

నెల్లూరు, మే 19 (నవవార్త) నెల్లూరు మున్సిపాలిటీ 5వ వార్డు కౌన్సిలర్ శ్రీ సి.హెచ్. శ్రీమన్నారాయణ తన కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయడంతో, కౌన్సిలర్ పదవికి ఉప ఎన్నిక జరుగుతుందని నెల్లూరు మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎస్.ఎ. సత్తార్ తెలిపారు.

తుఫానులో గాయపడిన బాలుడు మృతి

చీరాల, మే 19 (నవవార్త): ఇటీవల సంభవించిన తుఫానులో గాయపడిన తన్నీరు అంకమ్మారావు (10) స్థానిక ప్రైవేటు ఆస్పత్రిలో మరణించినట్లు తెలిసింది.

తుఫాను సమయంలో చెట్టు విరిగి పడటం వలన ఆ బాలుని కాళ్ళు విరిగిపోయాయి. వేదవాడయిన ఆ పిల్లవాని తండ్రి రెవిన్యూ అధికారులకు మొరపెట్టుకున్నా వారెటువంటి సహాయం అందించలేదని, సకాలంలో సరైన వైద్యం చేయించనందున పిల్లవాడు మరణించాడని బాలుడు తండ్రి ఆరోపించాడు.

కాగా తుఫాను సమయంలో తీవ్రంగా గాయపడిన మరో 4గురు వ్యక్తులు ఆస్పత్రులలో కోలుకుంటున్నారు వారికి కూడా ప్రభుత్వం ఎటువంటి సహాయం ప్రకటించలేదు.

నీటి పథకానికి నిధులు మంజూరు

కందుకూరు, మే 19 (నవవార్త): కందుకూరు డివిజను పొన్నలూరు మండలంలో గ్రామీణ మంచినీటి సరఫరా పథకంక్రింద 1987-88 నుండి 1989-90 వరకు 9 గ్రామాలకు రక్షిత మంచినీటి పదవానికి 44 లక్షల 35 వేల రూపాయలు మంజూరైనట్లు ఇన్‌ఛార్జి మండల అభివృద్ధి అధికారి శ్రీ రావెల నారయ్య తెలిపారు.

మిల్లులపై దాడి: బస్తాలు స్వాధీనం

వెంకటగిరి, మే 19 (నవవార్త): నెల్లూరు జిల్లా మండల కేంద్రమైన మనుబోలులోని రెండు రైసుమిల్లులపై విజిలెన్స్ అధికారులు దాడిచేసి, మిల్లు యజమానులు శ్రీ టి. రామప్రసాదరావు, శ్రీ పి. రామచంద్ర రెడ్డిలను అరెస్టు చేసారు. నిషేధించిన వేళలలో రైసు మిల్లు నడుపుతున్నందుకు, ధాన్యాన్ని నిలవచేసినందుకు వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. మిల్లులనుండి రు 45 వేల విలువచేసే బియ్యం బస్తాలు స్వాధీనం చేసుకొన్నారు.

నష్టపోయినవారికి సహాయపడండి

వెంకటగిరి, మే 19 (నవవార్త) · ఇటీవల సంభవించిన తుఫాను కారణంగా నెల్లూరుజిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలోని అనంతసాగరం చెఱువుక్రింద 1000 ఎకరాలలో వరిపంటకు నష్టంవాటిల్లింది పంట నష్టం 50 లక్షల రూపాయలుగా అంచనా వేయటం జరిగిందని ఆత్మకూరు శాసనసభ్యులు డా.బి. సుందరరామిరెడ్డి తెలియజేశారు

అనంతసాగరం బెడుసుపల్లి పాతదేవాలయపల్లి గ్రామాలలో వరికుప్పలు నీటిలో మునిగి తడిసిపోయాయని నష్టపోయినవారికి ఆర్థిక సహాయం అందజేయాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

హత్యకు ఖండన

గూడూరు, మే 19 (నవవార్త) రోజు రోజుకు పెరుగుతున్న అలిభారత విద్యార్థి పరిషత్ గూండాయిజాన్ని వెంటనే అరికట్టాలని గూడూరు పట్టణ ఎస్ ఎస్ యు ఐ కార్యదర్శి టి.ఎస్. దేవకుమార్ నేడొక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కావలిలో ఎ బి వి.పి కార్యకర్తలు ఎస్. ఎస్ యు ఐ నేత మల్లె ఉదయకుమార్‌ను హత్యచేయడాన్ని ఆయన ఖండించారు ఆ సంఘటనకు చాదస్తులయిన నిందితులను వెంటనే శిక్షించాలని లేకపోతే ఎస్.ఎస్ యు ఐ విభాగం పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమం చేపట్టవలసివస్తుందని దేవకుమార్ హెచ్చరించారు.



పొన్నూరు పాతబస్టాండ్ వద్ద గల విద్యుత్ ట్రాన్స్‌ఫారమ్ గల ప్రాంతం అంతా చెత్తాచెదారాలతో నిండి వుంది 3, 23 వార్డుల కౌన్సిలర్ల భవనాల ఎదుటకూడా ఇలాగే చెత్త పేరుకుపోయి ఉండటం గమనార్హం.

ప్రకాశంజిల్లాలో 48 మంది మృతి

శింగరాయకొండ, మే 19 (నవవార్త) ప్రకాశం జిల్లా కలెక్టరు శ్రీ పి అబ్బన్న సింగరాయకొండ పరిసర ప్రాంతాలలో తుఫాన్ దెబ్బతిన్న గ్రామాలను సందర్శించడానికి వచ్చిన సందర్భంలో సింగరాయకొండలో విలేఖరులతో మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో తుఫాన్ వాతబడి 48 మంది మృతి చెందారని, తక్కువ ధరకు తుఫాన్ ప్రాంతాల్లో బియ్యం సరఫరా చేయటం జరుగుతుందని తెలియజేశారు.

జిల్లాలోని దాదాపు 15 ట్రేడింగ్ రైస్ మిల్లుల ద్వారా బియ్యం, 1 కె. జి. 3-50 పైసలకు సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకొనుటకు కృషి చేయుచున్నట్లుగా ఆయన చెప్పారు యీ జిల్లాలో తుఫాన్‌వల్ల దాదాపు 34 కోట్ల రూపాయలు మేరకు నష్టం సంభవించినట్లుగా కలెక్టరు తెలియజేశారు.

సింగరాయకొండ ప్రాంతంలో కిరోసిన్ కొరత లేకుండా చేసేందుకుగాను అదనంగా సరఫరా చేయవలసినదిగా ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన చెప్పారు.

తుఫానుకు గృహాలు పడిపోయినవారికి 1 కె.జి. చొప్పున పామాయిల్ సరఫరా చేసేందుకు తాను 100 టన్నులు యిచ్చినట్లుగా ఆయన అన్నారు. కలెక్టరుచే జరిగిన యీ సమావేశంలో స్పెషల్ ఆఫీసరు శ్రీ రఘోత్తమరావు, జాయింట్ కలెక్టరు శ్రీ సుకుమార్, కందుకూరు సబ్ కలెక్టరు శ్రీ బి. సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

నెల్లూరుజిల్లాకు 20 కోట్లునష్టం

గూడూరు, మే 19 (నవవార్త) · బంగాళాఖాతంలో ఇటీవల ఏర్పడిన వాయుగుండం ఫలితంగా కురిసిన వర్షాలకు, వీచిన గాలులకు నెల్లూరు జిల్లాలో ఇరవై కోట్ల రూపాయల మేరకు పంట నష్టం సంభవించిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి చెల్లడించారు. గూడూరు డివిజన్‌లో జరిపిన పర్యటన సందర్భంగా స్థానిక

ఎన్. జనార్ధనరెడ్డి

ఆర్ అండ్ బి అతిథి గృహంలో జరిగిన విలేఖరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు.

సూళ్ళూరుపేట మండలంలో కోసి వుంచిన 600 ఎకరాల్లోని ధాన్యం తడిసి మొలకెత్తడం తాను చూశానని మంత్రి చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కుప్పలు తడిసి, ధాన్యం రంగు మారాయన్నారు జిల్లాలోని 1800 ఎకరాల్లోని అరటి తోటలకు, 500 ఎకరాల్లోని తమలపాకులు తోటలకు నిమ్మ, మామిడి తోటలకు అపార నష్టం కల్గిందని ఆయన చెప్పారు.

గూడూరు డివిజన్‌లో జరిగిన నష్టాల పరిశీలన కోసం గూడూరుకు విచ్చేసిన మంత్రి శ్రీ జనార్ధనరెడ్డికి ఈ ప్రాంతంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఆయనను కలసి తమ బాధలు విన్నవించుకున్నారు పొరిజనవాడకు చెందిన బండి కంచయ్య అనే వ్యక్తి వర్షాలకు ఈ నెల 8న మృతి చెందాడని అతనికి తగిన ఆర్థిక సాయం అందించాలని మృతుని కుటుంబీకులు మంత్రిని కోరాగా అందుకు మంత్రి తగిన ఆర్థిక సాయం అందించాలని అక్కడేవున్న జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి ప్రీతి సుదాన్‌ను ఆదేశించారు.

అనంతరం రాష్ట్రంలోని తుఫాను బాధితులను ఆదుకోవడంకోసం ఇక్కడి పెట్రోల్ రామిరెడ్డి క్లబ్ కార్యదర్శి శ్రీ కె. వెంకటకృష్ణారెడ్డి, కోశాధికారి బి. ప్రభాకరరావులు 2,116 రూపాయలు విలువైన చెక్కును మంత్రికి అందజేశారు. మంత్రితోపాటు స్థానిక శాసన సభ్యులు శ్రీ ఎర్రా ప్రకాశరావు, మాజీ మంత్రి ఎ. సంజీవరెడ్డి, మాజీ శాసన మండలి సభ్యుడు శ్రీ వి. రామచంద్రారెడ్డి, డివిజన్ కాంగ్రెస్ నాయకులు సి.వి. నాయుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, రోటరీ క్లబ్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ ఎల్లసిరి గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అక్రమంగా రవాణా చేస్తున్న ధాన్యం లారీ పట్టివేత

వెంకటగిరి, మే 19 (నవవార్త) · నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేట మండలం పునూక గ్రామంవద్ద వరదయ్యపాళెం నుండి తమిళనాడుకు అక్రమంగా లారీలో రవాణా చేస్తున్న 54 బస్తాల ధాన్యాన్ని బుధవారంనాడు సూళ్ళూరుపేట సి.ఐ శ్రీ టి వెంకటేశ్వరరావు పట్టుకొని ధాన్యంతోపాటు లారీని స్వాధీనం చేసుకున్నారు దాన్యం విలువ సుమారు 10 వేలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

కిలోరెండురూపాయల బియ్యం పథకాన్ని నీరుకార్చవద్దు

ఉదయగిరి, మే 19 (నవవార్త) బోగస్‌కార్డుల పేరిట రాష్ట్ర ప్రభుత్వం కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తోందని సీతారాంపురం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు శ్రీ కె వెంకటసుబ్బమ్మ విమర్శించారు

ఏ నివాసులు లేని సీతారాంపురం మండల ప్రజలు గొత్తెలు, మేకలు తదితర పశువులపై ఆధారపడి జీవనం సాగిస్తూంటారని, ప్రస్తుత ప్రభుత్వం గొత్తెలు, పాడి పశువులు కలిగివున్నప్పటికీ కార్డులను రద్దు చేస్తూ పేద ప్రజలకు తిండి గింజలు లేకుండా చేస్తోందని ఆమె విమర్శించారు

పట్టుబడ్డ పట్టుచీర దొంగ

తెనాలి, మే 19 (నవవార్త) . గురువారం రాత్రి స్థానిక నన్న పనేని కళ్యాణమండపంలో వివాహం జరిగే సమయంలో పోరశిభామణులిరువురు పేడపైన అడవారికి విడిదిగా ఇచ్చిన ఒక గదిలోదిలోకి ప్రవేశించి ఒక డివయసు స్త్రీని పట్టుచీర చిప్పించి చెవిసగలు పట్సులో డబ్బు దొంగిలించి పట్టుచడిపి పుదంతం తెలియచప్పిందిగత రాత్రి ఒక అధికారి కూతురు పెళ్లిసందర్భంగా అందరూ పెళ్లి సందడిలో వుంటే, నందులపేటకు చెందిన ఇద్దరు 20 సంవత్సరముల యువకులు పేడపై గదిలోకి వెళ్లి అక్కడ గదిలోకి ఏదో పనిపై వచ్చిన ఓస్త్రీకి కత్తి చూపి డబ్బులు నగలు ఎక్కడున్నాయని అడగగా ఆవిడ నాకేమీ తెలియదు నేను పెళ్లికి వచ్చానని చెప్పడంతో పీట గ్గర డబ్బెంత వున్నదని అడిగి ఆవిడ దగ్గర వున్న రు 250 నగదు, చెవి కమ్మలు తీసుకోవడమే కాకుండా ఆమె వంటినున్న పట్టుచీర చిప్పి ఇవ్వమనడంతో ఆమె ఎట్లా అని అడిగితే చీరె మార్చుకొని యివ్వు అని బెదిరించి ఆమె చీర మార్చి ఇవ్వగా ఆ పట్టుచీర తీసుకొని క్రిందకు దిగివెళ్తుండగా ఆమె దొంగ దొంగ అని అరవడంతో మెట్ల మీద వున్న ఒక వ్యక్తి అడ్డగించబోగా కత్తి చూపించి దారిద్వమని బెదిరిస్తుండటం గమనించి పైనవడుకని నిద్రిస్తున్న ఒక బంధువు లేచి ఆ దొంగను వెనుకనుండి ఒడిసి పట్టుకొన్నాడు రెండవ దొంగను కూడా పట్టుకొని పోలీసులకప్పజెప్పినట్లు తెలిసింది పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉలవపాడు ప్రాంతంలో పండ్ల తోటలకు నష్టం

శింగరాయకొండ, మే 19 (నవవార్త) · వ్యవసాయ శాఖామంత్రి శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి తుఫాన్‌కు గురి కాబడిన ప్రదేశముల సందర్శనలో భాగంగా ఉలవపాడు గ్రామాన్ని సందర్శించినప్పుడు "తుఫాన్ ప్రభావానికి తరచుగా ఉలవపాడు ప్రాంతంలోని పండ్లతోటలు గురికావటం వల్ల యీ ప్రాంతం రైతాంగం ఎక్కువగా నష్ట పోతుందని స్థానిక సినీ థియేటరు జి.వి యన్.లో జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ అన్నారు గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల్లోని రైతాంగం మరియు యితర కుటుంబాల వారు వేలాదిగా నిరాశ్రయులైనట్లుగా ఆయన అన్నారు.

బాధితులను మన సోదరులుగా భావించి యుద్ధ ప్రాతిపదికపై వారిని ఆదుకోవలసిన అవసరం ఎంతైనా వుందని ఆయన అన్నారు.

పై సభలో మంత్రి మాట్లాడుతూ యీ ప్రాంతానికి చెందిన శాసన సభ్యుడు శ్రీ మహీధరరెడ్డి అభ్యర్థన మేరకు తాను యీ గ్రామంలో లగానని యిక్కడి వారికి ముఖ్య జీవనాధారమైన పండ్ల తోటలు గత నవంబరులోని తుఫానుకు యిప్పటి తుఫాన్‌కు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయన బాధను వ్యక్తం చేశారు

ఉలవపాడు గ్రామం కందుకూరు నియోజకవర్గానికి చెందినది కావున ఆ నియోజనవర్గ శాసన సభ్యుడు శ్రీ మానుగుంట మహీధరరెడ్డి మంత్రిని ఇక్కడ ఆగవలసిందిగా యీ ప్రాంతపు తుఫాన్ నష్టాన్ని గమనించి వీరికి తక్షణ సహాయ చర్యలు అందేలా చూడవలసినదిగా మంత్రిగారిని కోరటం జరిగింది.

యీ సమావేశంలో ఎం. ఎల్.ఏ మాట్లాడుతూ ఇక్కడ తుఫాన్‌వల్ల జరిగిన నష్టాల గురించి వినతిపత్రం ద్వారా మంత్రికి అందజేయటం జరిగింది.

యీ సమావేశంలో మంత్రి శ్రీ జనార్ధనరెడ్డికి ఉలవపాడు మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, మండల కిసాన్ అధ్యక్షుడు శ్రీ రాజారామరెడ్డి, కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వి.వి. రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు శ్రీ భాషా, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీ ప్రభాకరరెడ్డి, మండల ప్రతినిధులు విజ్ఞాపన పత్రాలు అందజేశారు.

బాధితులకు సహాయం

గుంటూరు, మే 19 (నవవార్త) తుఫాన్ బాధితులను ఆదుకోవానికి బ్యాంకులు, సేవా సంస్థలు, వ్యాపారసంస్థలు పోటా పోటీగా ముందుకు వస్తున్నాయి

గుంటూరు దొమ్మేటి డ్రైవర్స్ కంపెనీ డైరెక్టర్ శ్రీ దొమ్మేటి కృష్ణమూర్తి విజయవాడలో ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డికి లక్ష రూపాయల చెక్‌ను అందచేశారు

మహిళా సంఘాల తరపున మాజీ ఎం ఎల్ ఎ శ్రీమతి విజయలక్ష్మీ నుజం నల్ల చెరువు ప్రాంతంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు కౌన్సిలర్ శ్రీమతి పిలకలపూడి ఇందిర తదితరులు పాల్గొంటున్నారు

వైశ్యాబ్యాంక్ సేవ

వైశ్యా బ్యాంక్ గుంటూరు డివిజన్ మేనేజరు శ్రీ అనంత నారాయణ కనుకర్రు, వలసపూలపల్లెల్లో 12 చేలు విలువైన 600 స్టీల్ ప్లేట్లు, స్టీలు గ్లాసులు పంపిణీ చేశారు. తగిన ఆర్థిక సహాయం కూడా అందచేయగలమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సిహెచ్ కృష్ణారెడ్డి, శ్రీ సాయి కృష్ణ పాల్గొన్నారు

బియ్యం అమ్మకం

తుఫాన్ వలన బియ్యం ధాన్యం దెబ్బతిని బియ్యం దర పెరిగే అవకాశం కనపడటంతో జిల్లా కలెక్టర్ శ్రీ ప్రియదర్శీదాస్ గ్రేడింగ్ రైస్ మిల్లుల యజమానుల సమావేశం ఏర్పాటు చేసి అన్ని మిల్లులలో కిలో రు. 3-50 కి బియ్యం అమ్మే ఏర్పాట్లు చేశారు

చర్మాల కొనుగోలులో అనేక అవకతవకలు

మంగళగిరి, మే 19 (నవవార్త) : లిడ్‌క్యాప్ ద్వారా పచ్చి చర్మాల కొనుగోలు కేంద్రంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని రాష్ట్ర చర్మకార సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బుల్లా రాజారావు ఆరోపించారు.

తుఫాన్‌లో మరణించిన పశువుల చర్మాలు పెద్ద కంట్రాక్టర్ల వద్ద కొనుగోలు చేస్తూ, చిన్న చర్మకారుల వద్ద కొనుగోలు చేయటంలేదని ఆయన విమర్శించారు.

ఈ విషయాన్ని లిడ్‌క్యాప్ ఉన్నతాధికార్ల దృష్టికి తీసుకొనివెళ్లగా వారు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపిస్తూ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పొందూరులోని ఖాదీ సంస్థ కాంప్లెక్స్‌లో వివిధ ప్రక్రియలను పరిశీలిస్తున్న ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ (బొంబాయి) అర్థిక పరిశోధకులు శ్రీ పి. ఎమ్. దేశ్‌పాండే. ఖాదీ సంస్థ అధ్యక్షుడు శ్రీ గవరయ్య ప్రభృతులుకూడా చిత్రంలో వున్నారు.

పొందూరు సన్నఖాదీ వైశిష్ట్యం

పొందూరు, మే

తుఫాను బాధితులకు తక్షణ సాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 19 : పెను తుఫాను వల్ల కృష్ణాజిల్లా ఉల్లపాలెం, నాగాయలంక ప్రాంతాలలో 20 ఎకరాల సాగుభూమి ఉప్పునీటితో నిండి ఉందని, ఈ నీటిని రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన తొలగించాలని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు డిమాండ్ చేస్తారు.

శుక్రవారం ఉదయం అసెంబ్లీ ఆవరణలో లెజిస్లేచర్ పార్టీ కార్యాలయంలో శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు, శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు, శ్రీ ఎన్. యతిరాజారావు పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ పైవిధంగా అన్నారు.

తుఫాను వల్ల కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో అరవైలక్షల దాకా కోళ్లు మరణించాయని దీనితో కోళ్లఫారాల యజమానులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని వారు అన్నారు. ప్రభుత్వం వీరికి కోడికి పదిరూపాయల వంతున నష్ట పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కొత్తగా కోళ్ల ఫారాలు పెట్టుకుంటే రిజిస్ట్రేషన్ ఉచితంగా చేయిస్తామే తప్ప ఈ నష్టపోయిన ఫారాలకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించేదిలేదని ముఖ్యమంత్రి ప్రకటన పట్ల వారు తీవ్ర అసంతృప్తిని ప్రకటించారు.

తుఫాను వల్ల చిన్నకారు సన్నకారు రైతులకు ఏనాడూ సంభవించని విదంగా నష్టం సంభవించిందని ప్రభుత్వం మానవతా దృష్టితో తగిన నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేసారు.

కృష్ణా జిల్లా పామర్రు, గొల్లపల్లి, దింటిమెరక, చింతలకొల్లు తదితర ప్రాంతాలలోని బాధితులకు ఇంతవరకు ప్రభుత్వం నుండి ఏ సహాయం అందలేదని కనీసం అంటువ్యాధులు సంభవించకుండా ఇంజక్షన్‌లు మందులు ఇవ్వలేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే వైద్యబృందాలను ఆ ప్రాంతాలకు పంపాలని వారు డిమాండ్ చేసారు.

1977 సంవత్సరం తుఫాను కంటే ఈ తుఫాను వచ్చి ఘోరంగా నష్టం వాటిల్లిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు తుఫాను ప్రాంతాలలో పర్యటిస్తుంటే దానిని రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజకీయంగా అభివర్ణించడం విచారకరమని ఒక రాజకీయ పార్టీగా ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురాగలవనే ఉద్దేశంతోనే తాము తుఫాను ప్రాంతాలలో పర్యటించామని వారు స్పష్టం చేసారు.

శశిధరరెడ్డి, రవీందర్‌లు ఎవరండీ?

ముఖ్యమంత్రి కుమారులు శ్రీ రవీందర్‌రెడ్డి, శ్రీ శశిధరరెడ్డి ప్రభుత్వ అధికారుల్లా, మంత్రులుగా హెలికాప్టర్లను దుర్వినియోగం చేస్తూ తుఫాను ప్రాంతాలలో పర్యటిస్తున్నారని వారు విమర్శించారు.

ఒక రోటరీక్లబ్ నాయకుడు శ్రీ రవీందర్‌రెడ్డి, పి.సి.సి. సంయుక్త కార్యదర్శిగా శ్రీ శశిధర్‌రెడ్డి తుఫాను ప్రాంతాలలో పర్యటిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రచారం వల్ల వారు అక్షేపణ తెలుపుతూ రాష్ట్రంలో రెండు వందల రోటరీ క్లబ్బులున్నాయని, అలాగే పి.సి.సి. సంయుక్త కార్యదర్శులు 50 మంది వుంటారని వారందరిని తుఫాను ప్రాంతాలలో హెలికాప్టర్‌లో పర్యటించే వీలు కల్పిస్తారా అని వారు అడిగారు.

ఈ కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పులు కప్పిపుచ్చుకొనేందుకు ప్రయత్నిస్తున్న నాయకులకు ప్రజలే తగిన గుణపాఠం నేర్పుతారని వారు అన్నారు.

తుఫాను బాధితులకు ప్రభుత్వం సరయిన సౌకర్యాలు అందించలేదని, ఒక వైపు గగ్గోలు పెడుతుంటే మరోవైపు ఒక సినీయాక్టర్‌ని, ఒక పారిశ్రామికవేత్తను విజయవాడ నగరానికి తీసుకువచ్చిన మనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని వారు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం హెలికాప్టర్‌లను బాగా దుర్వినియోగం చేసిందని వారు ఆరోపించారు.

మంత్రివ్యాఖ్యకు విమర్శ

తుఫాను వల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో నామినేషన్ల ద్వారా పనులను అప్పజెప్పనున్నట్లు మంత్రి శ్రీ మొక్కపాటి వెంకటేశ్వరరావు చేసిన ప్రకటన పట్ల వారు తీవ్రంగా విమర్శిస్తూ కాంగ్రెస్ పార్టి కార్యకర్తల జేబులు నింపడానికి ప్రభుత్వం ఆలోచిస్తోందని వారు విమర్శించారు.

'ట్రస్ట్'నుండిమరో 30లక్షలుమంజూరు

హైదరాబాద్, మే 19 : : రాష్ట్రంలో ఇటీవల సంభవించిన పెనుతుఫానులో మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసే నిమిత్తం భారత ప్రజల జాతీయ విపత్తుల ట్రస్ట్ నుండి ఉప ప్రధాని శ్రీ దేవీలాల్ నేడు మరో 30 లక్షల రూపాయలను మంజూరు చేశారు. దీని నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి ఇంతకు ముందు 18 లక్షల రూపాయలు అందాయి.

ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. చెన్నారెడ్డి నేడు శ్రీ దేవీలాల్‌కు మరొక లేఖ వ్రాశారు. తుఫాన్ కారణంగా మరణించిన వారి సంఖ్య 700లకు పెరిగిందనీ, ఒక్కొక్క కుటుంబానికి రు. 25 వేల చొప్పున చెల్లించాలంటే ప్రభుత్వానికి ఇంకా 1.27 కోట్లరూపాయలు అవసరం కాగలవని శ్రీ చెన్నారెడ్డి తమ లేఖలో వివరించారు.

చౌతాలా అరెస్టుకై డిమాండ్

న్యూఢిల్లీ, మే 19 : మేహం నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ అమీర్ చంద్ హత్యలో హర్యానా ముఖ్యమంత్రి శ్రీ ఓంప్రకాష్ చౌతాలాకు సంబంధం ఉన్నదని ఆరోపిస్తూ ఆయనను వెంటనే అరెస్టు చేయాలని రాష్ట్రీయ ముక్తి మోర్చా డిమాండ్ చేసింది.

కృష్ణాజిల్లాలో జలదిగ్బంధానికి గురైన ఒక గ్రామంలో హెలికాప్టర్ అందజేసిన నీటి కేన్లకోసం బాధితులు ఎగబడుతున్న దృశ్యం.

నడుంవిరిగినకోస్తారైతు

కంకిపాడు, మే 19 (నవవార్త): కంకిపాడు ఏరియాలో తుఫాన్ తాకిడికి వందలాది తోటలు ధ్వంసమైనాయి. కోళ్ళఫారాలకు లక్షలాది రూపాయలు నష్టం వచ్చింది. ఒక్క ప్రొద్దుటూరు గ్రామంలోనే కోళ్ళఫారంలకు సుమారుగా రు. 5 లక్షలు నష్టం వాటిల్లినట్లు తెలిసింది.

కాగా పెనమలూరు ఏరియాలో 50 ఎకరాలలో దొండతోటలు, తమలపాకు తోటలు, కంద, పసుపు తోటలు, అరటి, మామిడి తోటల రైతులకు అపార నష్టం ఏర్పడింది. ఒక్క ఎకరం తోటకు సుమారు రు. 30 వేల చొప్పున నష్టం ఏర్పడినట్లు అంచనా వేయబడింది. తుఫాన్ తాకిడికి పొలాలలోని వరికుప్పలు నీటిలో మునిగి తేలుతున్నాయి. రోడ్లు నీటికి కోసుకుపోయాయి. కోళ్ళఫారాల రైతులు కోలుకోలేని స్థితిలో ఉన్నారు. వారిని ఆదుకోమని కంకిపాడు మండల 'దేశం' పార్టీ నాయకులు శ్రీ మాదు అరుణకుమార్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

భోక్తలకు కాంగ్రెస్ రక్షణ కవచం

న్యూఢిల్లీ, మే 19 : వివాదాస్పదమైన బోఫోర్స్ శతఘ్నుల ఒప్పందం వ్యవహారంలో ఎవరో ఒకరిని రక్షించేందుకు గతంలోని రాజీవ్‌గాంధీ ప్రభుత్వం ప్రయత్నించిందని ప్రధానమంత్రి శ్రీ వి. పి. సింగ్ ఆరోపించారు.

ఫతేపూర్ నియోజకవర్గంలోని దరియాపూర్ ఫర్వాలో పర్యటించి తిరిగి వస్తు పత్రికా విలేకరులతో శ్రీ వి. పి. సింగ్ మాట్లాడారు. ఈ వ్యవహారంలో ముడుపుల కుంభకోణంపై దర్యాప్తులో తమ ప్రభుత్వం గణనీయమైన పురోగతిని సాధించిందని చెప్పారు. అందుబాటులోవున్న పత్రాలతో తన ప్రభుత్వం పురోగతిని సాధించగా గత ప్రభుత్వం ఎందుకు ఆ విధంగా చేయలేకపోయిందో అర్థం కావటం లేదన్నారు. ఈ విషయంలో జాతికి సంజాయిషీ ఇవ్వవలసిన బాధ్యత కాంగ్రెస్‌కు వున్నదని చెప్పారు.

తుఫాను ప్రాంతాల్లో ఎ. వి. ఎన్. రెడ్డి పర్యటన

బందరు, మే 19 : (నవవార్త): కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఎన్. ఆర్. ఐ. లోని 'డిజాస్టర్ టీమ్ ఆఫ్ మేనేజిమెంటు' 20 నుండి తుఫానుకు గురికాబడ్డ ప్రాంతాలు పర్యటిస్తుంది.

ఎన్. ఆర్. ఐ. పైనాన్సు ఎన్టర్సు డైరెక్టరు శ్రీ ఎ. వి. ఎన్. రెడ్డితో ఫోనులో (హైదరాబాదు) మాట్లాడినప్పుడు వారు ఈ విషయం చెప్పారు.

తానుకూడా 20న బందరుకు వచ్చి తుఫానుకు గురికాబడ్డ ప్రాంతాలు చూస్తానని శ్రీ ఎ. వి. ఎన్. రెడ్డి చెప్పారు.

తుఫాను నెపంతో మండుతున్న ధరలు

బందరు, మే 19 : (నవవార్త): తుఫానుకు తడిసిన ధాన్యంకు మొలక రాకుండా చూచేందుకు ఉప్పు చాలా అవసరం. ఈ ఉప్పుకు రైతులు ఎగబడటంతో ఉప్పుకు గిరాకీ పెరిగింది. తుఫానుకు యింటింటికి తిరిగి ఉప్పు బండ్ల మీద తెచ్చే అమ్మే పేదవర్గాలు కొంపకోడుపోయి-ఉప్పు తడిసినందున రాకపోవటం ఈ అదను చూచి ఉప్పువర్తకులు రు. 40లు ఖరీరుచేస్తే బస్తా రు. 100లు ధరతో అమ్ముతున్నారని, అదికూడా రహస్యంగా యిస్తున్నారని, బందరు, పెడన, బంటుమిల్లి ప్రాంతాలలో జరుగుతున్నదని, అసలే పంట దెబ్బ నడుం విరిగిన రైతులకు యిది గోరు చుట్టుమీద రోకటిపోటు వందంగా తయారయిందని, తుఫాను బాధితుల బాధలను అవినీతి పరులైన వర్తకులు రూపాయలు చేసుకుంటున్నారని, రైతులవద్ద నిల్వవున్న అవరాలను సరైన ధర యిచ్చి కొనేందుకు ముందుకురాని వర్తకులు ప్రతివస్తువును వివరీతమైన ధరకు పెంచి అమ్ముడుచేస్తూ ప్రజలను దోపిడీ చేస్తున్నారని, యింత జరుగుతున్నా ప్రభుత్వం జోక్యం చేసుకొనకపోవటం ఘోరం అని ప్రముఖ న్యాయవాది శ్రీ కాళీపట్నం సుందరరామమూర్తి ఆవేదన వ్యక్తంచేసారు.

"యిక విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు ఈ శాఖ ఉద్యోగులు దారుణంగా రు. 10 లు నుండి ఆయా గృహాలు, వ్యాపారస్తుల, హోటళ్లనుబట్టి ఈ మొత్తాన్ని విపరీతంగా డిమాండ్ చేసి, అలా చెల్లించుకుంటేనే సరఫరా యిచ్చి, మిగిలిన వారిని గాలికి వదలివేయటం జరుగుతున్నదని యిది విని యోగదారులకు అనుభవంలో వున్నదని" కూడా వారు చెప్పారు.

"నిత్యావసర వస్తువులన్నీ ఉత్పత్తి స్థాయిలో మామూలుగానే వున్నా, చీకటి బజారులో అమ్మకాలు సాగుతున్నాయని" అధికారులు వెంటనే విజిలెన్సు బృందాలను తనిఖీలుచేసి అక్రమాలకు పాల్పడే వారిపై తీవ్రచర్యలు తీసుకోవాలని అంతా కోరుకుంటున్నారు.

బుడమేటికి వరద: వాహనాల మళ్ళింపు

కంకిపాడు,మే 19 :(నవవార్త): తుఫాన్ తాకిడివలన బుడమేరు వాగుకు పొంగువచ్చి, గూడవల్లి గ్రామంలో నీరు ప్రవేశించి, కొన్ని ఇళ్ళు మునుగుకు గురైనట్లు తెలిసింది. ఉప్పులూరు-కేసరపల్లి మధ్య ఉన్న బుడమేరుకు ప్రవాహవేగం పెరగటంవలన వాహనాల రాకపోకల దారి మళ్ళించారు. గూడవల్లి వయా వేల్పూరు మీదగా కంకిపాడుకు దారిని మళ్ళించారు. ఈ దారికూడా బంద్ అయితే ఇక విజయవాడ నుండి కంకిపాడుకు చేరవలసి వస్తుంది. గూడవల్లిలో మోకాలు లోతు నీటిలో వాహనాలను దాటించుటకు ప్రయాణీకులు అనేక ప్రయాసలకు లోనౌతున్నారు.

గతంలో జక్కల నెక్కలంవద్ద బుడమేరుకు పడిన గండ్లను పూడ్చక పోవటంవలనే తిరిగి తమ గ్రామాలు నీటి బాధకు గురి కావాల్సి వస్తుందని ఆ గ్రామస్తులు విచారంతో తెలిపారు.

బాధితులందరికీ 25 కిలోల బియ్యం

బాధితులలో ప్రతి పురుషునికీ ఒక ధోవతి, మహిళకు ఒక చీర, కప్పుకోవటానికి ఒక దుప్పటినీ ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలని శ్రీ రామారావు కోరారు.

తుఫాన్ పునరావాస కేంద్రంలో వుంటున్న బాధితులకు త్వరిత గతిన వైద్య బృందాలను పంపించి వారికి అంటు వ్యాధులు సోకకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తుఫాన్ బాధితులకు ప్రభుత్వం ఎంత వ్యయం చేసింది మొదలైన లెక్కల వివరాలను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. ఇళ్లు కోల్పోయిన బాధితులకు అదేస్థలంలో ప్రభుత్వం పక్కా ఇళ్లు నిర్మించి యివ్వాలని ఆయన కోరారు. ప్రతి బాధితునికి ప్రభుత్వం వేయి రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించి, రైతులకు రుణాలను వడ్డీ లేకుండా యివ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

రిక్షా కార్మికులకు, తోపుడు బళ్ళ వారికి వాహనాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీచేసి వారికి జీవన భృతి కల్పించాలని ఆయన కోరారు. పశువులు కోల్పోయిన రైతులకు డి.ఆర్. డి.ఎ. పథకం క్రింద పశువులు యివ్వాలనీ, బడ్డీ కొట్లకు వడ్డీ లేకుండా రుణాలు ప్రభుత్వం యివ్వాలని ఆయన కోరారు.

పక్కా యిళ్లు నష్టపోయిన బాధితులకు కలప, పెంకులు, సిమెంటును ఉచితంగా సరఫరా చేయాలనీ, అంధకారంలో వున్న గ్రామాలలో విద్యుత్ సౌకర్యాన్ని వెంటనే పునరుద్ధరించాలని ఆయన కోరారు.

సినిమా థియేటర్ల యజమానులకు ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ల ద్వారా వడ్డీ లేని రుణాలను సరఫరా చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

నెల్లూరు జిల్లా తడనుండి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు జాతీయ రహదారిని నిర్మించాలని తాను శ్రీ వి. పి. సింగ్‌ను గతంలోనే కోరటం జరిగిందని అన్నారు. కృష్ణానదిపై పులిగడ్డ వద్ద ఒక వంతెనను నిర్మించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఆంధ్రప్రదేశ్ సీడ్స్ కార్పొరేషన్ ద్వారా రైతులకు తక్కువ ధరలకు ఎరువులు, విత్తనాలు సరఫరా చేయాలని ఆయన కోరారు.

పచ్చిబియ్యానికీ ఆంక్షలు సడలించాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 19 : ఉప్పుడు బియ్యానికి మాత్రమే భారత ఆహార సంస్థ నిబంధనలు సడలించిందని, అంత మాత్రాన ఆంధ్రప్రదేశ్‌లో తుఫాను దెబ్బతిన్న రైతులకుగాని, మిల్లర్లకుగానీ ప్రయోజనం వుండదని, ఆ మేరకు పచ్చి బియ్యానికి కూడా నిబంధనలను సడలించాలని బియ్యం మిల్లర్ల సంఘం కోరింది.

కృష్ణా జిల్లా సంఘం అధ్యక్షుడు శ్రీ తుమ్మల రంగారావు శుక్రవారం పత్రికల వారితో మాట్లాడుతూ, నిరుడు పంజాబ్‌లో వరదలు ముంచెత్తిన సందర్భంలో పచ్చి బియ్యానికి, ఉప్పుడు బియ్యానికి కూడా నిబంధనలను సడలించిందని అన్నారు.

నూకలు, రంగేమాసిన, దెబ్బతిన్న వాటి శాతాలు కొంత పెరిగినా కొనుగోలు చేసేందుకు ఎఫ్.సి.ఐ. అంగీకరించిందని, అయితే ఆ మేరకు క్వింటాల్‌కు రు.30-35ల వరకు ధరలో కోత పడుతుందని, దాని వలన రైతుకు సరసమైన ధర ఇవ్వడం అసాధ్యమవుతుందని శ్రీ రంగారావు అన్నారు.

రాష్ట్రంలో ఉప్పుడు బియ్యం ఆడే స్థోమతు బహు తక్కువ అని, 31 లక్షల టన్నులు లెవీ ఇస్తే, అందులో 5లక్షలు మాత్రమే ఉప్పుడు బియ్యం అని, అలాగే కృష్ణాజిల్లాలో 3.12 లక్షల టన్నులకు 55వేల టన్నులు, గుంటూరు జిల్లాలో 3.15 లక్షల టన్నులకు 5వేల టన్నులు మాత్రమే ఉప్పుడు బియ్యం అని ఆయన వివరించారు.

మామూలు కాలాల్లో క్వింటాల్‌కు ఐదు రూపాయల వరకు ధరలో కోత పడుతూ వుంటుందని, ఇప్పుడు ఈ నిబంధనల సడలింపు వలన కూడా ఆ మేరకు మాత్రమే ధరలో కోత పడేట్లు చూడాలని, లేనిపక్షంలో మిల్లర్లకు తద్వారా రైతుకూ నష్టం వస్తుందని ఆయన అన్నారు.

తుఫానువలన మిల్లర్లు ఎంతో నష్టపడ్డారని, మిల్లులు, గిడ్డంగుల వెలువల నిల్వచేసి వుంచిన 60-70 వేల టన్నుల ధాన్యం తడిసిపోయిందని శ్రీ రంగారావు చెప్పారు.

జిల్లాలో 170 మిల్లుల్లో వంద మిల్లులకు విద్యుత్ సరఫరా వచ్చిందని, ఇంకా తక్కిన వాటికి కూడా త్వరగా సరఫరా పునరుద్ధరించాలని ఆయన కోరారు.

జిల్లాలో మిల్లర్లకు రు.10కోట్ల కుపైగా నష్టం వాటిల్లివుంటుందన్నది ప్రాథమిక అంచనా అని అంటూ రుణాలను వాయిదా వేసి, కాలపరిమితులను పొడిగించాలని శ్రీ రంగారావు కోరారు.



లారీబోల్తా: ఇరువురిమృతి 30మందికి గాయాలు

మంగళగిరి, మే 19 (నవవార్త) : పుట్టువెంట్రుకల మొక్కుబడి తీర్చుకొని తిరుగు ప్రయాణంలో లారీ బోల్తాపడి ఇద్దరు మృతి చెందగా మరో 30 మందికి తీవ్రంగా గాయాలు తగిలాయి.

నత్తైనపల్లివద్దగల నందిగామకు చెందిన వారు వేద్రాది పెద్ది పుట్టువెంట్రుకలు మొక్కుబడి తీర్చుకొని తిరుగు ప్రయాణంలో మంగళగిరి బైపాస్‌రోడ్డుపై శుక్రవారం ఉదయం 5 గంటలకు లారీ తిరగబడటంతో రాధాకృష్ణ (9) అనే బాలుడు గౌరమ్మ (25) అనే స్త్రీ అక్కడికక్కడే మరణించగా అదే లారీలో ప్రయాణిస్తున్న30 మందికి తీవ్ర గాయాలు తగిలినవి. గాయపడిన వారిని మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రెండు బస్సులు ఢీ

స్థానిక ఐ.టి.సి. కంపెనీ ఎదురు శుక్రవారం మధ్యాహ్నం తెనాలి నుండి విజయవాడ వెడుతున్న ఆర్.టి.సి. బస్‌ను విజయవాడ నుండి గుంటూరు వెడుతున్న ఆర్.టి.సి. బస్ ఢీకొనడంతో రెండు బస్‌ల డ్రైవర్లకు తీవ్రగాయాలు తగిలాయి.

అవినీతికిపాల్పడితే చర్య

బందరు, మే 19 : (నవవార్త): తుఫాను బాధితుల సహాయ పునరావాస కార్యక్రమాలలో అక్రమాలకి అవినీతికి పాల్పడట్లయితే ముఖ్యమంత్రి తీవ్ర చర్యలకు ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

ధరల అదుపుకు, అధిక ధరలకు అమ్మేవారి ఆట కట్టించేందుకు కూడా ముఖ్యమంత్రి ఆదేశాలు యిచ్చినట్లు, ఈ ఆదేశాల మీద నిఘా అధికారుల బృందాలు పెద్ద సంఖ్యలో తుఫాను ప్రాంతాలకు దిగారని, కూడా తెలిసింది.

ఇంటెల్ జెన్సీవారే గాక, నిఘా అధికార బృందాలు కూడా రంగప్రవేశం చేసినట్లు తెలిసింది.

పంపిణీలో అవకతవకలు

తుఫానుకు కూలిపోయిన, కొట్టుకుపోయిన గృహాలకు రు. 1000, రు. 500 వంతున ఆర్థిక సహాయం యివ్వాలని, వృత్తిదారుల రుణాలు మాఫీ చేసి జీవనోపాధి కల్పించాలని, వార్డులలో పంపిణీకి అఖిల పక్ష కమిటీలు ఏర్పాటు కావాలని, వార్డుల్లో కౌన్సిలర్ల సహకారంతో సక్రమంగా పంపిణీ జరిపించాలని, వ్యవసాయదారుల రుణాలు మాఫీ చేయాలని పట్టణ కాంగ్రెసు పార్టీ కార్యవర్గం తీర్మానించింది.

శ్రీ కూనపరెడ్డి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. పరిస్థితిని ప్రధాన కార్యదర్శి ఎం.వి.వి. కుమారబాబు వివరించారు.

'నర్మద ఆందోళన్' బైఠాయింపు విరమణ

న్యూఢిల్లీ, మే 19 : ప్రధాని నివాసం సమీపాన గత నాలుగు రోజులుగా బైఠాయింపు కార్యక్రమాన్ని చేపట్టిన నర్మద బచావో ఆందోళన్ కార్యకర్తలు నేడు ఆ కార్యక్రమానికి స్వస్తి పలికారు. తమకు ప్రభుత్వానికి మధ్య జరిగిన నిపుణుల స్థాయి చర్చల తొలి రౌండ్ విజయవంతంగా ముగియటంతో వారు ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఏడుగురు సభ్యులుగల ఆందోళన్ ప్రతినిధుల బృందానికీ, ముగ్గురు కేంద్ర మంత్రుల కార్యదర్శులకు మధ్య జరిగిన చర్చలు తనకు సంతృప్తిని కల్గించినట్లు గత ఐదు సంవత్సరాలుగా ఆందోళన్‌కు నాయకత్వం వహిస్తున్న కుమారి మేధా పట్కార్ చెప్పారు.

హత్యా యత్నం కేసు: జైలుశిక్ష

విజయవాడ, మే 19 : విజయవాడ అర్బన్ పోలీసు పరిధిలోని ఇబ్రహీంపట్నంకు చెందిన వల్లభనేని అంకరాజును కొబ్బరి కాయలు నరికే కత్తితో కొట్టినట్లు అదే వూరిలో మిషను కుట్టుకొని జీవిస్తున్న కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావుపైన మోపబడిన హత్యా ప్రయత్నం నేరమును నివారించి ఒకటవ అదనపు ఆసిస్టెంటు సెషన్సు జడ్జి శ్రీ కె. వీరపు నాయుడు అయిదేండ్లు కఠిన శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. అదనంగా రు. 200/-లు జరిమానా విధించారు. జరిమానా చెల్లించకపోతే ఒక నెలవిడి ఖైదు అనుభవించాలని తీర్పులో ఉత్తరువు చేసారు.

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారము నిందితుడు, అంకరాజు ప్రక్క ప్రక్కనే వుండి వ్యాపారము సాగిస్తూండేవారని, క్రిందటి సంవత్సరము మార్చి 1వ తేదీన వాగ్వివాదము జరిగిన మీదట కొబ్బరి బోండాలు అమ్మేదోట ఆ కత్తి లాక్కుని వెంకటేశ్వరరావు మెడమీది ఒక వేటు వేశాడని కేసుపెట్టారు.

జడ్జి ప్రాసికూషను తరపున 8 మంది సాక్షులను విచారించారు.

అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ యస్.ఏ.కె. జిలాని ప్రభుత్వము తరపున వాదించారు.

విజయవాడ అర్బను పోలీసు పరిదిలోని మారుతీనగర్‌లో పోతుమూరి చంద్రంపైన ఆసిడు పోసి తీవ్రంగా గాయపరిచిన బొమ్మిశెట్టి వెంకటేశ్వరావు మూడవకు అదనపు జిల్లా సెషన్సు జడ్జి శ్రీ నారాయణ చట్లా కొన్ని షరతులమీద జామీనుపై విడుదలకు ఉత్తర్వు జారీచేసారు. నిందితుడు ప్రతి బుధవారం మేజిస్ట్రేటు కోర్టులో హాజరుకావలెనని, విజయవాడ పట్టణమును విడిచిపెట్టి వెళ్లకూడదు అని అన్నారు.

నిందితుని తరపున న్యాయవాది శ్రీ కిలారు బెన్నర్జీ వాదించారు.

గత మార్చిలో జరిగిన బంకా వెంకటేశ్వరావు హత్య కేసులో 7వ ముద్దాయిగా పరిగణించబడిన కొమ్ము కూరి శ్యామసుందరరావును నాల్గవ అదనపు ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు కోర్టులో న్యాయవాదులు శ్రీ తాడేపల్లి వీరగోపాలరావు, శ్రీ డి. శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యములో హాజరు పరిచారు. నిందితుని 15 రోజులు జిల్లా జైలుకు రిమాండుకు పంపించారు.

ఈ కేసులోనే అరవ ముద్దాయి శ్రీమతి సుజాతకు హైకోర్టు ముందస్తు బెయిలుపైన విడుదల చేయుటకు ఉత్తరువులు ఆదేశించారు.

బాధితులకు 'రత్న' సహాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 19 : శాసనసభ్యురాలుగా తనకు వచ్చే నాలుగు నెలల జీతం రు. 15 వేలు తుఫాను బాధితుల సహాయార్థం వెచ్చిస్తున్నానని శాసనసభ్యురాలు శ్రీమతి వి. రత్న కుమారి తెలియజేసారు.

ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి నాయకత్వాన, రెవిన్యూ మంత్రి శ్రీ నరసింహారెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సహాయ కార్యక్రమాలు ఎంతో ఊరట కలిగించాయని, ఆమె పేర్కొన్నారు.

చెయ్యి కోట్లరు పైగా నష్టం వాటిల్లిన ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర సాయం చాలదని అయితే రాజకీయ విభేదాలు ప్రక్కన పెట్టి మానవతా దృష్టితో అందరూ కలసి పని చేయవలసిన సమయం అని ఆమె వివరించారు.

కృష్ణానది, బుడమేరు వరదలతో వరునగా మూడుసార్లు బాధపడి వున్న జనంపై ఈ తుఫాను మరోసారి తీవ్రమైన ప్రభావాన్ని చూపించిందని, శ్రీమతి రత్నకుమారి ఆందోళన వ్యక్తం చేసారు.

తెలుగుదేశం అధ్యక్షుడు ఎన్.టి.ఆర్. శ్రీ స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు ప్రస్తుత స్థితిని వాడుకోవాలని చూడటం పట్ల ఆమె నిరసన వ్యక్తం చేసారు.

కుంటి సాకులు, కుతార్కాలుమాని, ప్రభుత్వ కార్యక్రమాలకు ఎన్.టి.ఆర్. తోడ్పడతారన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేసారు.

మహానాడు హుండీ లక్షలు ఏమయ్యాయి!

తుఫాను పరిస్థితిలో రాజకీయ లబ్ధి పొందాలనుకొనే మాట అల్లుళ్లను ప్రజలు గమనిస్తూనే వున్నారని, తెలుగుదేశం మహానాడు సందర్భంగా హుండీలో రు. 40 లక్షలు వచ్చాయని ప్రకటించిన ఎన్.టి.ఆర్. ఆ ప్రజలకు కష్టమొస్తే ఏపాటి సహాయం చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని నవభారత్ పార్టీ అధ్యక్షుడు శ్రీ కె. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రజలు చైతన్యవంతులని, మాయ రాజకీయాలకు మోసపోరని ఆయన పేర్కొన్నారు.

ఎన్.టి.ఆర్. వైఖరికి బేగ్ ఆగ్రహం

తుఫాన్ ప్రాంతాల్లో పర్యటించి ఎన్.టి.ఆర్. ప్రదర్శించిన వైఖరిని ప్రజలు క్షమించరని శాసనసభ్యులు శ్రీ ఎం.కె. బేగ్ పేర్కొన్నారు.

అర్థం పర్థం లేని అవాకులు చవాకులతో ఎన్.టి.ఆర్. విమర్శలు చేయడం తగని పని అని, అధికారంలో వున్నప్పుడు ఆయన ఏం చెలగబెట్టాడో ప్రజలకు తెలుసునని శ్రీ బేగ్ వ్యాఖ్యానించారు.

సత్వర సహాయానికి సేవా దళం వినతి

తుఫాన్ బాధితులకు ఇంకా త్వరగా సహాయం అందేట్లు చూడాలని భగత్ సింగ్ సేవాదళం అధ్యక్షుడు శ్రీ నూకల రామారావు కోరారు. అధికార యంత్రాంగం మరింత శ్రద్ధ వహించి సత్వరం సహాయం చేయాల్సి వుంటుందని, ఆయా ప్రాంతాల్లో పర్యటించి వచ్చిన శ్రీ రామారావు కోరారు.

భారత్‌కు ప్రపంచ బ్యాంక్ రుణాలు

వాషింగ్టన్, మే 19 : భారత్‌లో సిమెంట్ ఉత్పత్తి పెంచేందుకు 30 కోట్ల డాలర్లు, గుజరాత్, ఒరిస్సా, రాజస్థాన్‌లలో వ్యవసాయ అభివృద్ధికి 6.2 కోట్ల డాలర్ల రుణాలను ప్రపంచ బ్యాంక్ మంజూరు చేసింది.

గుంటూరు లాలాపేటలో హత్యచేయబడిన ఆటో డ్రైవర్ హనుమంతరావు

పట్టపగలుఆటోడ్రైవర్ హత్య

గుంటూరు, మే 19 : (నవవార్త): స్థానిక నెహ్రూనగర్‌లో నిన్న జరిగిన జంట హత్యలకు సంబంధించిన భౌతిక దేహాలు స్మశానానికి చేరక ముందే లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కూరగాయల మార్కెట్ వెనుకగల కేంద్రీయ విద్యాలయం ఎదుట పట్టపగలు శుక్రవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఆటో డ్రయివర్ శలమనేడి హనుమంతరావు నడివీధిలో దారుణ హత్యకు గురైనాడు. దాంతో చుట్టుప్రక్కల దుకాణాలన్నీ మూతపడినాయి.

లాల్‌పురానికి చెందిన హనుమంతరావు ఏడేళ్ళుగా స్థానిక శ్రీనివాసరావు తోటలోవుంటూ ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. గుర్తు తెలియని కొందరు రోడ్డుపై వెళుతున్న హనుమంతరావును పలువురి సమక్షంలోనే కత్తులతో పొడిచి దారుణంగా హత్య చేశారు. తన భర్తకు శత్రువులు ఎవరూ లేరని హతుని భార్య భారతి రోధిస్తూ ఆంధ్రపత్రికతో చెప్పింది. ఈ వార్త తెల్సిన తర్వాత నెహ్రూనగర్‌న

సినిమా సినిమా సినిమా

దర్శకుడు పి.వి. రాజు, నిర్మాత కె.వి.వి. సత్యనారాయణ, నిర్వాహకుడు కె. నాగేశ్వరరావు.

"లవ్ 90" రికార్డింగ్ ప్రారంభం!

ప్రముఖ నిర్మాత కె.వి.వి. సత్యనారాయణ సమర్పణలో సౌదామినీ మూవీస్ పతాకంపై యువదర్శకుడు పి.వి. రాజు దర్శకత్వంలో నిర్మాణమయ్యే ప్రేమకథ చిత్రం "లవ్ 90" పాటల రికార్డింగ్ మే 11న జరిగింది.

"డింగ్ డాంగ్ నవరంగు ఛంగిమల సుందరాంగి వరువం" అన్న కొన్నవిత్తుల గీతాన్ని చాలు-చిత పాడగా, "టక టక టక సాగాలి లవ్ 90" అన్న రాజశ్రీ గీతాన్ని చాలు పాడిగా సంగీత రాజా సంగీత దర్శకత్వంలో రికార్డ్ చేసారు. ముళయాంలో నెంబర్ 20 మద్రాస్ మెయిల్, నాయర్‌సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించి నెంబర్ 1 మ్యూజిక్ డైరెక్టర్‌గా పేరుపొందిన సంగీత రాజాను ఈ చిత్రం ద్వారా తెలుగు పరిశ్రమకు సంగీత దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు.

శ్రుతిలయలు, స్వామి అయ్యప్ప మహాత్మ్యం చిత్రాలలో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్న వండర్ బోయ్ షణ్ముఖ శ్రీనివాస్ ఈ చిత్రంలో ఓ వైరైటీ పాత్ర పోషించబోతున్నాడు. బాంబే తార షబ్‌నా తొలిసారిగా తెలుగు తెరకు పరిచయం అవుతుంది.

జూన్ 1 నుండి ఏకధాటిగా విశాఖపట్నం పరిసరాల్లో జరిగే ఒకే షెడ్యూలులో ఈ చిత్ర నిర్మాణం పూర్తవుతుందని సమర్పకులు కె.వి.వి. సత్యనారాయణ చెప్పారు. "ముగ్గురు టీనేజ్ బోయ్స్ ఓ అందమైన అమ్మాయిల మధ్య ఈ చిత్ర కథ జరుగుతుంది. ప్రేమకీ మోహానికీ మధ్య సంఘర్షణకు తెరరూపం లవ్ 90" అన్నారు. దర్శకులు పి.వి. రాజు.

ఈ చిత్రానికి మాటలు: కొంపెల్ల విశ్వం, పాటలు: కొన్నవిత్తుల, రాజశ్రీ: సంగీతం: సంగీతరాజా, కెమెరా: సురేష్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: ఎ. వేణు, నిర్వహణ: కె. నాగేశ్వరరావు.

సమర్పణ: కె.వి.వి. సత్యనారాయణ

నిర్మాత: కె. వేణుగోపాల్

స్క్రీన్ ప్లే-దర్శకత్వం: పి.వి. రాజు

-బి.ఎ. రాజు

యన్.వి.యస్.క్రియేషన్స్ భారీ చిత్రం రికార్డింగ్!

సూపర్‌స్టార్ కృష్ణ కథానాయకుడిగా నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న యన్.వి.యన్. క్రియేషన్స్ వారి భారీ ప్రతిష్ఠాత్మక చిత్రానికి సంబంధించిన పాటలరికార్డింగ్ ఎ.వి.ఎమ్. జి. థియేటర్‌లో ప్రారంభం అయింది. వేటూరి వ్రాసిన

"ఆకాశంలో సూర్యుడు నాకోసం దిగి వచ్చాడు
పందెపొద్దు జాబిలి నందెట్లోకే వచ్చింది"

అన్న పల్లవి గల గీతాన్ని చక్రవర్తి సంగీత దర్శకత్వంలో రికార్డ్ చేసారు.

మే 20 నుండి 30, జూన్ 20 నుండి జూలై 15 వరకు జరిగే రెండు షెడ్యూల్సులో హైదరాబాద్‌లో ఈ చిత్రం మాటింగ్ పూర్తవుతుందని నిర్మాత నన్నపనేని అన్నారావు చెప్పారు. సూపర్‌స్టార్ కృష్ణ దర్శకత్వంలో ఇంతవరకు వచ్చిన అన్ని చిత్రాలకంటే భిన్నంగా వైరైటీ కథాంశంతో భారీ ఎత్తున ఈ చిత్రం నిర్మాణమవుతుందని సమర్పకులు కెప్టెన్ ఎన్.ఎ. చౌదరి తెలియజేసారు.

కృష్ణ సరసన విజయశాంతి నాయికగా నటించు ఈ చిత్రంలో వైష్ణవి, దేవరాజ్, కోట శ్రీనివాసరావు, అన్నపూర్ణ తదితరులు ఇతర ముఖ్యపాత్రలు ధరిస్తారు.

కథ: శాతవాహన, మాటలు: మహీధర, సంగీతం: రాజ్-కోటి, కెమెరా: పుష్పాల గోపీకృష్ణ, కళ: భాస్కరరాజు, కో-డైరెక్టర్: ఆదుర్తి సాయినాథ్.

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎన్. గోపీకృష్ణ, సమర్పణ: కెప్టెన్ ఎన్.ఎ.చౌదరి, నిర్మాత: నన్నపనేని అన్నారావు, స్క్రీన్ ప్లే, కూర్పు, దర్శకత్వం: కృష్ణ.

-బి.ఎ. రాజు

కృష్ణ "బాలచంద్రుడు" రికార్డింగ్!

పోరాటం, శంఖారావం, బజారు రౌడీ, ముగ్గురుకొడుకులు, గూఢచారి 117, కొడుకుదిద్దిన కాపురం చిత్రాల్లో బాల నటుడిగా నటించి ప్రేక్షకుల అపూర్వ ఆదరాభిమానాలను అందుకున్న సూపర్‌స్టార్ మహేష్‌బాబు తొలిసారిగా కథానాయకుడిగా నటిస్తున్న పద్మాలయా క్రియేటివ్స్ భారీ చిత్రం "బాలచంద్రుడు" పాటల రికార్డింగ్ విజయాగార్డెన్స్ డీలక్స్ థియేటర్‌లో జరిగింది.

హైదరాబాద్‌లో ఏకధాటిగా జరుగుతున్న ఒకే షెడ్యూలులో నిర్మాణం పూర్తయ్యే ఈ క్రేజీ చిత్రంలో "బాలచంద్రుడు"గా టైటిల్‌రోల్‌ను మహేష్ బాబు పోషిస్తున్నారు. గీత, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రాజా, శరత్‌కుమార్, రామిరెడ్డి, శ్రీలత తదితరులు ఇతర ముఖ్యపాత్రలు ధరిస్తారు.

కథ: బీశెట్టి, మాటలు: వరూరి బ్రదర్స్, సంగీతం: రాజ్‌కోటి, కెమెరా: పుష్పాల గోపీకృష్ణ, కళ: శాయికుమార్, డాన్స్: శ్రీను, శివసుబ్రహ్మణ్యం, ఫైట్స్: త్యాగరాజన్, కో-డైరెక్టర్: ఆదుర్తి సాయినాథ్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: ఎం. బాలకృష్ణ.

నిర్వహణ: జి. హనుమంతరావు, జి. ఆదిశేషగిరిరావు. నిర్మాతలు: పద్మావతి, మంజుల. స్క్రీన్ ప్లే-కూర్పు-దర్శకత్వం: కృష్ణ.

-బి.ఎ. రాజు

సినిమా సినిమా సినిమా

చిత్రసమీక్ష

శిలాశాసనం

పరిసరాల ప్రభావానికి రౌడీలవుతారు కొందరు. పదవీ ధన దాహాలతో రాక్షసులవుతారు మరికొందరు. ఈ రాజకీయాలకి పునాదాలు ఆ రౌడీయిజమే. వీరి అకృత్యాలకి ఎక్కువగా బలి అయేది ఆడదే. అయినా వారిని శాసించగల శక్తి కూడా ఆ ఆడదానికే ఉంది! ఈ విషయాన్నే విజయలక్ష్మి మూవీస్ వారి "శిలాశాసనం"లో కళ్లకి కట్టినట్లు చూపాడు దర్శకుడు కోడి రామకృష్ణ.

కన్నవారెవరో తెలియని రాజా పెరిగి పెద్దవాడయి రౌడీగా అవతరిస్తాడు. అతడి పేరు చెబితే ఆ పేటకేకాదు, ఆ ఊరికే హడల్. అప్పుడప్పుడు జైలు అతడి విశ్రాంతి మందిరం.

ఆ ఊరిలో కార్మికనాయకుడు గోవిందు అతడి ఆదర్శాలకి ఆకర్షితురాలయిన సుజాత అతడిపై మనసుపడుతుంది. కోటీశ్వరుడైన ఆమె తండ్రి రఘుపతికి వారి వ్యవహారం నచ్చక, రాజాకి పనికల్పించి ఆ ఇద్దర్ని వేరు చేస్తాడు. కొంతకాలం రాజా ఇంట బందీగా ఉంటుంది సుజాత. కాలక్రమేణా గోవిందు అసలు స్వరూపం తెలుసుకున్న సుజాత మనసుని రాజాపైకి మళ్లిస్తుంది. అతడి మనసు మారుస్తుంది.

కాలం కలసివచ్చి గోవిందు రాజకీయాల్లో ప్రవేశించి రాక్షసరూపం దాలుస్తాడు. సుజాత ఆస్తికి ఆశపడి ఆమెని రాజా నుండి వేరుచేసి, బలవంతాన ఆమె మెడలో తాళికడతాడు. ఆమెలో పగ పెరుగుతుంది. దానికితోడు రాజాలోని రాక్షసత్వం మేల్కొంటుంది. ఫలితం?

రాజశేఖర్ మంచి నటుడు సమస్యేలేదు. రౌడీపాత్ర అయినా, రాజాపాత్రనయినా రాజాలా పోషించగలడు. అదే నిరూపించాడు రౌడీ రాజాగా. అతడి సరసన శాంతిప్రియ అందంగా నాజూకుగా హావభావాలు బహుచక్కగా ప్రదర్శించింది. మేకవన్నె పులిలాంటి రాజకీయవేత్త పాత్రకి ప్రాణం పోశాడు ఆహాతి ప్రసాద్. కనిపించినప్పుడల్లా నవ్వించాడు బ్రహ్మానందం.

సి.నా.రె., జొన్నవిత్తుల రాసిన పాటలు మోతకే పరిమితం కాకుండా భావగర్భితంగా రాజ్-కోటి సంగీత సారధ్యంలో వినసొంపుగా ఉన్నాయి. గణేష్ పాత్రో మాటలు రక్తికట్టించాయి.

జి.వి.ఎస్.రాజు సమర్పించిన "శిలాశాసనం" నిర్మాత జి.వి.జి.రాజు- ఈ చిత్రాన్ని కృష్ణాజిల్లాలో విడుదలచేసిన వారు కృష్ణాఎంటర్‌ప్రైజస్.

-కామవరపు

పోలీస్ మీద మోజు!

*పోలీస్ భార్య, పోలీస్ అధికారి సూపర్ హిట్స్ కావడంతో పోలీస్ దౌర్జన్యం, పోలీస్ స్టేషన్, పోలీస్ వర్సస్ పేర్లతో తెలుగు చిత్రాలు రాబోతున్నాయి. నిర్మాణంలో ఉన్న కొన్ని చిత్రాలకు టైటిల్‌తో పోలీస్ అన్నపదం వస్తే బాగుంటుందని నిర్మాతలు అభిప్రాయపడుతూ- అలాంటి టైటిల్స్ పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు.

మీరు వికలాంగుల సంక్షేమంకోసం

కృషి చేస్తున్నారా ?

అయితే, అంగవైకల్యం, మరియు పునరావాసంపైజిల్లా పునరావాస కేంద్ర పథకం కోసం గల జాతీయ సమాచార కేంద్రంలో వున్న మాతో మీ అనుభవాలను పంచుకోండి.

ఈ కేంద్రం భారత ప్రభుత్వ సంక్షేమశాఖ క్రిందగల ఒక స్వయం ప్రతిపత్తిగల ప్రాజెక్టు. వికలాంగుల సంక్షేమంకోసం పనిచేస్తున్న వృత్తిపనివారు,ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థలు,ప్రత్యేక పాఠశాలలు,శిక్షణ కేంద్రాలు, అవాస కేంద్రాలనుండి మరియు యితరులనుండి మేము సమాచారం సేకరిస్తున్నాము.

మీ సమాచారాన్ని నింపడానికి నమూనా ఫారాన్ని మా నుండి పొందండి.

వ్రాయండి లేదా సంప్రదించండి :

పబ్లిక్ ఇన్‌ఫర్‌మేషన్ ఆఫీసర్,

ఎన్.ఐ.సి.డి.ఆర్.

4, విష్ణు దిగంబర్‌మార్గ్, న్యూఢిల్లీ-110002, టెలిఫోన్ నెం. 3312448.

davp 90/26

ఈసారి సాకర్ సూపర్‌స్టార్ ఎవరో?

ఫ్రాంక్‌ఫర్ట్, మే 19 : సాకర్ సూపర్ స్టార్‌లుగా పేరుపొందిన ఫ్రాంజ్ బెకన్‌బార్‌ను 'కైజర్'గా, పీలెను 'కింగ్'గా డిగో మరడోనాను 'డివా'గా మారు పేర్లతో పిలుస్తున్నారు. ఫుట్

పీలె మెచ్చిన స్టార్‌బాస్టిన్

బాల్ ఫీల్డ్‌లో ప్రతిభ చూపినందుకు వీరికి పేర్లు తగిలించారు. ఇక జులై 8న ఇటలీలో ప్రారంభమయ్యే ప్రపంచ కప్‌లో పాల్గొన్న 528 ప్లేయర్స్‌లో ఈసారి సూపర్‌స్టార్ కిరీటం దక్కేది ఎవరికో? దీనిపై అందరూ రకరకాలుగా వూహిస్తున్నారు. ప్రస్తుతం బెకన్‌బార్, పీలెలు రంగంలో లేరు. మిగిలిన సూపర్‌స్టార్ మరడోనా అర్జెంటీనా కెప్టెన్‌గా ఇటలీలో కాలుపెట్టడం ఖాయం. మెక్సికో ప్రపంచ కప్‌లో టాప్ స్టార్‌గా పేరుబడ్డ మరడోనా ఈసారి కూడా సూపర్‌స్టార్ అవుతాడా అనేది చెప్పడం కష్టం. రెండే ఫ్లక్రితం యూరోపియన్ చాంపియన్‌షిప్ సాధించడంలో హాలెండుకు తోడ్పడిన డచ్ స్ట్రైకర్ మార్కోవాన్ బాస్టెన్ మరడోనాకు ప్రధాన ప్రత్యర్థిగా భావిస్తున్నారు. ఈసారి సూపర్ స్టార్ బాస్టెన్ అని ప. జర్మనీ మాజీ కెప్టెన్ కార్ల్ హెంజ్ రుమ్మెనిగ్గి గట్టిగా చెపుతున్నారు. బాస్టిక్ ఇటలీ సూపర్‌స్టార్ అని, ప్రపంచంలో బెస్ట్ స్ట్రైకర్ అని రుమ్మెనిగ్గి అభిప్రాయం. బాస్టెన్‌కు తన జట్టులోనే స్టార్ టైటిల్‌కు పోటీపడే వారున్నారు. డచ్ టీమ్‌కు గుండెకాయలా భావిస్తున్న రూడ్ గిల్లిట్, మరో ప్లేయర్ ఫ్రాంక్ రిజ్‌కార్డ్‌లు గురించి కూడా తక్కువ అంచనా వేయలేం. వీళ్ళేకాదు మిగతా 'గట్టి' ఫుట్‌బాలర్స్ గురించి కూడా ఆలోచించాల్సిందే అని పీలె అంటున్నాడు. అతడు దృష్టిలో వున్న ఆటగాడు ఇటలీకి చెందిన జియాన్‌లు కావియల్లి వియల్లి ఫుట్‌బాల్ మాంత్రికుడని అతను చెపుతున్నాడు. మరికొందరు ఆటగాళ్లు, అభిమానులు మరొక ఇటాలియన్ రాబర్టో బాగ్గియో

స్టార్‌వార్‌లో వున్న మరడోనా

మీద పందాలు కడుతున్నారు. ప్రస్తుతం అతడి మార్కెట్ విలువ 18 లక్షల డాలర్లుకు చేరుకుంది. అయితే బాగ్గియో మీద పెట్టుకున్న ఆశలన్నీ ఫలించకపోవచ్చు. గతంలో ఇలానే బ్రెజిల్‌కు చెందిన జీరో, ఫ్రాన్స్ ఆటగాడు మైకేల్ ప్లాటిని, ఇంగ్లండు ప్లేయర్ బ్రియన్ రాబ్సిన్‌లు అనుకున్నంతగా రాణించలేకపోయారు. ఇక రాబ్సిన్ జట్టుకు చెందిన జాన్ బార్నెస్, ప్రముఖ గోల్‌కీపర్ పీటర్ షిల్టన్‌లు కూడా సూపర్‌స్టార్ లన్యే జాబితాలో వున్నారు. వీళ్లిద్దరు 119 గేమన్‌ల్స్‌లో పాల్గొని, గతంలో

డచ్ మాంత్రికుడు గల్లిట్

ఇంగ్లండుకు చెందిన పాట్ జెన్నింగ్స్ రికార్డును బద్దలుకొట్టే ప్రయత్నంలో వున్నారు.

అద్భుతాలు చేసి హఠాత్తుగా అందలం ఎక్కవచ్చునుకుంటున్న వారిలో యుగోస్లావ్ మిడ్ ఫీల్డర్ డ్రాగన్ స్టోజ్కోవిక్ (ఇతడికి మరడోనా ఆఫ్ ఈస్ట్ అని పేరు) రుమేనియాకు చెందిన జార్జె హాగి, సోవియట్ ప్లేయర్స్ ప్రొటాస్సోవ్, మెకాయిల్ చెంకోలు ఉన్నారు. పశ్చిమజర్మనీ జట్టులో కెప్టెన్ లోథార్ మాథ్యూస్, మరొక ఆటగాడు థామస్ హాస్లర్‌ల పేర్లు కూడా వినిపిస్తున్నాయి.

సెమిన్‌లోహేమా హేమీలు

రోమ్, మే 19 : ఇటాలియన్ ఓపెన్ టెన్నిస్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆల్బెర్టో మాన్సినిని ఆండ్రీ చెన్నకోవ్ చిత్తుచేశాడు. 8 వ సీడ్ చెన్నకోవ్ రెడ్ క్లే కోర్టుల్లో అద్భుతంగా ఆడి 7-6, 6-0 తో మాన్సిని ఓడించి సెమిఫైనల్స్‌కు చేరుకున్నారు. ఆండ్రెస్ గోమెజ్, ఎమిలియో శాంచెజ్, థామస్ మస్టర్‌లు కూడా సెమిస్‌లో ప్రవేశించారు. వీళ్లు ముగ్గురు అన్‌సీడెడ్ ఆటగాళ్లను క్వార్టర్‌ఫైనల్స్‌లో ఓడించారు.

ఇంటిదారిపట్టిన సబాటిని

పశ్చిమబెర్లిన్, మే 19 : రెండు మూడురోజుల క్రితమే 20 వ జన్మదినం జరుపుకున్న సబాటినికి జర్మన్ టెన్నిస్ కోర్టులు అచ్చివచ్చినట్లులేదు. మూడవ రౌండులో ఆమె 32వ రాంక్ ఇటాలియన్ ప్లేయర్ సంద్రా సెచ్చిని చేతిలో ఓడడంతో పుట్టినరోజు ఆనందమంతా ఎగిరిపోయింది. సబాటిని-సెచ్చిని పోటీకి వర్షంవల్ల చాలాసార్లు అంతరాయం కలిగింది. అంతకుముందు మోనికాసెలెస్, కొంచితా మార్టినెజ్, జూడిత్ వైజ్నర్‌లు విజయాలు సాధించారు. అమెరికాకు చెందిన మేరీజో ఫెర్నాండెజ్ వీవు నొప్పితో రిటైరవ్వడంతో జూడిత్ మూడోరౌండుకు చేరుకుంది. సెలెస్ 15 ఏళ్ల బల్గేరియన్ మగ్దలీనా మలీవాను ఓడించడానికి చాలా కష్టపడవలసి వచ్చింది. ఆట ముగిసిన తర్వాత మలీవా ఆటపై సెలెస్ తెగ ముచ్చటపడిపోయింది.

ఆంధ్ర ఓటమి

హైదరాబాద్, మే 19 : ఇక్కడ జరుగుతున్న 13 వ సౌత్ జోన్ బాల్ బాడ్మింటన్ పోటీల్లో కర్నాటక ఆంధ్రను ఓడించింది పూల్-బి కి చెందిన ఈ మాచ్‌లో కర్నాటక 2-29, 29-21, 29-11 తో విజయం సాధించింది. పూల్-ఎ లో హైదరాబాద్ కేరళపై గెలిచి పూర్తి పాయింట్లు పొందింది. అయితే కేరళ మహిళలు ఆంధ్రపై 29-12, 29-14 తో ఘనవిజయం పొందారు.

పంజాబ్‌కు స్వర్ణ పతకాల పంట

ముజఫర్‌పూర్, మే 19 : ఇక్కడ జరుగుతున్న అయిదవ ఇంటర్-స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌లో పంజాబ్ అయిదు స్వర్ణ పతకాలతో ముందున్నది. పోటీలు ప్రారంభమయిన రెండవ రోజున పంజాబ్ తర్వాత నాలుగు స్వర్ణ పతకాలతో బీహార్, హర్యానా రెండవ స్థానంలో వున్నాయి. అయితే ఎక్కువ పతకాలు సాధించిన జాబితాలో బీహార్ ముందుంది. ఇది మొత్తం 15 మెడల్స్ గెలుచుకుంది. శుక్రవారం జరిగిన పోటీలలో తమిళనాడుకు చెందిన సెబాస్టియన్ బాలురు లాంగ్ జంప్ ఈ వెంట్‌లో స్వర్ణ పతకం పొందారు. కేరళకు చెందిన పి. జీజా, సైకుజోర్‌లకు వెండి, కాంస్య పతకాలు లభించాయి.

కాశ్మీర్ అభివృద్ధికి కేంద్రం హామీ

న్యూఢిల్లీ, మే 19 : వ్యవసాయం, విద్యుచ్ఛక్తి, రోడ్లు, తదితర రంగాలలో అభివృద్ధి కార్యక్రమాల అమలుకు సంబంధించి జమ్మూ-కాశ్మీర్ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి మద్దతు ప్రకటించింది.

జమ్మూ-కాశ్మీర్ గవర్నర్‌కు సలహాదారుగా వున్న శ్రీ వేద్‌మార్వా కేంద్ర ఆర్థిక మంత్రి ప్రొఫెసర్ మధుదండావతే, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణ హెగ్డేలతో జరిపిన చర్చల సందర్భంలో కేంద్రం ఈ హామీ యిచ్చింది. రవాణా, నీటి సరఫరా, టూరిజం రంగాలలో కూడా సహాయం అందించడానికి కేంద్రం హామీ యిచ్చింది.

బి.హెచ్.పి.వి. విరాళం 3 లక్షలు

విశాఖపట్నం, మే 19 : భారత పెట్రోలియం లిమిటెడ్, వెనల్స్ సంస్థ ఉద్యోగులు ముఖ్యమంత్రి తుఫాను బాధితుల పునరావాస నిధికి ఒకరోజు వేతనం విరాళంగా ఇచ్చారని, అది మొత్తం రు. 3.41 లక్షలని బి.హెచ్.పి.వి. ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

ప్రజలనుఆదుకోవడానికే ముఖ్యమంత్రిసహాయనిధి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 19 : కొస్తా జిల్లాల్లో తుఫాను భారీ వర్షాలవల్ల ఏర్పడిన పరిస్థితిని చక్కదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం పనూలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళాలు యివ్వండని ప్రతిపక్ష నేత శ్రీ ఎన్.టి. రామారావు చేసిన విజ్ఞప్తులను ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి త్రోసిపుచ్చారు. ముఖ్యమంత్రి సహాయనిధి అంటే అది చెన్నారెడ్డిది కాదు. ఎన్.టి.ఆర్.ది కాదు అని ప్రజలకు విపత్తు ద్వారా కలిగిన నష్టాలను తొలగించడానికి పనూలు చేసే నిధులు అని ఆయన అన్నారు.

శ్రీ ఎన్.టి.ఆర్-చంద్రబాబునాయుడు కూడా సహాయ కార్యక్రమాలను పరిశీలించవచ్చని, తుఫాను సహాయ కార్యక్రమాలను పరిశీలించడానికి కమిటీలను నియమించామని ఆయన అన్నారు.

తెలుగుదేశంపార్టీ ప్రభుత్వహయాంలో తుఫాను వరద సహాయక కార్యక్రమాలలో కాంగ్రెస్ (ఐ) పార్టీని అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు అనుమతించలేదని ఆయన అన్నారు. అయినా ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో నిధులు దుర్వినియోగం అయ్యే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి తెలిపారు.

గతంలో తాను శ్రీ ఎన్.టి.ఆర్. పదవిలో ఉన్నప్పుడు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు తనను ఎవరూ అడగకుండానే 6 వేల రూపాయల చెక్కును సహాయనిధికి అందించానని శ్రీ చెన్నారెడ్డి తెలిపారు.

తుఫానులో మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం 5 వేల రూపాయలు చేసినట్లు, వందరూపాయలు వస్త్రాలకు వంట పాత్రలకు చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు.

అలాగే ఇసుకమేటలు వేసిన భూములు కలిసిన రైతులకు ఎకరాకు వెయ్యి రూపాయలు చొప్పున సహాయంగా ఇస్తున్నామని, ఎరువులు తదితర వస్తువులపై సబ్సిడీని ఇస్తున్నామని ఆయన తెలిపారు.

అరటి, చెరకు తోటలకు ఎకరానికి 385 రూపాయలు ఇస్తున్నామని, సమగ్ర నివేదికను రేపు ప్రధానికి సమర్పిస్తామని ఆయన అన్నారు.

తుఫాను ప్రాంతాలలో ప్రజలకు 12 వేల టన్నుల బియ్యం సరఫరా చేస్తున్నామని దీని వ్యయం 4 కోట్ల 70 లక్షలని ఇప్పటికే 10 వేల టన్నుల బియ్యం బాధితులకు పంచడం జరిగిందని ఆయన తెలిపారు.

తుఫాను ప్రాంతాలలో ఇళ్ల నిర్మాణానికి సిమెంట్ సరఫరా చేయాల్సిందిగా సిమెంట్ కంపెనీలను కోరామని ఆయన తెలిపారు.

జైన్ రాజీనామా : మేహంపై నిరసన

న్యూఢిల్లీ, మే 19 : మేహం విషయంలో కేంద్రం, హర్యానా రాష్ట్ర ప్రభుత్వాలు వహిస్తున్న తీరుకు నిరసనగా ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ ఎల్.సి. జైన్ నేడు తన పదవికి రాజీనామా చేశారు.

మేహం అసెంబ్లీ నియోజక వర్గంలో జనతాదళ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న హర్యానా ముఖ్యమంత్రి శ్రీ ఓంప్రకాష్ చౌతాలా ఇటీవల ఆ నియోజకవర్గంలో జరిగిన సంఘటనలకు నైతిక బాధ్యత వహించి పదవీ విరమణ చేయాలని తన అభిప్రాయమని శ్రీ జైన్ యు.ఎన్.ఐ.తో అన్నారు.

తన పదవికి రాజీనామా చేయాలనే తన నిర్ణయాన్ని పునరాలోచిస్తారా అని అడగ్గా శ్రీ చౌతాలా తనంతట తానుగాని, జనతాదళ్ నాయకత్వం కోరి కమీదగాని చౌతాలా పదవీ విరమణ చేసినప్పుడే ఆ సమస్య తలెత్తుతుందని ఆయన అన్నారు.

శ్రీ జైన్ తన రాజీనామా పత్రాన్ని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణ హెగ్డేకి ఈ ఉదయం అందజేశారు.

ఈ లేఖను శ్రీ హెగ్డే తిప్పివంపగా శ్రీ జైన్ ఆ లేఖను సీలు చేసిన కవర్‌లో పెట్టి ఒక ప్రత్యేక వార్తాహరుడి ద్వారా మళ్లీ పంపారు.

మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ పోటీ చేసిన అమేఠి నియోజక వర్గంలో జరిగిన అవకతవకలను విస్తృత ప్రచారం కల్పించడంలో తను ముందు ఉన్నట్లు ఆయన తెలిపారు. "నేను ఇప్పుడు కనక మౌనంగా ఉంటే తన మిత్రులకు తమ మొహాన్ని చూపించలేనని" ఆయన అన్నారు.

భయం గుప్పిట్లో

(15 పేజీ తరువాయి)

లతో మాట్లాడుతూ హత్యతో శ్రీ డాంగికి ఎటువంటి సంబంధం లేదని, ఆయనను ఒక పావుగా ఉపయోగించుకుంటున్నారని అన్నారు.

ప్రభుత్వానికి డాంగి టెలిగ్రామ్

రాష్ట్ర పోలీసులవల్ల ప్రజలకు విశ్వాసం లేనందున మేహం నియోజకవర్గంలో కేంద్రం పోలీసు బలగాలను దించాలని అసమ్మతి జనతాదళ్ అభ్యర్థి శ్రీ ఆనంద్‌సింగ్ డాంగి ఓ టెలిగ్రాంలో ప్రభుత్వాన్ని కోరారు.

రాష్ట్రపతి శ్రీ ఆర్. వెంకట్రామన్, ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌లకు టెలిగ్రాం ఇస్తూ ముఖ్యమంత్రి శ్రీ ఓం ప్రకాష్ చౌతాలా సమక్షంలో మేహం ప్రజలపై పోలీసులు విరుచుకుపడ్డారని, దాంతో హర్యానా పోలీసులవల్ల ప్రజల్లో నమ్మకం పోయిందని తెలిపారు.

ఇండిపెండెంట్ అభ్యర్థిహత్యపై సి.బి.ఐ. దర్యాప్తు జరిపించాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.

Printed and Published for Nageswararao Estates Ltd. by **Vamaraju Chakrapani,** *at the Andhra Patrika Press, Gandhinagar, VIJAYAWADA 520003,*
Editor: **G. Sreerama Murthy** *(Vijayawada)*
Business: 61247, 61248;
Editorial: 75667

ఆదివారం 20-5-90

హైదరాబాద్ ఉదయం

7-00: ఉదయం ప్రసారాలు
8-00: సీరియల్
9-00: మహాభారత్
10-00: పంచతంత్రసే
10-30: పిల్లలహితలాష్
11-00: జంతర్‌మంతర్
11-30: ప్రాంతీయ సినిమా

మధ్యాహ్నం

1-15: బధిరులకు వార్తలు
1-15: సినిమా తరువాయిభాగం
3-45: వరల్డ్ ఆఫ్ స్పోర్ట్

సాయంత్రం

5-35: కోలెవ్‌గంఖర్
6-00: 'షరారత్'(ముతాజ్,జీన్వజిత్, శత్రుఘ్నసిన్హ, జానియర్ మెహమూద్, టున్‌టున్, సంగీతం: గణేష్, దర్శకత్వం: మన్‌మోహన్‌దేశాయ్)
7-30: తెలుగులో వార్తలు
7-50: సినిమాతరువాయి భాగం

జాతీయ కార్యక్రమాలు

8-40: సమాచార్
9-00: గిన్నిస్‌రికార్డ్
9-30: ఆంగ్లంలో వార్తలు
9-50: ఫోకస్
10-20: జి. జయశ్రీ కూచిపూడి నాట్యం
10-50: హమ్‌విదర్బనాసి (జానపద నృత్యం)
11-15: వార్తల్లో ముఖ్యాంశాలు

Bon Voyage

Dr. R. SRINIVAS ACHARYA
PROFESSIONAL OPTOMETRIST & CONTACT LENS SPECIALIST
SRINIVAS VISION - CARE CENTRE
Main Road, TENALI - 1 Phone 3379
Eluru Road, VIJAYAWADA - 2 Phone : 65271
with his wife Smt. R. INDIRA
VISITING U.S.A. AS NATIONAL DELEGATE TO INTERNATIONAL OPTOMETRIC AND OPTICAL LEAGUE MEETINGS TO BE HELD AT WASHINGTON DC, AS DELIGATE TO ROTARY INTERNATIONAL CONVENTION TO BE HELD AT PORT LAND, OREGON STATE AND TO STUDY OPTOMETRY, PROFESSION IN AMERICA
Relatives & friends

ప్రత్యేక కంచిపట్టు చీరల నిలయం

అశోక్ స్టోర్స్ ఎ.సి.

ప్రారంభోత్సవ కానుక ప్రత్యేకతగ్గింపు 15 రోజులు మాత్రమే

40 సంవత్సరాల నుండి వస్త్ర వ్యాపారంలో ప్రఖ్యాతి గాంచిన మేము మా షాపును సర్వాంగ సుందరముగా తీర్చిదిద్ది ది. 9-5-90న పునః ప్రారంభించినాము తుఫాన్ కారణమున రాలేకపోయిన మా ఖాతాదారులకు శ్రేయోభిలాషులకు మా షోరూమునకు విచ్చేయవలసిందిగా ప్రత్యేకముగా ఆహ్వానిస్తున్నాము.

కాంచీపురం పెళ్ళిపట్టు చీరలు మాప్రత్యేకత

విస్తృత శ్రేణిలో పట్టుచీరెలు రూ 500/- నుండి 26000/-లు వరకు కలవు

ముఖ్య గమనిక
రూ. 5000/- పైన కొనిన వారికి స్పెషల్ గిఫ్ట్ వౌచర్

అశోక్ స్టోర్స్ ఎ.సి.
జంక్షన్ రోడ్, గవర్నరుపేట, విజయవాడ-2, ఫోన్ 76537

రెసిడెన్షియల్ కాలేజ్ ఆఫ్ కామర్స్
(మోడరన్ అకాడెమీ అనుబంధ సంస్థ)

ఇంటర్ MEC CEC & MPC గ్రూపులకు, B.Com కు ఇంగ్లీషు/తెలుగు మీడియంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే శిక్షణ. విద్యార్థినీ విద్యార్థులకు విడి విడిగా హాస్టల్ సదుపాయం

క్లాసులు ప్రారంభం: Jr ఇంటర్: 27-6-90 • Sr ఇంటర్: 18-6-90
ఇంటర్ MEC CEC గ్రూపులలో, B.Com లో డే స్కాలర్స్‌కు కూడా ప్రవేశం కలదు. అప్లికేషన్ & ప్రాస్పెక్టస్ రు 15 స్వయంగా కానీ రు 20 M.O ద్వారా చెల్లించి గానీ 21-5-90 నుండి పొందవచ్చును.

చెరువ సలహాదారులు
ADVISE
శ్రీ మొవ్వాసుబ్బారావు M.Com
శ